సంపుటము - IV
నెం. 3

31 మార్చి, 1995
శుక్రవారము
(శక సం. 1917
చైత్రం - 10)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము : 251
2. ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు : 252
3. సభా కార్యక్రమము : 279
4. రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము: : 285
డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి.
5. అనధికార తీర్మానం: : 319
భూసంస్కరణల చట్టంలోని లొసుగులను తొలగింపుట గూర్చి (ప్రతిపాదించబడినది)
6. ప్రభుత్వ బిల్లులు: : 319
1. 1995, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (మూడవసవరణ) బిల్లు (ఆమోదించబడినది) : 319
2. 1995, భారతీయ స్టాంపులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (ఆమోదించబడినది) : 370

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

J. 46.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. స్మైలాస్ |
| | | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.సౌష్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ. |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్. |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ పి. కాశిరాజు |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

(పదవ శాసనసభ)
(రెండవ సమావేశము : తొమ్మిదవ రోజు)

---

శుక్రవారము 31, మార్చి, 1995

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### సభాకార్యక్రమము

శ్రీ పి.నాగేశ్వరరావు ఖమ్మం:- అధ్యక్షా, ఈ రోజు ఎజండా యాక్సెప్ట్ చేశాము బి.ఎ.సి.లో మనము ఒప్పుకొన్న మాదిరిగా ఈ రోజు శుక్రవారము ప్రయివేటు మెంబర్స్ బిజినెస్ ఉంది.

Too many Bills were brought in, much against the understanding in B.A.C. మా హక్కులను హరించడానికి ప్రభుత్వం వస్తే ఎలా?

Mr. Speaker:- Today is 31st and the two Taxation Bills are important. We have to pass them today. If Members Co-operate, we will pass the Bills, and then come to the non-official business.

శ్రీ పి.నాగేశ్వరరావు:- వారు మీ పర్మిషన్ తీసుకొన్నట్లు మాకు చెప్పాలి కదా.

మిస్టర్ స్పీకర్:- రెండు బిల్లులు చర్చించడానికి బి.ఎ.సి.లో ఒప్పుకొన్నాం. ఈ రోజు 31 మార్చి కాబట్టి ఈ రెండు బిల్లులు పాస్ కావలసిన అవసరం ఉంది. We will finish them as early as possible. Then we can take-up non-official business.

శ్రీ పి.నాగేశ్వరరావు:- నాన్ అఫీషియల్ బిజినెస్ తీసుకోవాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, previously also this was done. Government Bills were given priority. This was discussed in the BAC also. Sir, we are not against Private Members Business. If we finish these Bills as early as possible, we can take up Private Members Business also.

శ్రీ. ఎ.కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇందులో రెండు బిల్లులు పెట్టారు. సభలో చర్చ జరుపకుండా ఆమోదము చేసుకోవడం మంచిది కాదు. ఈ రెండు బిల్లులు చాలా ప్రధానమైనవి. ఒకటి కమర్షియల్ టాక్స్‌కి సంబంధించినది. రెండవది స్టాంప్స్ అండ్ డ్యూటీస్‌కి సంబంధించినది.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- చర్చ లేకుండా పాస్ చేద్దామని అనుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఈ రోజు ఈ రెండు బిల్లులు పాస్ చేయాల్సిన అవసరం ఉంది. దీనిని బి.ఎ.సి.లో కూడా ఒప్పుకొన్నాము. అందువల్లనే పోస్టు చేశాము.

That was agreed to in the BAC. Sri P. Janardhan Reddy was also there. So, I request all of you, to Co-operate with the Chair. I will get them passed as early as possible, after allowing full discussion.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, even when we were in opposition, we never acted against the wishes of the Government.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### PUBLICATION OF URDU LANGUAGE TEXT BOOKS BY URDU ACADEMY

65-

*236-Q.- Sri Asaduddin Owaisi:- Will the Minister for Minorities, wakf and Urdu Academy be pleased to state:

(a) Whether it is a fact that the Urdu Academy, Hyderabad has been entrusted with the work of preparing and publishing the books in Urdu Language for B.A., and B.Com., since a long time;

(b) Whether it is also a fact that the work has not been completed so far and the student community is facing lot of difficulties in preparing for the examinations due to the non-availability of the books at graduation level; and

(c) whether the Government instruct the Academy to complete the work soon?

Minister for Minority Welfare, Wakf and Urdu Academy Sri Basheeruddin Babu Khan:- (a) No Sir.

(b) Does not arise.

(c) No Sir.

Sri Asaduddin Owaisi:- Sir, the answer is inconclusive. Text books are available in every language, but not in Urdu. Can the Hon'ble Minister tell us as to who is responsible for publishing these Urdu Taxtbooks? Sir, Osmania University permits students to write answers in Urdu in Graduation Examinations, including B.L.

Sir, the reason as to why I am speaking in English is, the problems faced by the minorities may be known to each and every Member of this august House. If I speak in Urdu that will be understood by only few people. That is the reason why I am resorting to English. I want to communicate the same to all the Members.

Sir, I want to know as to who is responsible for publishing these books. Due to non-availability of textbooks the students are facing lot of problems. Another thing Sir, the grant given by the Government is Rs. 4.81 crores. In that way is Minister is to allot any amount to Urdu Academy? Sir, Urdu Academy should be decentralised. Its functioning cannot be restricted to Hyderabad city only. It has to function in districts also. This is another thing I want to Know from the Hon'ble Minister.

Sri Basheeruddin Babu Khan:- Sir, the Hon'ble Member asked as to whether the Urdu Academy is publishing textbooks for graduation courses like B.A., B.Com., etc. Sir, the Urdu Academy does not publish any Urdu textbooks for the graduation courses. However, the Urdu Academy does prepare caligraph for

this purpose. I am having that information with me and if the Hon'ble Member wishes to go through that, I will pass on that information to him. However, Urdu Academy does not do any work regarding publication of textbooks in Urdu, for graduation courses.

Sri Asaduddin Owaisi:- Sir, the Portfolio comes under the Hon'ble Minister. I want to know as to who is publishing these Books? It is easier to say it is not my responsibility.

Sri Basheeruddin Babu Khan:- Sir, it is not a question of responsibility. It is the Minister for Higher Education who can talk about the graduate level education. The Academy is only publishing textbooks in Urdu for school going students, i.e. from 1st to 10th class. If the Hon'ble Member wants to go through the information, I will pass on this to him.

Sri Asaduddin Owaisi:- How much grant are you making evailable to Urdu Academy this year?.

Sri Basheeruddin Babu Khan:- Rs.40.00 lakhs were earmarked this year.

شری پی جناردھن ریڈی ۔ اردو میڈیم سے پڑھنے والے کتنے لوگ ہیں اور کونسے کونسے کالجس میں بی آر بی ایس سی کی کلاسس ہیں ۔

Sri Basheeruddin Babu Khan:- It pertains to the Minister for Higher Education and this information is not available either with the Urdu Academy or with me. Because I am not the concerned Minister.

Mr. Speaker:- He will inform you later.

Sri P. Janardhan Reddy:- Sir, on a point of order.

Mr. Speaker:- No point of order during question hour. what is your clarification.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్):– అధ్యక్షా, సభ్యులు ప్రశ్న వేస్తారు. ఆ తరువాత ఆ ప్రశ్నను శాసనసభా సచివాలయ అధికారులు సంబంధిత మంత్రి గార్కి పంపిస్తారు. తదుపరి మంత్రి గారు పరిశీలిస్తారు, సబ్జెక్టు ఆయనదైతే ఆయన ఆన్సర్ తయారు చేస్తారు. సబ్జెక్టు ఆయన వద్ద లేకపోతే సంబంధిత మంత్రి గార్కి పంపిస్తారు. మంత్రి గారు ఈ సబ్జెక్టు డీల్ చేయకపోతే వేరే సంబంధిత మంత్రి గార్కి ఎందుకు పంపించలేదని అడుగుతున్నాను.

Mr. Speaker:- I think this has to be answered partly by the Wakf Minister and partly by the Higher Education Minister, If any lapse is there I will set it right. Please take your seat.

### నాగార్జునసాగర్ కుడికాలువకు మరమ్మత్తులు

66–

*73– శ్రీ కోడెల శివ ప్రసాదరావు (నరసరావు పేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1993–94 సంవత్సరంలో నాగార్జున సాగర్ కుడి కాలువకు మరమ్మతులను చేపట్టారా;

(ఆ) అయినచో, దాని అంచనా వ్యయం ఎంత;

(ఇ) మరమ్మత్తు పనులలో జాప్యం, అవకతవకలు ఏవైనా జరిగాయా?

ముఖ్యమంత్రిగారి తరపున మధ్యతరహా మరియు చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎం. పెదరత్తయ్య).

(అ) అవునండీ.

(ఆ) నాగార్జున సాగరు కుడికాలువల మరమ్మతులకై 1993–94 సంవత్సరంలో అయిన వ్యయం రూ. 99.70 లక్షలు.

(ఇ) లేదండీ.

8.40 శ్రీ కె. శివప్రసాదరావు:- అధ్యక్షా, 1993వ సంవత్సరం చివరలో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి గురజాల, నర్సరావుపేట పర్యటనకు వచ్చినప్పుడు మేము ఆయనను కలిసి నాగార్జునసాగర్, కుడి, ఎడమ కాలువలకు ప్రత్యేకంగా గ్రాంట్ ఇవ్వమని కోరగా ఆయన చరిత్రలోనే మొదటిసారిగా ఈ నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలకు చెరో పది కోట్ల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. మేము నిజమేనని భావించాం. కోటిన్నర రూపాయలు డ్యామ్ యొక్క బాగుకి, ఎనిమిదిన్నర కోట్ల రూపాయలు కెనాల్స్‌ని రెండు సంవత్సరాలలో బాగు చేయడానికని చెప్పారు. పోయిన సంవత్సరం నాలుగున్నర కోట్లు, ఈ సంవత్సరం నాలుగు కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు. అయితే పంచపాండవులు మంచం కోళ్లాగా ముగ్గురు అని...

మిస్టర్ స్పీకర్:- శివప్రసాద్ ప్రశ్న అడుగండి.

శ్రీ కె. శివ ప్రసాదరావు:- అడుగుతున్నాను అధ్యక్షా, అడిగే ముందు కొన్ని వివరాలు చెప్పక పోతే అర్థం కాదు కదండీ. పంచపాండవులు మంచం కోళ్లలాగా ముగ్గురే అని చెప్పిదానికి 4 1/4 కోట్ల రూపాయలు కేటాయించి, రెండు కోట్లు మంజూరు చేశారన్నారు. ఖర్చు పెట్టింది మాత్రం 50 లక్షల రూపాయలు. దానితో ఈ కాలువలు నాలుగు సార్లు తెగిపోయాయి. అదీ పోయిన సంవత్సరం కాల్వలలోకి నీళ్లు వదిలిన అనంతరం. అసలు నాలుగున్నర కోట్లు యిస్తామని 50 లక్షలు ఇవ్వడం ఎందుకు జరిగింది? అది కూడా కాల్వలు తెరిచిన తరువాత, నీళ్లు వదలిన తరువాత, మంత్రిగారు చెప్పిన మాటలలో 95 లక్షల రూపాయలన్నారు, అసలు ఖర్చు పెట్టింది, నీళ్లు వదిలే ముందు 50 లక్షలు, వదలిన తరువాత 40 లక్షలు అంటున్నారు. నీళ్లు వదలిన తరువాత ఎందుకు ఖర్చు పెట్టవలసి వచ్చింది? దానివల్ల ఉపయోగం ఏమిటి?

ఎం. పెదరత్తయ్య:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు 1993-94 సంవత్సరానికి వచ్చిన బడ్జెటు ఎంత ఖర్చు చేశారని. దానికి నేను యిందాక యిచ్చిన సమాధానంలోనే వుంది. నీళ్లు వదలిన తరువాత ఎంతని అడిగారు. ఎందుకు ఖర్చు చేయవలసి వచ్చిందని అడుగుతున్నారు. వారిని ప్రత్యేకంగా ఫలానా కాల్వ వద్ద యిలా జరిగిందని, యిలా చేశారని చెప్పమనండి. దానికి సంబంధించిన రిపోర్టు ఏదైనా వుంటే ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది.

శ్రీ కె. శివ ప్రసాదరావు:- అధ్యక్షా, అధికారులను నేను అడిగినప్పుడు వారు చెప్పిన సమాచారం యిది. అక్కడ సూపరింటెండింగ్ ఆఫీసులో ఈ డబ్బు ఖర్చు పెట్టే టైములో ఆనాటి పాలకపక్ష, చోటానాయకులు అందరూ కూర్చుని, 10 శాతం, 15 శాతం కమీషను తీసుకుని పనులకు టెండర్స్ లేకుండా నామినేషన్ల మీద యివ్వడం జరిగింది. ఈ అవకతవకలు మీ దృష్టికి వచ్చాయా? వస్తే వాటి మీద విచారణ చేసి వాస్తవాలను రాబడతారా?

శ్రీ ఎ. పెదరత్తయ్య:- ఈ విషయాలు మా దృష్టికి రాలేదు. సభ్యులు చెప్పినట్లు తప్పకుండా వాటిమీద విచారణ జరిపిస్తాము.

శ్రీ ఎన్.రాఘవ రెడ్డి (నకెర్కల్):- అధ్యక్షా, కుడికాలువ, ఎడమ కాలువ ప్రతి సంవత్సరం 2, 3 సార్లు తెగుతున్నాయి. ఈ విషయం మీకు కూడా తెలుసు. ఈ విషయం అడిగితే మంత్రిగారు ఒక కమిటీ వేశాము అన్నారు. ఈ విధంగా ప్రతిసంవత్సరం ఆ కాల్వలు తెగడం, గుండ్లు పడడం, పంటలు నష్టపోవడం, ప్రభుత్వం పూడ్చడానికి ధనం ఖర్చు పెట్టడం, మళ్లా అవి తెగడం వీటన్నిటికన్నా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం గనుక తీసుకుంటే, రైతులకు పంటలకు ప్రభుత్వానికి కూడా లాభం వుంటుంది కనుక అలాంటి శాశ్వత చర్యలు చేపడతారా? తరువాత దీని కొరకు రెండు కమిటీలు వేశారన్నారు. ఆ కమిటీల రిపోర్ట్సు ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెడతారా? ఎప్పటినుంచి ప్రారంభిస్తారు?

Sri M. Pedarathaiah:- Sir, in the case of Right Canal, wherever vulnerable points are there, National Geophysical Reserch Institute ఇన్వెస్టిగేట్ చేయమని చెప్పడం జరిగింది. అందులో మూడు భాగాలుగా వర్క్ చేపట్టమని 40 లక్షల రూపాయలు ఎస్టిమేట్ వేసి యిచ్చాము. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. మిగిలిన చోట్ల సభ్యులు చెప్పినట్లు వారి సూచనలను తీసుకుంటాము. ఈ సంవత్సరం సరిపోను నిధులు కేటాయించడం జరుగుతుంది.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- ప్రతి సంవత్సరం కాల్వలు తెగడము ప్రతిసంవత్సరం పంటలు నష్టపడడం జరుగుతోంది. అసలు దీనికి క్యాటగారికల్‌గా ఎంత కేటాయించారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- అది బడ్జెటులో వస్తుంది.

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ఇప్పుడు ఈ కాల్వలు తవ్వడానికి ఎస్టిమేట్ ఎంత? తరువాత టెండర్స్ పిలిచారా? టెండర్స్ పిలిచి కార్యక్రమం ప్రారంభించారా? లేక టెండర్స్ పిలువకుండానే ఈ కార్యక్రమం ప్రారంభించారా? టెండర్లు ఎవరు తీసుకున్నారు? రిపేర్లు చేసినా, నీళ్లు వదలిన తరువాత ఎన్ని గండ్లు పడ్డాయి?

శ్రీ ఎం. పెదరత్తయ్య:- ఏ పనుల గురించండీ?

మిస్టర్ స్పీకర్:- టెండర్స్ పిలిచారా అంటున్నారు.

శ్రీ ఎం. పెదరత్తయ్య:- టెండర్స్ పిలిచి యివ్వడం జరుగుతుంది. కొన్ని నామినేషన్ మీద కూడా యిచ్చాము. 1993-94 సంవత్సరానికి టెండర్స్ పిలిచి యివ్వడం జరిగింది.

శ్రీ బి.వెంకటేశ్వర రావు (మధిర):- అసలే ప్రశ్నకు అధికారులు మంత్రిగారికి సరైన పద్ధతిలో ఫీడ్ చేయలేదని నా అభిప్రాయం. నాగార్జున సాగర్ ఎడమ, కుడి కాల్వలు తరచుగా తెగిపోవడం, గండ్లు పడడం ద్వారా రైతులు చాలా యిబ్బందులు పడుతున్నారు. పంటలు నష్టపడడం, కాల్వల చివరి భూములకు నీరు అందక పోవడం వంటివి జరుగుతున్నాయి. ఈ విషయాలలో ప్రభుత్వం చొరవ తీసుకుని యింతకు ముందున్న కమెటీ రిపోర్టులు అమలు పరచాలని కోరుతున్నాము. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎం.ఎల్.ఏ లందరం కలసి అనాడున్న ముఖ్యమంత్రి శ్రీ కె.విజయ భాస్కర రెడ్డిగారి వద్దకు వెళ్లి ఈ విషయమై చర్చించాము. అప్పుడు రత్నయ్యగారు కూడా వున్నారు. దాని మీద స్పెషల్ ఎక్స్‌పర్ట్ కమిటీ వేశారు. దిగువ ప్రాంతాలకు నీరు అందాలన్నా, అనాడున్న మరమ్మతులు పూర్తి కావాలన్నా 186 కోట్ల రూపాయలు అవసరమని చెప్పి ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు యిచ్చింది. దాని మీద ఈ సంవత్సరం ఎక్కువ నిధులు కేటాయించాలని చెప్పారు. మేమందరం కలసి వెళితే 15 మరియు 15 కోట్ల రూపాయలు మొత్తం 30 కోట్ల రూపాయలు యిస్తాం అంటూ 20 కోట్ల రూపాయలు యిచ్చారు. చివరి నిమిషంలో యిలా రిలీజ్ చేసి ముఖ్యంగా కుడికాలువ క్రింద వున్న భూములకోసం టెండర్స్ పిలిచి కూడా ఆపుచేశారు. ఈరోజు యిది అత్యంత దయనీయమైన పరిస్థితి. తూములో్ల నీరు పోవడం లేదు. అయ్యా కనీసం కేటాయించిన నిధులనైనా ఈ సంవత్సరం ఖర్చు పెడతారా? ఈ సంవత్సరం అయినా అదనంగా యిస్తారా? రెండు కాల్వల క్రింద సుమారు 4 లక్షల ఎకరాల భూమి వుంది. అదంతా సేద్యం కావడం లేదు. రోజు రోజుకూ వ్యయం పెరుగుతోంది. కాల్వలు ఎక్కడ తెగుతాయో తెలియని పరిస్థితి. సరిగ్గా పంటల మధ్యలో తెగుతుంది. దీని నిర్వహణ మరీ అధ్వాన్నంగా వుంది. కోట్ల రూపాయల వ్యయంతో యు.టీలు పడిపోతే దిక్కు లేకుండా వుంది. కనుక దీని మీద చర్చలకు అవకాశం యివ్వాలి. ఈ విషయమై పూర్తి వివరాలతో మంత్రిగారు ఒక స్పష్టమైన ప్రకటన చేయాలి. ఎందుకంటే పూర్తికానివి యింకా పూర్తిగా పనులు కాకుండానే వున్నాయి. ఇప్పుడు పరిస్థితి యిలా వుంది. 650 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 25 సంవత్సరాలపైన అయింది. ఈ దయనీయమైన పరిస్థితి నుంచి ఈ ప్రభుత్వం రక్షించాల్సి వుంది.

శ్రీ ఎం. పెదరత్నయ్య:- తప్పకుండా ప్రయత్నం చేస్తాము. ఈ సంవత్సరం కూడా గౌరవ సభ్యులు చెప్పినట్లు నిధులు మంజూరు చేయించి పనులు టేకప్ చేస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈ సంవత్సరం కేటాయించిన డబ్బులు ఖర్చు పెడతారా లేదా అంటున్నారు.

శ్రీ ఎం.పెద రత్నయ్య:- మళ్లీ దీనికోసం ప్రత్యేకంగా కేటాయింపులు అవసరం లేదు. ఈ వేళ్లతో ఈ సంవత్సరం అయిపోతుంది. వారు యిచ్చిన డబ్బు వీలైనంత ఎక్కువే, ఖర్చు చేసే ప్రయత్నం చేస్తాము.

(అంతరాయం)

కేటాయించిన దానిలో ఐదున్నర కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఒక 50 లక్షలు డాన్స్ కొరకు, ఒక కోటి రూపాయలు..... 543. This is only for tender premium.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– ఈ విషయం మీద మంత్రిగారికి యింతమంది సభ్యులు మాట్లాడినా అవగాహన కాలేదు. ప్రశ్న ఏమిటంటే రైట్; లెఫ్ట్ కాల్వల విషయంలో కొన్ని టేల్ ఎండ్ భూములకు నీరు అందకరైతులు బాధ పడుతున్నారు. దీనికి ముఖ్యమంత్రిగారు సభకు వచ్చి జవాబు యిస్తే బాగుంటుంది. పెద్దలు చెప్పినట్లు 1994–95 బడ్జెటులో పెద్దలు శ్రీ కె. విజయభాస్కర రెడ్డిగారు రైట్ కెనాల్‌కు 10, లెఫ్ట్ కెనాల్‌కు 10, చొప్పున మొత్తం 20 కోట్ల రూపాయలు కేటాయించారు. అందులో మిగిలినదానికి ఈ సంవత్సరం ఖర్చు పెడతారా?

మిస్టర్ స్పీకర్:– ఈ రోజుతో 1994–95 సంవత్సరం అయిపోయింది కదా.

8.50 ఉ. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అయిపోయిందండీ, కానీ అందులో మిగిలినదాన్ని గూర్చి అడుగుతున్నాను. శాంక్షను అయిన 20 కోట్ల రూపాయలలో ఎంత ఖర్చు పెట్టారు? ఈ 1995–96 సంవత్సరానికి ఆ మిగిలిన దానిని ఖర్చు చేస్తారా? మళ్లీ ఈ 1995–96లో ఎంత కేటాయించ దలచుకున్నారు? రైట్, లెఫ్ట్ కెనాల్స్ మీద ఎన్నెన్ని బ్రాంచ్‌లున్నాయి, ఏఏ బ్రాంచ్‌కి ఎంతెంత ఎలకేట్ చేస్తున్నారు? పెద్దలు చెప్పినట్లు నీరు వదిలే టైములో టెండర్స్ ఫైనలైజ్ చేస్తున్నారు. ఈ విషయంలో చాలా సార్లు చెప్పాము. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారిని కూడా కలిశాము. కనీసం యిప్పుడైనా నీరు విడుదలకు ముందే దాని టెండర్స్ ఫైనలైజ్ చేసి రిపేర్స్ చేపడతారా? ఈ సంవత్సరం ఏ ఏ కెనాల్‌కి ఎంతెంత ఎమౌంటు ఎలొకేటు చేశారు, టెండర్సు పిలిచారా?

శ్రీ ఎం.పెదరత్తయ్య:– అధ్యక్షా, మిగులు నిధులు అంటే, బకాయిలు పే చేయాల్సిన ఎమౌంటు ఉంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, ఎంత ఎమౌంటు బకాయిలు ఉన్నాయి?

శ్రీ ఎం.పెదరత్తయ్య:– అధ్యక్షా రెండు కోట్ల చిల్లర బకాయిలు ఉన్నాయి. ఆ కాల్వల మీద వారికే కాదు శ్రద్ధ ఉంది వారికంటే ఎక్కువ శ్రద్ధ మాకు ఉంది. అసలు డైవర్షన్ స్కీమ్స్ మొదలు పెట్టింది గతంలో రామారావుగారి ప్రభుత్వంలో అది మరిచి పోయినట్లున్నారు గౌరవ సభ్యులు నేను అప్రాంతానికి చెందిన వాడినే. వీలైనంతవరకు గ్రాంట్సు కేటాయించి ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం ఖర్చు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రేపు 3వ తారీఖున ఇరిగేషన్ డిమాండ్స్ వస్తున్నాయి. అప్పుడు డిస్కషన్ చేయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, 1995-96.....

మిస్టర్ స్పీకర్:- 1995-96 రేపు డిమాండ్స్ వస్తున్నాయి కదా, డిమాండ్స్‌లో డిస్కషన్ చేయండి.

Sri P.Nageswar Rao (Khammam):- Speaker Sir, One submission:

Mr. Speaker:- What is your submission?

Sri P.Nageswar Rao:- Sir, Through you I want to submit onething. Sri K. Lakshminarayana is very much concerned about the Nagarjuna Sagar Left and Right Canals. I feel that repairs and remaining works have to be completed.ఆయన మాతోబాటు ఆందోళన చేసా రు, అందరం కలసి చర్చించి we will have discussions across the table. ప్రాజెక్టుయొక్క పర్పస్ సర్వ్ కాలేదు. 1956 నుంచి ఇప్పటి వరకు 40 సంవత్సరాలు అయినది. ఓపెన్ మైండుతో ఉన్నాము ' డిస్కషన్ చేద్దామని చంద్రబాబునాయుడు గారు అంటున్నారు. కాబట్టి ఒక అర్ధగంట చర్చకు అవకాశం ఇవ్వండి. నాగార్జునసాగర్ లెఫ్ట్, రైటు కెనాల్సులో ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి? నీళ్ళు చివరి వరకు పోతున్నాయా? లేదా? కాల్వలు ఎక్కడ రిపేరు కాలేదు గళ్ళు ఎక్కడ పడుతున్నాయి, దానికి కారణాలు ఏమిటి? సలహాలు ఇస్తాము. Sir I thought you you I am requesting the Government to prepare for half an hour discussion.

మిస్టర్ స్పీకర్:- 3వ తేదిన ఇరిగేషన్ డిమాండ్స్ వస్తున్నాయి. అప్పుడు అవి అన్నీ చర్చించవచ్చు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, ఇరిగేషన్ మేము క్వొశ్చన్ వేస్తే జవాబు రావడంలేదు. మా అదృష్టమో, దురదృష్టమో మంత్రిగారి దగ్గరనుంచి సరైన జవాబు రాబట్టిలేకపోతున్నాము. రైటు బ్యాంకు కెనాల్, లెఫ్ట్ బ్యాంకు కెనాల్ కోస్తా ఆంధ్రలో తెలంగాణా రాయలసీమ వారికి చాలా ఉపయోగకరంగా ఉన్నాయి దయచేసి అర్ధగంట చర్చకు అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- I cannot postpone the question. I understood your point but you have to understand my point also.

(interruptions.)

I have already allowed nearly 10 Members to raise the questions. Let us save the time. Today, we have got Non-Official business and two important Bills. Let us complete the question now itself.

(Interruptions)

Please don't waste time. I cannot allow any postponement. I am allowing only questions. We have got enough business today. You can raise the issue in B.A.C. Where we can discuss.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న అని మీకు తెలుసు, అందరికి తెలుసు. అర్ధగంట చర్చకు అడిగిన వెంటనే ఒక సెకండు కూడా ఆలోచన చేయకుండా స్ట్రెయిట్‌గా నో అనేశారు I thought you will apply your mind ఇది మిలటరీ రాజ్యం కాదు. ప్రజాస్వామ్యం

Mr. Speaker:- I could convince all the Floor Leaders. I hope you will be convinced.

శ్రీ గాది వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, మామూలుగా ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు 6 శాతం మెయిన్‌టెనెన్సు ఛార్జీల క్రింద ఇస్తారు. లెఫ్ట్ కెనాల్‌కు 10 కోట్ల రూపాయలు, రైటు కెనాల్‌కు 10 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. ఎస్టిమేట్సు తయారు చేస్తారు. టెండర్సు కాల్‌ఫర్ చేస్తారు. కాని జూన్, జులై నెలల్లో కాల్వలకు నీరు ఇవ్వడం మొదలు పెడతారు. అప్పుడు రిపేర్సు చేపడతారు. మొట్టమొదటి నుంచి అదే ఆనవాయితీగా వస్తున్నది. పోయిన సంవత్సరం ఈ విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాము. ఏప్రిల్‌లో టెండర్సు ఫైనల్ అయితే టెండర్సు కాల్‌ఫర్ చేసిన తరువాత కూడా, జుల్కై ఆగష్టు నెలలో ఏదైతే ఎగ్జిక్యూషన్ చేస్తున్నారో దానిని మార్చడానికి ప్రయత్నం చేస్తారా? అసలు ఎందుకు ఖర్చు కాలేదు? డబ్బు రిలీజ్ కాకనా? 10 కోట్ల రూపాయలు రైటు కెనాల్‌కు డబ్బు ఇచ్చిన తరువాత ఖర్చు పెట్టడం జరగలేదని అంటారా? లేకపోతే ఇచ్చిన డబ్బును ఖర్చుపెట్టడం ఇంజనీర్లకు, ప్రభుత్వానికి చేతకాలేదు అంటారా? I don't want to blame anybody now.

శ్రీ ఎం.పెదరత్తయ్య:- అధ్యక్షా, వారి సలహాను పరిగణలోకి తీసుకొని దానిని ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. పది కోట్ల రూపాయలకు సంబంధించిన డిటేలు, నేను చదివి వినిపిస్తాను. The Budget allotted towards special Repairs for Left Canal is Rs. 10.00 crores. Out of that, an amount of Rs. 0.50 crores was diverted for repairs to the Dam. Against Rs. 9.50 crores meant for Left Canal, repair works costing Rs. 9.03 crores were taken up. A Letter of Credit for Rs.7.83 crores was released. Out of which an expenditure of Rs. 3.89 crores was incurred upto 12/94.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, 1994-95 మొత్తం కలుపుకొని ఖర్చు పెట్టినారా? 5 కోట్ల చిల్లర ఖర్చు పెట్టినారా? ఖర్చు పెట్టాలి అంటారా?

శ్రీ ఎం.పెదరత్తయ్య:- అధ్యక్షా, ఇప్పుడే నేను చదివాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, సభ్యులకు తృప్తిగా లేదు. నెన్న కె.సి.కెనాల్ గురించి తమతోరిక్వెస్టు చేసినప్పుడు ... గౌరవనీయ మంత్రిగారు కూడా ఆ ఏరియాకు సంబంధించిన వారే, అన్ని ప్రతిపక్ష పార్టీల వారు కూడా నిన్న ఆదుర్దాగా అడిగాము, కె.సి. కెనాల్ కాని నాగార్జునసాగర్ కాని ఈ రెండు కలిపి......

Mr. Speaker:- Please come to the point. You put a question but don't reppen the subject. I have suggested to all Floor Leaders to raise the issue in B.A.C. and they have

9.00 ఉ. agreed for that. శ్రీ ఎం. కోదండరెడ్డి.- సభ్యులు ఆదుర్దాగా వున్నారు. మా ఆదుర్దాను అర్థం చేసుకొని రెండు కలిపి డిస్కస్ చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:- That is why I have suggested to all the floor Leaders to raise the issue in B.A.C.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- గత ప్రభుత్వము 27 కోట్లు కేటాయించింది. అందులో ఎంత ఖర్చు చేశారు? మిగతా డబ్బు గురించి బడ్జెటు వివరాల్లోకి వెళ్లకుండా మీరు వెంటనే ఆ డబ్బును ఖర్చు చేస్తారా?

శ్రీ ఎం.పెదరత్తయ్య:- దాని కంటే మేము ఎక్కువగానే ఖర్చు చేస్తామని ఇందాకే చెప్పాను.

శ్రీ కె.శివప్రసాదరావు:- గత సంవత్సరములో ఖర్చు చేసిన డబ్బులన్నీ కొంత టెండర్లద్వారా, మిగతా మొత్తం నామినేషన్లద్వారా ఖర్చు పెట్టినట్లు కనబడుతున్నది.

ఇటువంటి సంస్కృతి కాకుండా, డబ్బులు దుర్వినియోగము కాకుండా, చర్యలు తీసుకొంటారా? గత 5-6 సంవత్సరాలుగా చూస్తే, నాగార్జున కుడి కాలువలో సంవత్సరానికి రెండు మూడు సారులు మేజర్‌గా గుండ్లుపడి, సమారు 10-15 రోజుల వరకు నీరు రాకుండా ఆపడం జరిగింది. కుడి కాలువను బాగు చేయాలంటే గాదె వెంకటరెడ్డి గారు చెప్పినట్లుగా చేయాలి. నేను వారు చెప్పింది అంగీకరిస్తున్నాను. కాలువ మూసివేసిన తరువాత ఎష్టిమేట్స్ తయారు చేయటానికి ఎక్కడెక్కడ పనులు చేయాలన్నది ఐడెంటిఫయి చేస్తున్నారు. ఎస్టిమేట్స్ వేయడం అయిన తరువాత, టెండర్స్ పిలవడం, టెండరర్స్‌కు పనులు అప్పజెప్పడం వాళ్ళు రిపేర్ చేయడం, రిపేర్స్ పూర్తికాకుండానే నీరు వదలడం, దానితో పనులు బాగు చేశామని చెప్పడం జరుగుచున్నది. ఈ పరిణామం వల్ల ఖర్చు పెట్టిన డబ్బులు వృథా అవుతున్నాయి. రిపేర్స్ నీటిలో కొట్టుకొని పోతున్నాయి. ఇలాంటి అవకతవకలు అరికట్టకపోతే కాలువలు బాగు పడవు. డబ్బులు మిగలవు. ఇలాంటివి అరికట్టటానికి మంత్రివర్యులు ఏమి చర్యలు తీసుకొంటారు?

శ్రీ ఎం. పెదరత్తయ్య:- నేను సరిగ్గా చెప్పలేదని గౌరవ సభ్యులు అనుకొంటున్నారు. వారు అడిగింది 1993-94 సంవత్సరమునకు సంబంధించింది. రు.99.45 లక్షలు ఎస్టిమేటెడ్ ఎక్స్‌పెండిచర్‌గా చెప్పాను. వాళ్ళ మనసులో వుండింది 10 కోట్లు. అది 1994-95కు సంబంధించింది. ఈ డిఫరెన్స్ గుర్తించవలసిందిగా కోరుతున్నాను. 93-94 టెండర్లను పిలిచి ఇవ్వడం జరిగింది. 94-95కు సంబంధించి, కొన్ని టెండర్లను నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. సభ్యులు చెప్పిన సూచనను దృష్టిలో పెట్టుకొని ఇకమీదట ఇలాంటివి జరుగకుండా చేయటానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):- 1984వ సంవత్సరములో 11వ మైలు దగ్గర సొరంగం పడింది. ఆ సందర్భములో పరిశీలన కొరకు వీర్రాజు కమిటీని వేశారు. కమిటీ సమగ్రంగా కాలువల నిర్వహణ కోసము కొన్ని ప్రతి పాదనలు చేసింది. కమిటీ పరిధిలో ఏ మేరకు చర్యలు తీసుకొన్నారు? 14,800 క్యూసెక్కుల నీరు కుడి కాలువకు వదలాలి. కానీ 11,800 క్యూసెక్కులు మాత్రమే వదులుతున్నారు. వాటిలో మూడవ వంతు నీరు ఇంకిపోతున్నది. వాటి మీద ఏమి చర్యలు తీసుకొంటున్నారు? 1-5 మైలు వద్ద పదే పదే చంద్రవంక దగ్గర, మరొకచోట నాగులేరు అక్విడెక్ట్‌కు 3వ ఫర్లాంగు వద్ద, గండ్లు పడుతున్నాయి. ఆ గండ్లను పూడ్చటానికి ఏవిధమైన చర్యలు తీసుకొంటున్నారు? ప్రతి సంవత్సరం నాట్లు పడిన తరువాత పొట్ట దశలో, పంట దశలో ఈ కాలువలకు గండ్లు పడుతున్నాయి. ప్రతిసారి అక్కడే పడుతున్నాయి. అందుకు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ఈ సంవత్సరమైనా ప్రత్యామ్నాయంగా ఏమి చేయబోతున్నారు? దీనికోసం ఎంత ఫండ్ కేటాయిస్తున్నారు? మంత్రి గారు దాన్ని సక్రమంగా పరిశీలన చేసి అధ్యయనము చేసి సమాధానము చెబితే మాకు కూడా సంతృప్తిగా వుంటుంది.

శ్రీ ఎం·పెదరత్తయ్య:– అక్విడెక్ట్ దగ్గర వల్నరబుల్ పాయింట్స్ గురించి నేను ఇందాకా చెప్పడం జరిగింది· నేషనల్ జియో ఫిజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ వారి అధ్యయనం కోసము ఇవ్వడం జరిగింది· ఏటా పడే బ్రీచెస్ పర్మనెంటుగా రాకుండా వుండటం కోసము వారు కొన్ని సూచనలు చేశారు· దానికి 40 లక్షలతోటి వాళ్ళొక నోటు ఇవ్వడం జరిగింది· ఈ సంవత్సరం చేయటానికి ప్రయత్నం చేస్తాము· పదే పదే నిధుల గురించి అడుగుతున్నారు· బడ్జెటు కాకుండానే చెప్పడం భావ్యం కాదు·

శ్రీ జె·రంగారెడ్డి (మిర్యాలగూడ):– అధ్యక్షా, లెఫ్ట్ కెనాల్ విషయంలో మేము నిత్యమూ చూస్తున్నాము· ప్రతి కారు వచ్చే సమయంలో కాలువలకు గండ్లు పడడం సాధారణమై పోయింది· ఈ డ్యామ్‌వల్ల రైతాంగము చాలా ఆందోళన చెందుతున్నారు· పది కోట్లు కేటాయించితే దానిలో కొంత ఖర్చు పెట్టామని అన్నారు· అది కాదని అంటే, 2 కోట్లు ఖర్చు చేశాము, 8 కోట్లు వుందని అంటున్నారు· ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఆలోచన చేయాలని కోరుతున్నాను· ఈ అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తరువాత, నీరు కూడా ఏప్రిల్ చివరి వరకే వదులుతారని అంటున్నారు కాబట్టి, మంత్రి గారి నాయకత్వములో అఖిలపక్ష బృందమొకదానిని నియమించి మొత్తం కెనాల్‌ను, డ్యామ్‌ను పరిశీలన చేసి ఏవేవి అవసరమో వాటిపై ఒక రిపోర్టు ఇచ్చే ఏర్పాటు చేసినట్లయితే దానిని బట్టి నిధులు కేటాయించటానికి వీలు కలుగుతుంది ఆ విధంగా వెంటనే చర్యలు తీసుకొన్నట్లయితే రైతాంగము సంతోషిస్తుంది డ్యాం పరిస్థితి గాని, కెనాల్ పరిస్థితి గాని ఎట్లావుదంటే ఎక్కడికక్కడ గండ్లు పడి మొత్తం కెనాల్ దెబ్బతినింది మేము నిత్యమూ నాగార్జున సాగర్ నుండి పాలేరు వరకు చూస్తూ వుంటాము· దాని పరిస్థితి మాకు బాగా తెలుసు. మంత్రిగారి నాయకత్వములో ఒక అఖిల పక్ష బృందమొకదానిని నియమించి రైతులకు న్యాయం కలుగజేస్తారా?

శ్రీ ఎం·పెదరత్తయ్య·– వారి సూచనను పరిశీలన చేస్తాము·

## భావనపాడు చేపలరేవు

67–

*369–శ్రీ కె· ఎర్రన్నాయుడు:– పశు సంవర్ధక, మత్స్యగార శాఖమంత్రి దయచేసిఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) భావనపాడు చేపల రేవు పని నిర్వహణకై చేపట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అది ఎప్పుడు పూర్తవుతుంది?

పశు సంవర్ధక మత్స్యగార శాఖ మంత్రి (శ్రీ పి.రామారావు):– (అ) అవునండీ.

(ఆ) మిగులు పనుల నిమిత్తం నిధుల మంజూరుకై కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతున్నది. నిధుల లభ్యతను బట్టి 1996–97 నాటికి ఈ రేవు నిర్మాణాన్ని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కె.ఎర్రన్నాయుడు:– గత 13 సంవత్సరాలు నేను శాసన సభ్యుడిగా ఇదే ప్రశ్నను ఐదు ఆరుసారులు ప్రస్తావన చేశాను. ఇచ్ఛాపురం నుండి తడ వరకు వున్న సముద్ర తీర ప్రాంతము 190 కి.మీ.దూరం ఒక శ్రీకాకుళం జిల్లాలోనే వుంది. అప్పటి ప్రభుత్వము భావనపాడులో ఒక ఫిషింగ్ హార్బరును నిర్మించాలని నిర్ణయం చేశారు. సుమారు 5 కోట్లు ఖర్చుతో 1988 వరకు పనులు చాలా చురుకుగా సాగాయి. రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనందుకు ఆ హార్బర్ అసంపూర్ణంగా వుండడమే కాకుండా, ఖర్చు పెట్టిన 5 కోట్లు రూపాయలు, అక్కడున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తుప్పపట్టి పోయాయి. అప్పుడు 2 కోట్లు ఖర్చు పెట్టివుంటే పూర్తి అయి వుండేది. కాని అది ఖర్చు పెట్టనందున ఇప్పుడు ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చు అయ్యే పరిస్థితి వుంది. నేను అనేకసారులు ఈ విషయాన్ని ప్రస్తావించాను. కాబట్టి ఈ సంవత్సరమే – మీరు ఇందులో నిధుల లభ్యతను బట్టి అని అన్నారు. అంటే నిధులు లేకపోతే 96–97కు కూడా జరగదనేది తెలిసిపోతున్నది. ఫిషరీస్ కమీషనర్, చాలా మంది ఉన్నతాధికారులు స్పాట్‌కు వెళ్లి రిపోర్టు కూడా ఇచ్చారు. ఇన్ని కోట్ల బడ్జెటులో 2 కోట్లు పెద్ద సమస్య ఏమీ కాదు. 190 కి.మీ. దూరం వున్న ఈ తీరప్రాంతము మత్స్యకార్మికులకు అత్యంత ఉపయోగకరమైన ప్రాధాన్యతగల ఈ హార్బరుకు 2 కోట్ల రూపాయలు కేటాయించి, ఈ సంవత్సరములోనే పూర్తి చేస్తారా? పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎంతవరకు డబ్బులు ఖర్చు చేశారు? జాప్యానికి కారణం ఏమిటి? 2 కోట్లు రిలీజ్ చేసి ఈ సంవత్సరం పూర్తి చేస్తారా?

శ్రీ పి.రామారావు:– ఇది సెంట్రల్ గవర్నమెంట్ స్పాన్సర్డ్ స్కీము. 1980లో ఈ స్కీము స్టార్టు అయింది. అప్పుడు దాని ఎస్టిమేట్స్ 150 లక్షలు. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము సగము సగము వాటాగా నిధులు భరిస్తారు. 1988–89 సంవత్సరానికి ఈ రేవు నిర్మాణము దాదాపు పూర్తి అయింది. కానీ మధ్యలో ఒక టెక్నికల్ ప్రాబ్లమ్ వచ్చిపడింది. క్రింద నుండి డ్రెడ్జింగ్ చేస్తున్నప్పుడు మరల అలల వెంబడి ఇసుక ఇచ్చి మేట వేస్తున్నది. దాన్ని ఎలా నివారించాలని అర్థంకాని సమయంలో ప్రభుత్వము టెక్నికల్ కమిటీని వేయడం జరిగింది. ఆ టెక్నికల్ కమిటీ సదరన్ వాల్‌ను 60 కి.మీ. లోపలికి పెంచాలని సూచన చేశారు. దానిని పెంచడం కోసం మరి రు.140 లక్షలు ఖర్చు అవుతుందని అంచనాలు వేయడం జరిగింది. తరువాత రష్యా ప్రభుత్వం రు.140 లక్షలు ఖర్చు పెట్టినా కూడా ఈ సాంకేతికపరమైన సమస్యలు తీరుతాయో లేదో అనేది మరల ఒకసారి ఎగ్జామిన్ చేయమని జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మెరైన్ డివిజన్, విశాఖపట్టణం వారిని కోరడం జరిగింది. వారు రిపోర్టు ఇవ్వవలసి ఉంది. ఆ రిపోర్టు వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ అయిన వెంటనే ఈ పనిని చేపడతామని తెలియజేస్తున్నాను.

9.10 ఉ.

శ్రీ టి.ఎన్.ఎల్. నాయకర్ (సంపర):– ఈ భవనపాడు ఫిషింగ్ హార్బర్ విషయం మంత్రివర్యులు సెలవిచ్చారు. అక్కడ డ్రెడ్జింగ్ చేయడములో ఇసుకతో కంప్లీట్‌గా పూడిపోతోంది. 83 నుంచి స్టార్ట్ అయినా, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్, సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ ఇస్తోంది. అందుచేత డబ్బు లేదనే నెపముతో ఆ ఫిషింగ్ హార్బర్ కాని, కాకినాడ ఫిషింగ్ హార్బర్ కాని డిజైన్ చేయడములో పొరపాటు చేస్తున్నారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్ కానీ...

Mr. Speaker:- It is a different issue. You put a separate question.

శ్రీ టి.ఎన్.ఎల్. నాయకర్:– ఇంటర్‌లింక్‌డ్ క్వశ్చన్. ఈ బోర్స్ వేస్తుంటే వేవ్ వచ్చి కొట్టేస్తోంది. అదే విధంగా భావనపాడు ఫిషింగ్ హార్బర్ డిజైన్ చేయడములో చాలా పొరపాటు జరిగింది. కారణం ఏమిటంటే అక్కడ డ్రెడ్జ్ చేసినప్పటికి కెరటాలు వచ్చి పూడ్చేస్తాయి. ఎందుచేత అక్కడ డిజైన్ చేశారు? దానికి ఎంత ఖర్చవుతుంది? ఈ డ్రెడ్జింగ్, త్రవ్వడం ఎంతకాలంలో పూర్తి చేస్తారు అనేది మంత్రివర్యులు సెలవిస్తారా?

శ్రీ పి. రామారావు:– పెద్దలు చెప్పినట్లుగా డిజైన్ ఫాల్ట్ గురించి మనము వ్యాఖ్యానించలేము. అది ఎక్స్‌పర్ట్స్ కమిటీ నిర్ణయించిన డిజైన్. అలాగే దాని వలన కలిగిన ఇబ్బంది మళ్లీ ఎలా సరిచేసుకోవాలనే ఉద్దేశముతోటి మరల ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వారి యొక్క రిపోర్టు కోసం చూస్తున్నాము. ఖర్చు విషయంలో పెద్దలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టేటట్లయితే సెంట్రల్ గవర్నమెంటు సిద్ధముగా ఉందని అంటున్నారు. కాని పెట్టిన రు. 344 లక్షల ఖర్చులో రు. 170 లక్షలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరించింది. మిగిలిన రు. 174 లక్షలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని పెద్దలకు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని అడిగారు. దీని రిపోర్టు వచ్చిన వెంటనే శాంక్షన్ అయిన తరువాత ఒక రెండు సంవత్సరాలలో పని పూర్తి అవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):– మీ ద్వారా నేను మంత్రిగారిని చిన్న ప్రశ్న అడుగుతున్నాను. అయితే ఎర్రన్నాయుడుగారేమో 4 సార్లు ఎమ్.ఎల్.ఏ అయ్యాను, అదే విధంగా ఐదారు సార్లు ప్రశ్న వేసాను అని, మూడు సార్లు గవర్నమెంటు మారిందని అంటున్నారు. ఈ ప్రశ్న మళ్లీ సభలో రాకుండా మంత్రిగారు ఏమైనా జాగ్రత్తపడి హామీ ఇస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. రామారావు:– ఇది ఒక సాంకేతికపరమైన సమస్య. మెయిన్ వర్క్ అంతా కూడా దాదాపుగా పూర్తి అయి ఉంది. సాంకేతికపరమైన సమస్యను టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, సైంటిస్టులు చేయవలసిన వర్క్. కాబట్టి వారి యొక్క నివేదిక కోసం వెయిట్ చేస్తున్నాము. కాబట్టి, ఆ నివేదిక వచ్చిన తరువాత వెంటనే పనులు చేపట్టడం జరుగుతుందని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— శాసన సభ రికార్డులలో చూడండి ఒకసారి. గత అయిదు సంవత్సరాల నుంచి సాంకేతిక నివేదిక అని చెపుతున్నారు. అది ఎన్ని రోజులలో తెప్పించు కుంటారు? ఆల్‌రెడీ కమిటీ వేశాక ఒక నెల రోజులలో తెప్పించవచ్చు. ఎందుకంటే రు. 3.50 కోట్లు ఖర్చుపెట్టి నిరుపయోగంగా పెట్టే బదులు రు. 1.50 కోట్లు ఖర్చు పెట్టి ఆపరేషన్‌లోకి తెస్తే కొన్ని వేల మత్స్యకారుల కుటుంబాలు బ్రతకడానికి అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం వారు ఇవ్వకపోయినా, అది స్టేట్ గవర్నమెంట్ ఎసెట్ కాబట్టి మన స్టేట్ బడ్జెట్‌లో అది పెద్ద మొత్తం డబ్బు కాదు కాబట్టి దానిని పెట్టి, మీరు 30 రోజులలో సాంకేతిక రిపోర్టు తెప్పించి, నిధులు కేటాయించి వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తారా? ఎందుకంటే అక్కడ మత్స్యకారులకు సహనం పోయింది. ఇక్కడ ప్రశ్నలు వేసి వేసి మాకు సహనం పోతోంది. మీరు 30 రోజులలోగా సాంకేతిక రిపోర్టు తెప్పించి ఈ సంవత్సరం బడ్జెట్‌లో, కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోయినా రు. 1.50 కోట్లు పెట్టి పూర్తి చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. రామారావు:— 30 రోజుల లోపల సాంకేతికపరమైన రిపోర్టు అంటే మనము ఖచ్చితంగా చెప్పలేము. The Scientific Team is examining the work. ఆల్‌రెడీ కనస్ట్రక్షన్ అయిన తరువాత ఒక సైంటిఫిక్ ప్రాబ్లమ్ వచ్చింది. We cannot say now, within how much time we can report. తప్పని సరిగా వారు చెప్పినట్లుగా తొందరలోనే జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి నుండి రిపోర్టు తెప్పించి ఈ పనిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇస్తున్నాను.

## పశువైద్యుల పదవుల ఖాళీలు

68—

*286—సర్వశ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్‌కొండ), గాదె వెంకటరెడ్డి (పరుచూర్), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), ఎన్. వరద రాజులరెడ్డి (ప్రొద్దుటూర్) డి.ఎల్.రవీంద్రా రెడ్డి (మైదుకూర్) డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), జె.సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి), బద్దం బల్ రెడ్డి (కార్వాన్):— పశుసంవర్ధక, మత్స్యాగార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇంచుమించు 1400ల పశువైద్యుల, పశువైద్య సహాయకుల పదవులు ప్రస్తుతం ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు ఖాళీలను త్వరితగతిని భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి ప్రకటించారా;

(ఇ) అయినచో, సదరు పదవులను ఎప్పటిలోగా భర్తీ చేయు అవకాశం కలదు?

పశుసంవర్ధక, మత్స్యగార శాఖ మంత్రి (డాక్టర్ పి· రామారావు) (అ) ప్రస్తుతం 148 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల పదవులు, 529 వెటర్నరీ అసిస్టెంట్ల పదవులు ఖాళీగా ఉన్నాయి·

(ఆ) అవునండీ·

(ఇ) (i) త్వరలోనే 27 వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ల పదవుల ఖాళీలను భర్తీచేయడమవుతుంది·

(ii) వెటర్నరీ అసిస్టెంట్ల సిక్షణకోసం అభ్యర్థుల ఏంపికను 1995 జూన్ చివరినాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది· ఒక సంవత్సరం కాలంపాటు సిక్షణ పూర్తి అయిన తరువాత వారు విధులను చేపడతారు·

Sri K.R. Suresh Reddy:- Speaker Sir, all the Hon'ble Members are aware that the Veterinary Institutes today are equally important as Primary Health Centres. The Hon'ble Minister has pointed out that 148 posts of Veterinary Assistant Surgeons are vacant, out of which he has promised to fill up 27 posts. Now, the balance 121 posts of Veterinary Assistant Surgeons would still be vacant. When would the Government fill up these vacancies?

Regarding the second, 529 posts of Veterinary Assistants are vacant. Now, the Hon'ble Minister has said that they have selected some candidates who are proposed to be trained and later admit them for duty. Now, I would like to know whether the selection of candidates for all the posts of 529 has been done? Are there any back-log posts left? Third one sir, is there any proposal pending with the Government to start new Veterinary Institutes? కొత్త వెటర్నరీ ఇనిస్టిట్యూట్స్ స్టార్ట్ చేసే దానికి ప్రపోజల్స్ ఏమైనా మీ దగ్గర ఉన్నాయా? ఉంటే ఎన్ని పెండింగు ఉన్నాయి, అవి ఎప్పటికి స్టార్ట్ చేస్తారు? And finally sir, there have been regular complaints about non-supply of medicines to these Veterinary Institutes.

Mr. Speaker:- The present issue is with regard to filling up of vacancies.

Sri K.R. Suresh Reddy:- Apart from lack of doctors and lack of medicines, sir, when it has been brought to the notice of the Government,....

9.20 శ్రీ పి. రామారావు:- పెద్దలు సురేష్‌రెడ్డిగారు అడిగినట్లు 148 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల పదవులు ఖాళీ ఉన్న మాట వాస్తవమే కాని అందులో 27 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల పదవులు మాత్రమే ఇప్పుడు భర్తీ చేయడం కోసం అవకాశం ఉంది. ఎందుకంటె మిగిలిన 121 పదవులు కూడా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్, ఓవర్ ది ఇయర్స్, మొత్తం కలిపి 121కి చేరుకొని ఉన్నాయి. వాటిని ఫిలప్ చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి బ్యాక్‌లాగ్‌కి ఆ గ్రూపులకు సంబంధించిన డాక్టర్స్ లేరు. ఎస్.టి., ఎస్.సి., డాక్టర్స్ మొత్తం అందరు కూడా సర్వీసెస్‌లో అబ్‌సార్బ్ అయి ఉన్నారు. ఆ గ్రూపులలో డాక్టర్స్ ఎవైలబుల్‌గా లేరు. అందువల్ల వాటిని భర్తీ చేయడం కోసం ఒక సెపరేట్ బ్యాచ్‌ని అడ్మిట్ చేద్దామని చెప్పే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాని కోసం ప్రొవిజన్స్ ఏర్పాటు చేసింది. ఈ వర్క్‌ను ఎ.పి. అగ్రికల్చరల్ యూనివర్శిటీకి అప్పచెప్పారు. వారు కూడా దీనిని ఇంప్లిమెంట్ చేయడం కోసం తీసుకోవలసిన చర్యలు కూడా ప్రారంభించారు. కాని ఎవరో కొంతమంది కోర్టుకి వెళ్లడం వల్ల ఇంటిరమ్ ఆర్డర్ దాని మీద స్టే ఇచ్చారు. ఈ 121 పోస్టులు ఈ విధంగా ఉన్నాయని వారికి తెలుస్తుంది. వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు 529 ఉన్నాయి. వాటికి ఏమయినా బ్యాక్‌లాగ్ ఉన్నాయాఅని అడిగారు. అలాంటిది ఏమీ లేదు. వాటిని డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను. మెడిసిన్స్ గురించి అడిగారు. వాటిని కొనడంకోసం రీసెంట్‌గా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. బహుశా పర్చేజ్ చేస్తూ ఉంటారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, 148 పోస్టులకుగాను 27 పోస్టులకు కష్టం లేదని కాల్‌ఫర్ చేస్తామని అన్నారు. తక్కిన 121 పోస్టులు ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్అని అంటున్నారు. అడ్వర్‌టైజ్‌మెంట్ చేసిన తరువాత వారు రాలేదని పోస్ట్‌పోన్ చేస్తున్నారా లేక అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వకుండా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్అని ఆ పేరుతో ఆపివేశారా? (2) క్రితం సంవత్సరం 200 ఆసుపత్రులు శాంక్షన్ చేసి జి.వో. ఇష్యూ చేయడం జరిగింది. దానిని ఎందుకు సస్పెండ్ చేయవలసి వచ్చింది. హైకోర్ట్‌లో పెండింగ్ ఉందా, లేదా (3) 529 వెటర్నరీ అసిస్టెంట్స్ పోస్ట్స్‌కి ఇంటర్వ్యూకోసం పిలిచారు, ఇంటర్వ్యూ కండక్టు చేశారు, ఫైనల్ స్టేజ్‌లో దానిని ఆపివేశారు. దానికి కల కారణాలు ఏమిటి?

శ్రీ పి. రామారావు:- ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ గురించి చెప్పడం జరిగింది. ఆ వర్గానికి సంబంధించిన డాక్టర్స్ అన్‌ఎంప్లాయిడ్‌గా ఉన్నవారు లేరు. అందరూ సర్వీసులో ఉన్నారు. ఇలాగే సంవత్సరాల నుండి ఉందికాబట్టి కొత్త బ్యాచ్‌గా స్టూడెంట్స్‌ని అడ్మిట్ చేయడం జరిగింది. ప్రయత్నాలు జరుగుతున్నాయని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత మీకు లేరని తెలిసిందా లేకపోతే నోటిఫికేషన్ ఇవ్వకుండానే లేరని తెలిసినదా?

శ్రీ పి. రామారావు:- దిస్ ఈజ్ ఎన్ ఎస్టాబ్లిష్డ్ ఫ్యాక్ట్, లాస్ట్ మెనీ ఇయర్స్ లేరు.

మిస్టర్ స్పీకర్:- నో నో, ఎస్టాబ్లిష్డ్ ఫ్యాక్ట్ ఈజ్ డిఫరెంట్. మీరు నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత అప్లికేషన్స్ ఏమీ రాలేదా, లేకపోతే నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఏమయినా ప్రీకాన్సెప్ట్ ఐడియాసా?

శ్రీ పి. రామారావు:- నోటిఫికేషన్ ఇచ్చిన తరువాతాతనే లేరని తెలిసినది.

(అంతరాయం)

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:- (1) క్రొత్తగా వెటర్నరీ హాస్పిటల్స్ ప్రారంభించడం కొరకు ప్రభుత్వం వద్ద ఏమయినా ప్రపోజల్స్ ఉన్నాయా? (2) ఈ వెటర్నరీ అసిస్టెంట్స్ సెలెక్షన్ గత సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమయిన విషయం వాస్తవమా? గత సంవత్సరం వెటర్నరీ అసిస్టెంట్స్ సెలెక్షన్ జరుపుతూ ఆపివేయడానికి కారణాలు ఏమిటి? ఈ వెటర్నరీ సర్జన్స్ సెలెక్షన్ విషయంలో 27 వేకెన్సీస్ ఉన్నాయని మంత్రిగారు అన్నారు. మిగిలిన వేకెన్సీస్ నోటిఫై చేసిన తరువాత ఎస్.సి., ఎస్.టి వారు లేక అవి ఆగిపోయాయా? అలా అయితే ప్రత్యేకంగా వారికి ఏమయినా కోర్సులు ప్రారంభించి వారిని రిక్రూట్ చేస్తారా?

శ్రీ పి. రామారావు:- గౌరవసభ్యులు అడిగినట్లు గత సంవత్సరంలో జూన్, జూలై నెలల్లో వెటర్నరీ అసిస్టెంట్స్ పోస్టులు భర్తీ చేయడం కోసం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. కానీ కొన్ని ఇబ్బందులు వచ్చిన కారణంగా గత ప్రభుత్వం ఆ ఇంటర్వ్యూలను క్యాన్సిల్ చేయడం జరిగింది. మరల సెప్టెంబర్ నెలలో కండక్ట్ చేయడం కోసం ప్రయత్నించారు. అంతలోనే ఎన్నికలు రావడంవల్ల వాటిని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. తరువాత కొత్త హాస్పిటల్స్ గురించి అడిగారు. వాటి గురించి ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. ఎస్.టి., ఎస్.సి. బ్యాక్‌లాగ్స్ గురించి తెలియజేసాను. కొత్త బ్యాచ్ గురించి గౌరవసభ్యులు అడిగారు. దాని మీద ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. 121 మంది విద్యార్థులను కొత్తగా అడ్మిట్ చేయడం జరిగింది. దీని కోసం ఏ.పి. అగ్రికల్చర్ యూనివర్సిటీకి కావలసిన ఫండ్స్ అందచేయడం జరిగింది. వారు ఈ ప్రాసెస్‌ని ఇనీషియేట్ చేశారు. అయినప్పటికీ కోర్ట్‌లో కేసు ఉండడంవల్ల పెండింగ్‌లో ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- నా నియోజక వర్గం కూడా హైదరాబాదులోనే ఉంది. ఇప్పుడే మంత్రిగారు మెడిసన్స్ గురించి చెప్పారు. బహుశా ఇప్పుడు పర్చేజ్ చేస్తూ ఉంటారని చెప్పడం జరిగింది. హాస్పిటల్స్‌లో మూగజీవులకు సరయిన ట్రీట్‌మెంట్ జరగడంలేదు. నిన్ననే ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పడం జరిగింది. వారు అన్నీ భర్తీ చేస్తామని చెప్పారు. ఈ రోజు మంత్రిగారు ఈ విధంగా చెబుతున్నారు. వెటర్నరీ హాస్పిటల్స్‌లో సరయిన సదుపాయాలు లేవు. అక్కడ పక్షులను కట్ చేస్తారు, తరువాత దాని ఈకలు, ఆ వేస్ట్ అంతా కూడా ఆ ప్రెమిసెస్‌లోనే వేయడం వల్ల వాతావరణం కలుషితమవుతుంది. సరయిన పద్ధతి ఏమీ లేదా?

మిస్టర్ స్పీకర్:– దీని కోసం సపరేట్‌గా ప్రశ్న అడగండి లేకపోతే వేకెన్సీస్‌కి సంబంధించింది ఏమయినా అడగండి·

శ్రీమతి ఈ· సీతారామమ్మ (కూచినపూడి):– వెటర్నరీ హాస్పిటల్స్ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా హాస్పిటల్స్‌లో డాక్టర్స్ లేరు· అన్ని నియోజకవర్గాలలో బిల్డింగ్స్ కట్టుకొని కూర్చున్నాము డాక్టర్స్‌ని లేరు ఇప్పుడేమో బ్యాక్‌లాగ్ గురించి చెప్పారు· ఈ విధంగా అయితే డాక్టర్స్‌ని ఎప్పుడు వేస్తారు వారికోర్స్‌హాప్పండు అవుతుంది· అక్కడ అంతవరకూ వైద్య సదుపాయాలు లేకుండానే ఉండాలా?

శ్రీ పి· రామారావు:– అధ్యక్షా, పెద్దలు బ్యాక్‌లాగ్ గురించి అడగడం జరిగింది· ఈ కొత్త బ్యాచ్‌ని అడ్మిట్ చేయడం, వారు కోర్స్ కంప్లీట్ చేయడం తరువాత సర్వీస్‌లోకి రావడం ఇదంతా ఎప్పుడు అని అడుగుతున్నారు ఈ 121 మందికిగాను సూపర్ న్యూమరరీ పోస్ట్స్ క్రియేట్ చేయాలని ప్రభుత్వ దృష్టిలో ఉంది· ఆ ప్రతిపాదనను సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి తెలియజేయడం జరిగింది· వారు వ్యూస్ ఎక్స్‌ప్రెస్ చేసిన తరువాత దాని మీద ఒక నిర్ణయం తీసుకొని ఈ ఖాళీలను అవకాశాలను బట్టి సూపర్ న్యూమరరీ పోస్ట్స్ క్రియేట్‌చేసి భర్తీ చేస్తామని తమద్వారా వారికి తెలియజేస్తున్నాను·

9·30' శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– 148 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 529 వెటర్నరీ ఉ· అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు· 27 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులు త్వరలో ఫిలప్ చేస్తామన్నారు· మిగతా 121 పోస్టులు ఎస్·సి·, ఎస్·టి లవి బ్యాక్‌లాగ్ ఉందన్నారు· ఈ 121 పోస్టులు భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందా? నిరుద్యోగ సమస్య రోజు రోజుకూ పెరుగుతోంది· ఈ శాఖ అగ్రికల్చర్ యూనివర్సిటీ క్రింద ఉంటుంది· అక్కడ విద్యార్థులు అన్ని సీట్లకూ ప్రతి సంవత్సరమూ అప్లయ్ చేస్తారు· ఖాళీలుండవు· ఈ విషయం వాస్తవమేనా? నిరుద్యోగులు చాలా మంది ఉన్నారు· ఎంతో మంది డాక్టర్స్ అయి వస్తున్నారు· వారికి ఎందుకు అవకాశం ఇవ్వరు? వెటర్నరీ అసిస్టెంట్స్ ట్రయినింగ్ జూన్, 95 చివరిలోగా పూర్తి చేసి ఎంపిక చేస్తాము అన్నారు· డాక్టర్లు పాసయిన వారు ఉన్నారు కదా, ఎందుకు వారిని తీసుకోరు? గత ప్రభుత్వం ఎలక్షన్స్ వచ్చినందు వల్ల చెయ్యలేదన్నారు· ఇప్పుడయినా చేస్తారా?

శ్రీ పి· రామారావు:– ముందే చెప్పాను· ఎస్·సి·, ఎస్·టి బ్యాక్‌లాగ్ పూర్తి చెయ్యడం విషయం చెప్పాను· 121 మంది విద్యార్థులను ప్రత్యేకించి ఎస్·సి·, ఎస్·టి లను ఎంపిక చేసి ట్రయినింగ్‌కు ప్రపోజ్ చేశాము· ఈ విషయం యూనివర్సిటీకి చెప్పాము· చర్యలు తీసుకోవడం జరుగుతుంది· ఎస్·సి·, ఎస్·టిలను దృష్టిలో పెట్టుకుని గవర్నమెంట్ ఏం చేసిందో ఆల్‌రెడీ చెప్పాను· నిరుద్యోగ డాక్టర్లున్నారు, ఎందుకు ఫిలప్ చెయ్యలేదు అన్నారు· నిరుద్యోగ డాక్టర్స్ సంఖ్య చాలా తక్కువగా ఉంది· అన్‌ఎంప్లాయిమెంట్ పెద్దగా లేదు·

శ్రీ పి.నాగేశ్వర రావు:– అధ్యక్షా, ఎలక్షన్స్ ఎప్పుడూ మన దేశంలో వస్తూనే ఉంటాయి. ఎప్పుడు వస్తాయో మనకే తెలియదు. ఎలక్షన్స్‌కి ఇటువంటి క్వశ్చన్ ముడి పెట్టే విధంగా ఆన్సర్ చెయ్యడము బాధాకరం. స్పష్టమైన ప్రణాళిక గత ప్రభుత్వానికి కానీ ఈ ప్రభుత్వానికి కానీ లేకపోతే ఇట్లాగే ఉంటుంది. క్రొత్త హాస్పటల్స్ 200 తెరుస్తామని గతంలో జి.వో ఇచ్చారు. ఉన్న వాటిలోనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్, అసిస్టెంట్స్ లేరు. ఇప్పుడు రిక్రూట్‌మెంట్ అంటున్నారు. గవర్నమెంట్ కంటిన్యుయెస్ ప్రాసెస్. ఇన్ని ఖాళీలుంటే ఎందుకు సెలెక్షన్ చెయ్యలేదు? ఇందుకు బాధ్యులెవరు? రెస్పాన్సిబిలిటీని ఫిక్స్ చేసి, బాధ్యులను పనిష్ చేస్తారా? లైవ్‌స్టాక్, డెయిరీ దీని మీద ఆధారపడి ఉన్నాయి. ఈ రకమైన రిప్లయ్ రావడం పట్ల సిగ్గుపడుతున్నాను. ఇంత కాలం ఈ పోస్టులు ఖాళీగా ఉండడానికి బాధ్యులెవరు? ఒక్కసారిగా ఇన్ని పోస్టులు రావు కదా? వారిపై చర్య తీసుకుంటారా? ఇటువంటి పొరపాట్లు జరగకుండా చర్య తీసుకుంటారా?

శ్రీ పి.రామారావు:– వారు అడిగినట్లు రాష్ట్రప్రభుత్వం సెలెక్షన్ చెయ్యడం కోసం నిర్ణయం తీసుకుని సెలెక్షన్ చేసినది. అవకతవకలు వచ్చాయని ఆరోపణ వచ్చినందువల్ల క్యాన్సిల్ చేశారు. రెండవ సారి వారు ప్రయత్నం చేసే లోగా ఎలక్షన్స్ నోటిఫికేషన్ వచ్చింది. ఎలక్షన్ కమీషనర్ నుంచి ఆదేశాలు వచ్చినందు వల్ల సెలెక్షన్ ప్రాసెస్ ఆపారు. త్వరలో ఈ ఖాళీలను భర్తీ చేస్తాము అని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం.69 (నెం.412) గౌరవ సభ్యుని కోరిక మేరకు వాయిదా చేస్తున్నారు.

### సర్వీసు లైను చార్జీల పెంపు

70–

*206– సర్వశ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) కె. సుబ్బరాజు, (విజయవాడ–వెస్టు) కె.రామకృష్ణ (అనంతపూర్) ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) కొత్త విద్యుత్ కనెక్షన్లకు సర్వీసు లైను చార్జీలను పెంచుతూ 1994 డిసెంబరులో రాష్ట్ర విద్యుత్ మండలి ఉత్తర్వులను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) లో టెన్షను, హై టెన్షను సర్వీసు లైను చార్జీలు, డెవలప్‌మెంటు చార్జీలు సదరు పెంపుదలవల్ల ఎక్కువైన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) చార్జీలు పెద్దమొత్తంలో పెరిగినందువల్ల, ఈ విషయాన్ని ప్రభుత్వం పునః పరిశీలిస్తుందా?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు)

(అ) (ఆ) అవునండీ.

(ఇ) విద్యుత్ ఉత్పాదకాల వ్యయం అత్యధికంగా వున్న విషయాన్ని దృష్టిలో వుంచుకొని చూచినపుడు ఈ చార్జీలలో పెరుగుదల సహేతుకంగానే వుంది. కాబట్టి ఈ విషయాన్ని తిరిగి పరిశీలించవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నది.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, మంత్రిగారు సమర్థిస్తూ మాట్లాడారు. ఒక హెచ్.పికి రు.50 కడితే సరిపోతుందని, త్వరలో డైరెక్షన్ చెయ్యబోతున్నారు. జనరేషన్‌కి ఎంత ఖర్చు అవుతుంది, ఒక మెగావాట్‌కి ఎంత ఖర్చు చేస్తున్నారు? పెంచిన ఛార్జెస్‌తో పోలిస్తే అది న్యాయసమ్మతమా? వివరాలు చెబుతారా? లో టెన్షన్ లైన్స్‌కి, హైటెన్షన్ లైన్స్‌కి కనెక్షన్స్ విషయం గతంలో ఎట్లా ఉంది? ఇప్పుడెంత పెంచారు?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, పెంచిన ధరలన్నీ న్యాయసమ్మతమే. ఎందుకంటే ఈ రోజు అల్యూమినం రేటు బాగా పెరిగింది. ఈ పెరుగుదల ప్రతి సంవత్సరమూ ఉంది. సెప్టెంబరు 1993లో పెంచారు. 14–12–94 మళ్లీ పెంచారు. ఈ రెండూ కంపేర్ చేస్తే సెప్టెంబరు 93లో రు. 47,600 ఉంటే రు. 63,000 అయింది. అల్యూమినం అమాల్గం రు.53 వేలు ఉంటే రు.73 వేలకు పెరిగింది. సర్వీస్ లైన్ ఛార్జెస్, డెవలప్‌మెంట్ ఛార్జెస్ పెంచుతూ వచ్చారు. సర్వీస్ లైన్ ఛార్జి మొదటి వంద అడుగులకు బోర్డు ఫ్రీగా ఎగ్జెంప్షన్ ఇస్తే, అంతకు మించితే యాక్చ్యువల్ కాస్ట్ కలెక్ట్ చేస్తారు. డెవలప్‌మెంట్ ఛార్జెస్ సబ్ స్టేషన్ నుంచీ నోట్ ప్రకారం వసూలు చేస్తారు. కాస్ట్ పెరగడం వల్ల పెంచుతున్నారు. వివరాలు డిఫరెంట్ క్యాటగిరీస్‌కు డిఫరెంట్‌గా రేట్స్ ఉన్నాయి. అవన్నీ కావాలంటే గౌరవ సభ్యునికి అందచేస్తాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– గం. 9.30 తరువాత ఒకటే సప్లిమెంటరీ. కూర్చోండి.

## కంట్రాక్టు కార్మికులు

71–

*109– శ్రీ జి. విజయ రామారావు (గజ్వేల్):– కార్మిక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో వివిధ ప్రభుత్వరంగ పరిశ్రమలలో మరియు ఇతర ప్రభుత్వ సంస్థలలో ప్రస్తుతం పని చేయుచున్న కంట్రాక్టు కార్మికులు సంఖ్య ఎంత;

(ఆ) చట్ట ప్రకారం వారిని నియమించుటకు నియామకదారులు లైసెన్సును పొందినారా;

(ఇ) క్రమబద్ధ కార్మికులకు కంట్రాక్టు కార్మికులకు మధ్య ఏదైనా అసమానత ఉన్నదా; ఉన్నచో, దాని వివరములేవి?

(సి) రెగ్యులరు కార్మికులు, కాంట్రాక్టు కార్మికులకు మధ్య ఏదైన వ్యత్యాసం ఉందా అయితే, ఆ వివరాలు ఏమిటి;

కార్మిక శాఖ మంత్రి (శ్రీ పరిటాల రవీంద్ర)

(అ) 24,300 మంది.

(ఆ) అవునండీ.

(ఇ) కాంట్రాక్టు కార్మికులను ఎక్కువగా పరిమితమైన కాలానికి, నిర్దిష్టమైన పనులపైన నైపుణ్యం అవసరం లేని పనులలో నియోగించడం జరుగుతుంది. అయితే, రెగ్యులరు కార్మికులను నిరంతరంగా వుండే ప్రోసెస్ కార్యకలాపాలలో నియోగించడమవుతుంది. ఈ కారణంగా రెగ్యులరు కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు మధ్యన వ్యత్యాసమున్నది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- 24,300 మంది కాంట్రాక్ట్ లేబర్ ఉన్నారు. వీరి పరిస్థితి దయనీయంగా ఉంది. సమయం చాలదు. కార్మిక మంత్రిగారు ప్రశ్న వాయిదా వెయ్యాలి. వివరంగా మాట్లాడవలసిన విషయం ఇది.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- ప్రశ్న వాయిదా వెయ్యండి.

మిస్టర్‌స్పీకర్:- మంత్రిగారూ చెప్పండి.

శ్రీ పరిటాల రవీంద్ర:- ప్రశ్నకు సమాధానం చెప్పాను. గౌరవ సభ్యులు కావాలంటే మళ్ళీ ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- ప్రశ్నవాయిదా వేయండి.

శ్రీ బి. వెంకటేశ్వరా రవు:- ఇది చాలా ముఖ్యమైన సమస్య

శ్రీ పి.నాగేశ్వరరావు:- మంత్రిగారు రెడీగా ఉన్నా, సమయం ఇవ్వడానికి లేదు. మేమూ అడగడానికి సిద్ధమే. కానీ టైం లేదు కనుక వాయిదా వెయ్యండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- పోస్ట్‌పోన్డ్

## తుఫాను సహాయక కేంద్రములు

72-

*317- సర్వశ్రీ జక్కా వెంకయ్య(అల్లూరు) టి· చెంచయ్య (సంతనూతలపాడు) ఎన్·రామమోహన్‌రావు (మంగళగిరి) పి·రామయ్య (నిడుమోద) బి·వెంకటేశ్వరరావు, (మధిర) శ్రీమతి పి· భారతి (సత్తెనపల్లి) ఆర్థిక మరియు రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కోస్తా జిల్లాలలో తుఫానుకు గురి అయిన ప్రాంతాలలో నిర్మించిన అనేక తుఫాను సహాయక షెల్టర్లు అధ్వాన్న పరిస్థితిలోనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వాటిని పునరుద్ధరించుటకు ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి?

రెవిన్యూ ఆర్థిక శాఖమంత్రి (శ్రీ ఎన్·చంద్రబాబు నాయుడు)

(అ) అవునండీ కోస్తా జిల్లాలలో ఉన్న మొత్తం 832 తుఫాను సహాయక శిబిరాలకు గాను 504 శిబిరాలు పతనావస్థలో ఉన్నాయి·

9·40 ఉ· (ఆ) అత్యంత ప్రాధాన్యతా ప్రాతిపదికప్కై తుఫాను శిబిరాల మరమ్మత్తు పనులను చేపట్టవలసిందిగా పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండింగు ఇంజనీర్లందరినీ ఆదేశంచడం జరిగింది· పంచాయతీరాజ్ శాఖ, మొత్తం 504 శిబిరాలకు గాను, 284 శిబిరాలకు మరమ్మత్తు చేసింది మిగిలిన 202 శిబిరాలకు మరమ్మత్తు పనులను చేస్తున్నది· అదే విధంగా నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఈ శిబిరాలు శ్రీకాకుళంలో 97, విజయనగరంలో 25, విశాఖపట్నంలో 96 తూర్పుగోదవరి లో 120, పశ్చిమ గోదావరిలో 34, కృష్ణా లో 156 గుంటూరులో 93, ప్రకాశంలో 74, నెల్లూరులో 137 ఉన్నాయి· ఇందులో 13 మాత్రం కనస్ట్రక్షన్‌లో ఉన్నాయి· తతిమ్మవి కంప్లీట్ అయ్యాయి· కొన్ని శిబిరాలు దెబ్బ తింటున్నాయి· ఏది ఏమయినప్పటికి కూడా ప్రతి సంవత్సరం రు·60 లక్షలు ఖర్చు పెట్టి ఈ శిబిరాలను రిపేర్ చేయడం జరుగుతోంది· నేను గౌరవ సభ్యులందరిని వారి వారి నియోజక వర్గాలలో ఎక్కడ ఉన్నాయో అవన్ని ఆలోచించి వీలయితే ఈ శిబిరాలను యూసేజ్‌లో పెట్టాలని· కోరుతున్నాను· యాజ్ ఆన్ టూడే రిపేర్ చేస్తున్నాము కాని యూసేజ్ లేకపోవడం వల్ల ఫలితాలు సరిగా లేవు· మేము కలక్టర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము· ఎం·ఎల్‌ఏలు ఇంటరెస్టు తీసుకుని స్కూల్సుకి గాని, ప్రైమరీ హెల్త్ సెంటర్లకు గాని, ఇతర ప్రజాహిత కార్యక్రమాలకు గాని వీటిని ఉపయోగించుకోవాలని కోరుతున్నాను·

శ్రీ జకాక్క వెంకయ్య:- 832 తుఫాను షెల్టర్లకు గాను 504 రిపేర్ చేశారు. కొన్ని పతనావస్థలో ఉన్నాయి. 832 షెల్టర్లు కట్టడానికి ఎంత డబ్బు ఖర్చయింది? 504 షెల్టర్ల రిపేర్స్‌కు ఎంత ఖర్చయింది? ఈ షెల్టర్స్ ఎవరి స్వాధీనంలో ఉన్నాయి? మా జిల్లాలో ఉండే తుఫాను షెల్టర్లు ఎక్కువ భాగం పడిపోయేట్లు ఉన్నాయి. తుఫాను వచ్చినప్పుడు దానిలోకి పోయి జనం ఉండడానికి భయపడు తున్నారు. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి తుఫాను సహాయక కేంద్రాలను నిర్మించినా దాదాపు నిష్ప్రయోజనం అయ్యే పరిస్థితి ఉంది. ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రశ్న. తుఫాను వచ్చినప్పుడు వేలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకునే దానికి సంబంధించినది కనుక దీని మీద హౌస్ కమిటీ వేయడం మంచిదని ప్రతిపాదిస్తున్నాను. హౌసు కమిటీ వేసినట్లయితే మొత్తం పరిస్థితి అర్థం అవుతుంది. కోట్ల రూపాయలు వృథా అయ్యాయి. దీనికి బాధ్యులు ఎవరు? మొత్తం పరిశీలించడం మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మెయిన్‌గా మనం బిల్డింగ్స్ ఉపయోగించక పోవడం వల్లనే ఇవన్నీ కూడా దెబ్బ తింటున్నాయి. ప్రతి సంవత్సరం రు. 60 లక్షలు ఖర్చు పెట్టి రిపేర్ చేశాము. మీరు చెప్పిన ప్రకారం 504 లో 284 రిపేర్స్ అయ్యాయి. మిగతా 202 రిపేర్ చేయవలసిన అవసరం ఉంది. అవి కూడా అవసరం అయితే నెక్స్టు ఇయర్ రిపేర్ చేస్తాము. అయితే ఇవి మనం ఉపయోగించుకోలేకపోతున్నాము. యాజ్ ఆన్ టుడే పంచాయతీరాజ్ స్వాధీనంలో ఉన్నాయి. ఇంతకు ముందు ఆర్ అండ్ బి స్వాధీనంలో ఉండేవి. దీనిని పంచాయతీ రాజ్‌కు స్వాధీనం చేయడం జరిగింది. నేను గౌరవ సభులకు విజ్ఞప్తి చేసేది ఇవన్నీ కూడా కలక్టర్లకు స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తాము రిపేర్స్ చేయడంలో. ఎప్పుడో తుఫాను వచ్చినప్పుడు ఓపెన్ చేస్తే ఏ బిల్డింగు ఉండదు. ఎంత మెయిన్‌టెయిన్ చేసినా వృథా అవుతాయి. పబ్లిక్ పర్పసెస్‌కి, స్కూల్సుకి, ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, కమ్యూనిటీ హాల్స్‌కు ఉపయోగించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా బిల్డింగ్సు ఉపయోగించుకోకపోతే ఎప్పుడూ కూడా దెబ్బ తింటాయి. గవర్నమెంటు నుంచి డైరెక్షన్స్ ఇస్తాము. మీ మీ నియోజక వర్గాలలో మీ కలక్టర్ దృష్టికి తీసుకురండి. అవన్నీ కూడా మనం ఉపయోగించుకుందాము.

**ఆర్.టి.సి. అదనపు బస్సులను ప్రవేశపెట్టుట**

73-

*336- సర్వశ్రీ డి.ఎస్.రెడ్యనాయక్, (డోర్నకల్) బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని వివిధ రూట్లలో బస్ సర్వీసు ఫ్రీక్వెన్సీని మెరుగుపరచడానికిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రెండు వేల అదనపు బస్సులను ప్రవేశ పెట్టేందుకు యోచిస్తున్న విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, ఏ కంపెనీ నుండి బస్సులను కొనుగోలు చేస్తున్నారు; దానికి సుమారుగా ఎంత ఖర్చవుతుంది?

రవాణా శాఖ మంత్రి శ్రీ పి. చంద్రశేఖర్:–(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 1995–96 సంవత్సరంలో 2118 బస్సులను ప్రవేశ పెట్టాలనే ప్రణాళికను తయారు చేసింది. వీటిలో నుండి, 1700 బస్సులను పాతబడిపోయిన బస్సులకు బదులుగా ప్రవేశపెట్టాలని, మిగిలిన 418 బస్సులను, ప్రస్తుతమున్న రూట్లలోనూ, క్రొత్త రూట్లలోనూ రవాణా సదుపాయాలను పెంచడం కోసం ప్రవేశపెట్టాలని సంకల్పించడ మయింది.

(ఆ) ఈ బస్సుల కోసం ఛాసిస్‌లను, జంషెడ్‌పూర్ లోని మెసర్స్ 'టెల్కో' మద్రాసులోని మెసర్స్ అశోక లేలాండ్ నుండి కొనుగోలు చేయాలని సంకల్పించడ మయింది. మియాపూరులో ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్ బాడీ వర్క్ షాపు, హైదరాబాదులోని మెసర్స్ ఆల్విన్ ఆటో లిమిటెడు స్థానికంగా ఉన్న చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లు, రాష్ట్రం వెలుపలవున్న కొన్ని ఫర్మ్‌లు తమతమ ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి, బాడీ ఫ్యాబ్రికేషన్‌ను చేపడతాయి. ఈ 2118 బస్సులను సుమారు విలువ రూ.16,550.31 లక్షలు

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:– అధ్యక్షా, 1995–96 సంవత్సరంలో ప్రభుత్వం వారు 211 బస్సులను కొన్నామని చెప్పారు. అయితే బస్సులను టెల్కో సంస్థ నుంచి అదే విధంగా లేలాండ్ నుండి కొనడానికి నిర్ణయం తీసుకున్నారు. ఒక్కొక్క సంస్థ నుంచి ఎన్ని బస్సులను కొంటున్నారు? వారు కోట్ చేసిన రేటు ఉందా? ఈ సంస్థలనుంచే కొనడానికి నిర్ణయం తీసుకోవడానికి కారణం ఏమిటి? టెండర్ల పద్ధతా లేక ఏ పద్ధతిని కొంటున్నారు; ఏ నిర్ణయం తీసుకున్నారు? 2118 బస్సులను జిల్లాల వారిగా ఎన్ని బస్సులను కేటాయిస్తున్నారు.

శ్రీ పి.చంద్రశేఖర్:– అధ్యక్షా, ఇవి రిప్యూటెడ్ కంపెనీస్. మన దేశంలో టెల్కో, లేల్యాండ్ వాళ్లే ముఖ్యంగా తయారు చేస్తున్నారు. వారి ద్వారా తీసుకోవడం జరుగుతోంది. టెండర్లు పిలిచి దాని ప్రకారం రేటు తీసుకుంటాము. బస్ కు రు.4 లక్షల పై చిలుకు అవుతాయి. టాటా వారిది రూ. 4 లక్షల 66 వేలు లేల్యాండ్ వారిది రూ. 4 లక్షల 67 వేల వరకూ అవుతుంది. అయితే వీటిని బాడీ చేసుకోవడానికి రకరకాలుగా ఉన్నాయి. ఆర్డినరీ, బస్, ఎక్స్‌ప్రెస్, సూపర్ డీలక్స్ కాని మెట్రో లైనర్స్ కాని రకరకాలుగా అవుతుంది. దాదాపు రు.7 నుంచి 10 లక్షల వరకూ అవుతాయి. ఆయా జిల్లాల డిమాండును బట్టి ఆర్డినరీ బస్సులు కాని ఇతర బస్సులను కాని అవసరం మేరకు ఇవ్వడం జరుగుతుంది. రిప్లేస్‌మెంట్‌లో కాని అవసరాన్ని బట్టి కాని ఉంటుంది.

## ఐ·టి·డి·ఎ· ప్రాంతాలలో వేసిన రోడ్లు

74–

*153–(టి)–సర్వశ్రీ ఎస్·వెంకటేశ్వర రావు, (ఎల్లవరం) జె·వెంకట అప్పారావు (జగ్గంపేట) కె·వెంకట రామకృష్ణ (బూరుగుపూడి), గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థకు చెందిన గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం వారు 1993–94, 1994–95 సంవత్సరాలలో ఎంత పొడవుగల రోడ్లను వేశారు;

(ఆ) కొన్ని జిల్లాలలోని గిరిజన ప్రాంతాలలో రోడ్లను ఎమ్·బుక్ ప్రకారం వేయని విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరు రోడ్లను వేయడంలో జరిగిన అవకతవకలకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్యలేవి?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి· నగేష్):– (అ) తొమ్మిది ఐ·టి·డి·ఎ· ప్రాంతాలన్నింటిలోను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ డివిజన్లు 1993–94 సంవత్సరంలో 265·12 కి·మీ·ల రోడ్లు, 1994–95 లో అంటే ఫిబ్రవరి 1995 ఆఖరు నాటికి 789·82 కి·మీ·ల రోడ్లు వేయడం జరిగింది·

(ఆ) లేదండీ·

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ ఎ·గోవిందనాయక్ (ఖానాపూర్)·– సర్· రోడ్ల విషయంలో ఏ రోడ్డు వేయకుండానే ఎమ్ బుక్ ప్రకారం రోడ్లు వేసినట్లు చూపించి డబ్బు తీసుకుంటున్నారు దాని గురించి ఈ ప్రశ్న వేయడం జరిగింది· ఐ·టి·డి·ఎ పరిధిలో ఏ వర్క్ అయినా విలేజ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ద్వారా చేయవలసి ఉంది· కాంగ్రెసు హయాములో బినామీ కంట్రాక్టర్ల ద్వారా పనులు చేస్తున్నారు కాబట్టి వాటి పైన ఏమయినా చర్య తీసుకున్నారా?

శ్రీ జి·నగేష్:–ఫార్మేషన్ ఆఫ్ రోడ్స్ మెటలింగ్ గాని బెడింగ్ కాని రికార్డుల ప్రకారం చేయడం లేదని సభ్యులు చెబుతున్నారు· ఇది వాస్తవం కాదు· అయినా అలాంటివి స్పెసిఫిక్‌గా వివరాలు ఉండి తెలియజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము· అంతే కాకుండా జీ·ఓ·ఎమ్·ఎస్·నెం·30, సోషల్ వెల్ఫేర్ తేది 17·2·94 ప్రకారం గిరిజన ప్రాంతాలలో అన్ని వర్క్స్ కూడా గిరిజనులకు కేటాయించడం జరిగింది· గిరిజన ప్రాంతాలలో ఇతరులకు ఇచ్చే ప్రశక్తి లేదు· అలాంటింది ఉంటే వారు తెలియజేస్తే తప్పక చర్య తీసుకుంటాము·

శ్రీ కె.బొజ్జి(భద్రాచలం):- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- నో, ఓన్లీ వన్ సప్లమెంటరీ. Only one Member from one party is allowed to mention in the Zero Hour Please.

## సభాకార్యక్రమము

శ్రీ ఎన్.చంద్రమోహనరెడ్డి(సర్వేపల్లి):- అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో డిసెంబర్‌లో మైనర్ అండ్ మీడియం డ్రైన్స్‌కు టెండర్లు పిలిచారు. జనవరి నెలలో జరిగిన ఐ.డి.బి మీటింగులో ఈ డ్రైన్స్ జరిగిన ప్రాంతంలో సెకండ్ క్రాప్ ఇవ్వలేమని ఇరిగేషన్ ఎస్.ఐ గారు చెప్పారు. రైతాంగం, శాసన సభ్యుడిగా నేను ఒప్పుకోవడం జరిగింది. ఈ రోజు ఫండ్స్ లేవు, టెండర్లు పిలిచినా కూడా పనులు చేపట్టరని అధికారులు చెప్పడం జరిగింది. ఈ పరిస్థితుల్లో ఎరస్‌వెల్ నెల్లూరు తాలూకాకు రెండవ పంట ఇవ్వకుండా, టెండర్లు పిలిచినా పనులకు ఇవ్వకపోతే, నిధులు విడుదల చేయకపోతే రైతులు ఇబ్బంది పడతారు. రెండవ పంటకు నీళ్ళు వచ్చే అవకాశం పోగొట్టారు. కోవూరు తాలుకాకు 58 వేల ఎకరాలకు ఇచ్చి నెల్లూరు తాలూకాకు 7 వేల ఎకరాలకు ఇవ్వడం జరిగింది. కాబట్టి టెండర్లు పిలిచిన పనులకు నిధులు విడుదల చేయాలని లేకపోతే రెండవ పంటకు నెల్లూరు తాలూకాలో నీరు విడుదల చేయాలని మీ ద్వారా ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

Sri K.R. Suresh Reddy:- This subject relates to the Home Minister. One Byndla Gangaram of Peeleru Village of Kammarpally Mandal was kidnapped. On the same day his wife complained to me that her husband is missing. We informed the local police the very moment. The only answer which the local police gave us was that the man was in some intoxicated condition and once he recovers, he will come back. On 7th March, the body was found in a local well. When we insisted the local police to conduct an enquiry into this, we were never called for. Only one side people were taken into custody and third degree methods were used. The other side people were let lose. In Kammarpally mandal, there is lot of criminalisation of politics today. ఇప్పుడు ఈ ఇష్యూలో బైండ్ల గంగారాం భార్యకు ఈ రోజు న్యాయం కావాలని కోరుతున్నది. అమెకు లోకల్ పోలీసు వాళ్ళ మీద విశ్వాసం లేదు. మినిష్టర్ గారు ఎప్పుడు కూడా హౌస్‌లో ఎస్యూరెన్స్ ఇస్తున్నారు కాబట్టి న్యాయం చేస్తామని చెప్పాలి. సి.బి.సి.ఐ.డి.తో విచారణ చేయించి ఫ్యాక్టును బయటకు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా బైండ్ల గంగారాం భార్యకు ప్రభుత్వం తరపు నుంచి సరిపోయేంత న్యాయం ఇప్పించాలని కోరుతున్నాను

9.50 ఉ.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారు మాట్లాడండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- స్పీకర్ సర్ ఈ ఇష్యూలో మంత్రిగారి రియాక్షన్ ఏమిటి? గౌరవనీయ మంత్రిగారు ఎస్యూరెన్స్ ఇవ్వాలి.

Mr. Speaker:- It is left to him. Don't demand.

Sri K.R. Suresh Reddy:- On previous occasions, he has given assurance.

Mr. Speaker:- It is left to him. This is Zero Hour and we cannot demand the Minister.

Sri K.R. Suresh Reddy:- Sir, let him reply.

Mr. Speaker:- I am not allowing you. You cannot demand a reply from the Minister in Zero Hour. You can only mention. Please resume your seat.

Is this matter concerns this House?

Sri P. Nageshwar Rao:- We are very much concerned. ఆయన స్టేట్‌మెంట్ యొక్క ఎఫెక్ట్ హైదాబాద్‌లో పడితే ఇక్కడ చంపుకోవడం ఇదంతా జరుగుతుంది. ఇక్కడ మత సామరస్యం డిస్టర్బ్ అయ్యే పరిస్థితి వున్నది. అందుకని కన్‌స్టిట్యూషన్‌ను వయలెట్ చేస్తే అక్కడ ఎవ్వరు స్టేట్‌మెంట్ ఇచ్చిన చట్టం ప్రకారంగా చర్య తీసుకోమని ఈ అసెంబ్లీలో రెజల్యూషన్‌ను పాస్ చేసి సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించాలి. యునానిమస్‌గా మా ఫ్రెండ్ విద్యాసాగరరావుగారు కూడా రియాక్ట్ అవుతున్నారు. ఎందుకంటే This is very very important.

Mr. Speaker:- You have raised the point.

Sri Ch. Vidyasagar Rao (Metpalli):- Sir, one minute.

(Interruptions)

Mr. Speaker:- I request all of you to resume your seats. I will come to you later. Now I am allowing only Mr. Bojji.

శ్రీ పి.నాగేశ్వరరావు:- ఈస్టేట్‌మెంట్‌ను ఎలౌవ్ చేస్తే మేము ఇక్కడ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి ఎవ్వరి ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్ వాళ్ళు ఇస్తే దాని వలన ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని ఈ ప్రభుత్వానికి వార్నింగ్ ఇస్తున్నాను. ఇది భారత ప్రభుత్వానికి తెలియజేసి వాళ్ళ మీద చర్యలు తీసుకోవాలి. మా ఫ్రెండ్ రియాక్ట్ అవుతున్నాడు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా......

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మా ఆందోళనను అర్థం చేసుకోండి. నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ఆ ప్రకటన చాలా ఘోరంగా వున్నది. ఈ శాసన సభ తీర్మానం చేయాలి.

మిస్టర్ స్పీకర్:- నేను దేనిని ఎలౌవ్ చేయడం లేదు.

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- దయచేసి మా ఆవేదనను అర్థం చేసుకోండి

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

Sri Ch. Vidyasagar Rao:- As a political party, I would like to go on record.

Mr. Speaker:- I will come to you later.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- స్పీకర్ సర్, సురేష్‌రెడ్డిగారు తెలియజేసిన అంశం పట్ల దర్యాప్తు చేయించడం జరిగింది. పత్రికలలో వచ్చిన వార్తను ఆధారంగా చేసుకుని మార్చిలో జరిగిన సంఘటన మీద విచారణ జరిపించవలసిందిగా డి.ఐ.జి.గారిని ఆదేశించడం జరిగింది. సంబంధిత అధికారుల వలన ఒక వేళ మరణం జరిగితే సంబంధిత అధికారులపైన చర్య తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్రభుత్వ పరంగా ఏ మతాన్ని ప్రోత్సహించకూడదని భారత రాజ్యాంగంలో పొందుపరచి వున్నది. నేను తమ ద్వారా ఈ హౌస్ యొక్క అటెన్షన్‌ను డ్రా చేయాలనే అభిప్రాయంతో వున్నాను. మనం హైదరాబాద్‌లో వున్నాము. ఇక్కడ అన్ని మతాల వారు వున్నాము. అన్ని మతాలకు సమభావం, సమైక్యత కావాలని కోరుకుంటున్నాము. టి.డి.పి. ప్రభుత్వం వచ్చిన తరువాత మత సామరస్యం మరింత పెరగాలని నేను కోరుకుంటున్నాను. దురదృష్టవశాత్తు మన ప్రక్కన వున్న మహారాష్ట్రలో శివసేన వారు

బి.జె.పి. వారితో కలసి అధికారంలోకి వచ్చారు. అందుకు నాకు ఏమీ అభ్యంతరం లేదు. ప్రజాస్వామ్యయుతంగా వారు ఎన్నికయ్యారు. పవర్‌లోకి వచ్చారు. కానీ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వాళ్ళు మాట్లాడే మాటలు హైదరాబాద్ ప్రజలను ఎఫెక్ట్ చేసే విధంగా 'బాల్ థాకరే, గారు ప్రకటనలు చేయడం వలన భవిష్యత్తులో ఆంధ్ర దేశంలో మత సామరస్యానికి భంగకరమైన పరిస్థితి ఉత్పన్నం అవుతుంది. నేను అప్పీల్ చేసేది ఏమిటంటే ఇవాళ మార్చి 31వ తారీఖు. థాకరేగారు ఇచ్చిన స్టేమెంట్ వలన మత దురహంకారానికి అవకాశాలు ఇచ్చి ఒక మతం వాళ్ళను పూర్తిగా చంపివేస్తామన్నట్లు వున్నది. అంటే ఇక భారత దేశంలో పౌరులు గాకుండా వున్నట్లు సెకెండ్ గ్రేడ్ సిటిజన్స్‌గా ట్రీట్ చేసే విధంగా ప్రకటన వున్నది. రాజ్యాంగరీత్యా ఆయన మీద చర్య తీసుకోవాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గౌరవనీయ సభ్యులు నాగేశ్వరరావుగారు మహారాష్ట్రలో వున్న బాల్ థాకరే చేసిన ప్రకటన పైన వారు సభలో ఒక అంశాన్ని లేవనెత్తడం జరిగింది. తెలుగుదేశం పార్టీ, రామారావుగారి నాయకత్వంలో సెక్యులర్ భావాలతో లౌకిక భావాలతో అధికారంలోకి రావడం జరిగింది. మహారాష్ట్రలో వున్న థాకరేగారు ఇచ్చిన ప్రకటన ప్రభావం ఏ మాత్రం నగరం మీద పడకుండా తెలుగుదేశం ప్రభుత్వంలో వున్న సెక్యులర్ భావాలతో అధికారం చేపట్టిన ప్రభుత్వం అటు వైపు ఆలోచించి ఆ ప్రకటనను పూర్తిగా ఖండిస్తున్నాము. అవసరం అనుకుంటే శాసన సభలో ఒక సెక్యులర్ భావాలను నమ్మే రామారావుగారి నాయకత్వంలో వున్న ప్రభుత్వం తీర్మానాన్ని పాస్ చేయడానికి కూడా వెనుకంజ వేయదనే సంగతి తెలియచేసుకుంటున్నాను. అదే గాకుండా చట్ట సభలో వున్న అన్ని రాజకీయ పార్టీలు కూడా ప్రజాస్వామ్యయుతంగా ప్రధానంగా రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని నమ్ముతున్న రాజకీయ పార్టీలు ఈ చట్ట సభలో దీనిని పాస్ చేయడానికి సహకరించవలసిందిగా నేను మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- బొజ్జిగారు మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా,......

మిస్టర్:- తరువాత ఆ విషయానికి వస్తాను. ఇది జీరో అవర్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జీరో అవర్‌లో రెయిజ్ చేసినది మెన్షన్ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్:- బొజ్జిగారు విద్యాసాగరరావుగారి తరువాత మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నాగేశ్వరరావుగారు అన్నట్లుగా ఒక....

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో రెయిజ్ చేసిన ఇష్యూ మీద మాట్లాడుతున్నారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నో సర్, నాగేశ్వరరావుగారు మహారాష్ట్రకు సంబంధించి చెప్పిన అంశాన్ని రికార్డుల నుంచి తొలగించాలి. మీరు తొలగించండి. వారిది తొలగించండి ఎందుకంటే మన ఆంధ్ర ప్రదేశ్‌లో సామాన్యులు ఎవరు ఎఫెక్టు కాలేదు. శాసన సభ ద్వారా ఈ అంశాన్ని ప్రజలకు చెప్పడం అనేది సరైన పద్ధతి కాదు. మన ఆంధ్ర రాష్ట్రంలో ఎవరు ఇంతవరకు ఆలోచించలేదు. మతసామరస్యం ఏమీ చెడిపోలేదు.

(గౌరవ శాసన సభ్యులు బి. వెంకటేశ్వరరావు మహమ్మద్ అమానుల్లాఖాన్, బద్దం బాల్‌రెడ్డి, పి. జనార్ధనరెడ్డి, తదితర శాసన సభ్యులు వారి వారి స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్:- నేను జీరో అవర్ తప్ప దేనిని ఎలౌవ్ చేయడం లేదు

శ్రీ పి. నాగేశ్వరరావు:- వెరీ, వెరీ ఇంపార్టెంట్ సర్.

శ్రీ కె. బొజ్జి:- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం లోని వి. ఆర్.పురం [10.00 మండలం, చింతపల్లి అనే గ్రామంలో 46 ఇళ్లను కట్టి యిచ్చారు. చిన్న మండలంలోని [ఉ. స్కీమ్ - సిపిఎం ఇచ్చిందని కాంగ్రెసు నాయకుడు కె. వి. రమణ అక్కడ 50 మంది కార్యకర్తలను తయారుచేసి, 150 ఇళ్లను కూలగొట్టారు. 12వ తారీఖున సాయంత్రం 6 గంటల నుంచి 9 గం. వరకు - మూడు గంటల సేపు ఇళ్లను కూలగొట్టారు. అప్పటికే పోలీసులు వెళ్లేలోపల మొత్తం 120 ఇళ్లు కూలగొట్టారు. కాంగ్రెసు కార్యకర్తలు ఆ రకంగా ధ్వంసం చేశారు. వారు కూలీ చేసుకుని బ్రతికే వీకర్ సెక్షన్స్ మరియు బి. సి లకు చెందినవారు, వారికి ఎలాంటి ఆధారాలు లేవు. వెంటనే కలెక్టర్లకు ఫోన్‌చేయండి? వెళ్లారు, చూశారు, వారు రిపోర్టు ఏమి చేశారో గాని, ముఖ్యమంత్రిగారికి, హోం మినిష్టరుగారికి ఫోటోలతో సహా, లెటర్‌తోసహా మొత్తం వారి పేర్లు కూడా యిస్తున్నాము. వెంటనే ఆ వీకర్‌సెక్షన్స్ వారికి ఇళ్లను నిర్మించాలని, నష్టపరిహారం యిచ్చి ఆదుకోవాలని మీ ద్వారా నేను ప్రార్థిస్తున్నాను. వెంటనే నష్టపరిహారం యిచ్చి ఆదుకోకపోతే రేపు వర్షాలు వస్తేవారి పరిస్థితి బాగుండదు. ఆ రకంగా వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- గౌరవసభ్యులు చెప్పింది - అక్కడ 20 ఇళ్లను కూలగొట్టారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. అది చింతరేవుపల్లిలో బలహీనవర్గాలకు సంబంధించినది తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హైదరాబాదు సిటిలో పెత్యాచెదారంతో మొత్తం సిటీ అంతాకూడా మురికిగా తయారైంది. కార్పొరేషన్ వారు చెత్తనుఎత్తివేయడానికి యుద్ధ ప్రాతిపదిక మీద పని చేయడం లేదు. అధ్యక్షా, ఒక వైపు ప్రైవేటు కాంట్రాక్టర్లు ఏర్పడం జరుగుతోంది; మరొకవైపు ఎంసిహెచ్ వారు, ఎంప్లాయీస్ పని చేస్తున్నారు చాలా కాలం నుంచి ఎంసిహెచ్ స్వీపర్, కామాటీస్ యొక్క ఖాళీలను భర్తీ చేయకుండా పని చేయడం జరుగుతోంది. కామాటీలు, స్వీపర్స్ ఉద్యోగాలను భర్తీ చేసి తీసుకోవాడానికి మీరు ఉత్తర్వులు జారీచేయాలని మీద్వారా అడుగుతున్నాను ఎందుకంటే, వచ్చేది వర్షాకాలం, డ్రైనేజ్ క్లీన్ చేయవలసిన అవశ్యకత వున్నది. క్లీన్ చేసిన తరువాత వచ్చే మురికిని రోడ్డుపై వేస్తారు. దాన్ని తరువాత వారు ఎత్తడం లేదు. మళ్ళీ వర్షాకాలం వచ్చినప్పుడు నిండి, ఓవర్‌ఫ్లో, అవుతుంది. ప్రతి గల్లీ లో గంగలాగా ప్రవహించే ప్రమాదం వున్నది. దోమలు కూడా విపరీతంగా వున్నాయి. నిన్న దోమల విషయం చర్చకు వచ్చినప్పుడు కూడా దానిని ఏమాత్రం కార్పొరేషన్ వారు పట్టించుకోవడం లేదు. కార్పొరేషన్‌వారు దోమలను పోగొట్టడానికి ప్రయత్నం చేస్తారా? పొగపవలడం, ఇతర కార్యక్రమాలను కార్పొరేషన్ వారు స్వస్తి చెప్పినట్లుగా కనిపిస్తున్నది మీ ద్వారా కోరేది ఏమిటంటె, అధ్యక్షా, యీ కార్పొరేషన్ ఒక పెద్ద పెత్తకుండిగా తయారైంది. దీన్ని, సిటిని సుందరవనంగా తీర్చిదిద్దుతామని శ్రీ చంద్రబాబు నాయుడుగారు మాట్లాడడం జరిగింది. ఆ ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట).- శ్రీ పి. నాగేశ్వరరావుగారు ***

మిస్టర్ స్పీకర్:- ఆ సబ్జెక్టు మీద ఇంకెవరు మాట్లాడడానికి వీలులేదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - మా సెంటిమెంట్సు చెప్పుతున్నామండి.

Mr. Speaker:- This is Zero Hour. You cannot raise that.

Sri Mohd. Amanulla Khan:- It is very important.

Mr. Speaker:- If you want to raise any other issue, you can raise it. I cannot give two points. First what-ever you said will not go on record.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- హైదరాబాదు సిటీలో సీలింగు గురించి చెపుతున్నాను బీదవారు స్లమ్ ఏరియాలో ఎస్పెషల్లీ పాత సిటిలో ప్లాట్సు కొనుక్కుని 10-20 సంవత్సరాలు అవుతున్నది అక్కడ వారు ఇళ్ళు కూడా కట్టేశారు. డబ్బులు లేక కొంతమంది ఇళ్లను కట్టలేదు. సరెండర్స్ లాండు ఒకరు మీద మీరు ఏదైనా శిక్షవేయండి కాని బీద వారు ప్లాట్లు కొన్నవారి మీద వేయకూడదు. పాపం బీదవారికి నోటీసు

***Expunged as ordered by the Chair.

యిస్తున్నారు డబ్బులు కట్టాలని చెప్తున్నారు ఇది ఎంత అన్యాయం పాపం - హార్ నిల్ టి సేవ్స్ - దాని గురించి సర్వీస్ లాంటు వున్నదానికి ఏమైనా నోటీసు యిస్తున్నారా ఫైనాన్సు మినిస్టరుగారు గాని, అశోకగజపతిరాజుగారు గాని నోట్ చేసుకొని చర్య తీసుకోండి..

Mr. Speaker:- He has noted it down.

(Interruption by Sri Asaduddin Owaisi)

Sri Asaduddin Owaisi:- Sir, resolution

Mr. Speaker:- Don't repeat. I am not allowing it. If you want to raise any other issue, you can do so.

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, the post-graduate students of Hyderabad Unani College lack basic facilities. They are on hunger strike. There are no proper laboratory facilities. There are no proper beds in the Nizamia Hospital, Charminar. The capacity should be increased. In the same premises at Charminar, there is Ayurvedic Hospital also. This is exclusively for Unani Hospital. The Ayurvedic hospital should be unconditionally shifted. In the Nizamia Hospital, there are no appointments for the last eight years. I request the Government to look into the matter and encourage Unani medicine as this is the oldest system of medicine in India.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయము: డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి.

10.10 ఉ. Mr. Speaker:- I request all the Members to co-operate with me because lot of business has to be done today. There are two important Bills also.

శ్రీ పి. నాగేశ్వరరావు.- అధ్యక్షా, మేము ఎప్పుడూ గంటల తరబడి సమయం తీసుకోలేదు. 10 నిముషాల్లో ముగిస్తాను.

Mr. Speaker:- We have two important Bills today.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తమరు ఎందుకు ఆందోళన పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. గత పది సంవత్సరాల కాలంలో ఇంత కరెక్టుగా బిజినెస్ ఏప్పుడూ జరగలేదు. మనం చాలా ఎడ్వాన్స్‌లో వున్నాము ఈరోజు. డిస్కషన్స్‌కు సఫిషియంట్ టైమ్ వుంది.

Mr. Speaker:- Thank you.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, భారత రాజ్యాంగం ప్రకారం 1950లో మన దేశం రిపబ్లిక్ అయిన తరువాత, ఆనాడు 14 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలందరికీ 10 సంవత్సరాల కాలం ఉచిత విద్యను యిస్తామని అన్నారు. కంపల్సరీ ఫ్రీ ఎడ్యుకేషన్ యిస్తామని ఆనాడు చెప్పారు. మనం ఇప్పుడు 1995లో ఉన్నాము. అక్షరాస్యత విషయం చూస్తే 40.5 శాతం మాత్రమే వుంది. ఇంకా 59 శాతం మంది వేలుముద్రలు వేస్తున్నారు. వారందరికీ విద్య ఎప్పటికి వస్తుందో తెలియదు. 2 వేల సంవత్సరం నాటికి వస్తుందని నేను చెప్పలేను. ఐక్యరాజ్యసమితి నిపుణుల లెక్కల ప్రకారం ప్రపంచం మొత్తం మీద వున్న నిరక్షరాస్యతలో సగం భారతదేశంలోనే వుందని తేలులోంది. పరిస్థితి ఈ విధంగా వుంది. బడ్జెట్ సందర్భంగా కూడా ప్రాథమిక విద్యకు ఎక్కువగా కేటాయించినట్లుగా చెబుతున్నారు. సెకండరీ విద్యకు చాలా ప్రాధాన్యత యిస్తామని, ఉన్నత విద్యలో సంబంధం లేదని ప్రభుత్వం చెబుతోంది. 'విద్య' లేని వాడు వింత పశువు' అని అంటారు. కానీ నేడు విద్య ఉన్నా ఏమి చేసుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. బి.ఇ.డి. వరకు చదువుకొని, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లో పేరు రిజిస్టర్ చేయించుకొని ఉద్యోగానికి క్వాలిఫ్యయింగ్ పరీక్షలు కూడా పాస్ అయినప్పటికీ అటూ, ఇటూ కాని పరిస్థితి ఏర్పడింది. మీరు ప్రతిపక్షంలో వున్నప్పుడు అందరం కలిసి ఆందోళన చేశాము. క్వాలిఫ్యయింగ్ టీచర్స్ 200 రోజులు, 300 రోజులు ఈ రకంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పరిస్థితులు కూడా మనం చూస్తున్నాము. 1989లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒకసారి డి.యస్.సిల ద్వారా సెలెక్షన్స్ జరిగాయి. 1989లో ఉపాధ్యాయులను ఎపాయింట్ చేశారు. మధ్యలో 5 సంవత్సరాలు కాంగ్రెస్ పాలన వచ్చింది. సెలెక్షన్స్ జరగడానికి అవకాశం లేకుండా...

Mr. Speaker:- The subject is already seized by the Supreme Court. It is sub-judice. Therefore, you can discuss about the facts only.

Sri P. Nageswara Rao:- Sir, I am confining only to facts. 1994 ఆగస్టు 21వ తేదీనాడు 22 వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్నాయని, ఇంటర్వ్యూల కొరకు నోటిఫికేషన్ యిచ్చారు. మన ఆంధ్ర దేశంలో కొన్ని ఏకోపాధ్యాయ పాఠశాలలు కూడా వున్నాయి. అసలు ఉపాధ్యాయులే లేని పాఠశాలలు కూడా వున్నాయి. డబ్బు దుర్వినియోగం అవుతూ, పాఠాలు

చెప్పని పాఠశాలలు కూడా వున్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలల విషయంలో భారత ప్రభుత్వం తమ బడ్జెట్ ద్వారా కొంత సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు భాగస్వామ్యం వహిస్తుందో తెలియదు. ఏకోపాధ్యాయ పాఠశాలలలో అదనంగా ఉపాధ్యాయుని లేదా ఉపాధ్యాయులను నియమించడం కోసం పోస్టులను క్రియేట్ చేయవలసి వుంటుంది. ఉపాధ్యాయులను రిక్రూట్ చేయవలసి వుంటుంది. ఉపాధ్యాయులను ఆ విధంగా రిక్రూట్ చేయడానికి అవసరమైన భౌతిక పరిస్థితి ఆంధ్రదేశంలో లేని పరిస్థితి ఏర్పడింది. డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీల ద్వారా సెలక్షన్స్ జరిగాయి. కాంగ్రెస్ వారు అధికారం కోల్పోయే ముందు డియస్‌సిల ద్వారా సెలెక్షన్స్ చేయించారు. పరీక్షలు కండక్ట్ చేయించారు. తరువాత కొందరు ఏదో ఒక నెపం మీద కోర్టుకు వెళ్లారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక కూడా ఊడిందే. అన్నట్లు కోర్టుకు వెడితే త్వరగా రెమెడీ కాకుండా ఇంకా జాప్యం జరిగే పరిస్థితి ఏర్పడింది. ట్రిబ్యునల్ ఒక తీర్పు యిచ్చింది. వీరిని జోనల్ సిస్టంలో ఎపాయింట్ చేయవలసిందిగా ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. సెలెక్షన్స్ జిల్లాల వారీగా డియస్‌సిల ద్వారా జరిగాయి. జిల్లాలో గల ఖాళీలను బట్టి వాటిని భర్తీ చేయడం కోసం 1:3 రేషియో ప్రకారం లేదా అవసరమైన నిష్పత్తి ప్రకారం పిలుచుకున్నారు. ఆ జిల్లాలోనే ఆ వేకెన్సీలను పూర్తి చేయాలి. దురదృష్టం ఏమిటంటే జోనల్ సిస్టంలో ఎపాయింట్ చేయవలసిందిగా ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది. ప్రభుత్వం దాన్ని సాకుగా తీసుకుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డియస్‌సిల ద్వారా టీచర్స్‌కు ఏర్పడిన హక్కులను పరిరక్షించడానికి బదులు తాత్సారం చేస్తున్నారు. జనవరి 2వ తారీకు నాడు ట్రిబ్యునల్ తీర్పు యిస్తే 90 రోజులు గడిచినా, ఆ విషయంలో నిద్రపోతున్నారు. స్పెషల్ లీవ్ పిటిషన్ పెడతామని అంటున్నారు. మరో నెల గడిస్తే సుప్రీంకోర్టుకు సమ్మర్ వెకేషన్ వస్తుంది. ఆ తరువాత నెలకే స్కూల్స్ రీఓపెన్ అవుతాయి. ఏ రకంగా భర్తీ చేస్తారు? సుప్రీం కోర్టును అడ్డు పెట్టుకొని భర్తీ చేయకుండా ఉండడానికి ప్రభుత్వం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పిల్లలందరికీ చదువు చెప్పాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుంటే - స్పెషల్ ఏడ్వకేట్‌ను పెట్టామంటున్నారు. చాలా డబ్బు వెచ్చిస్తున్నారు - మూడు నెలల్లో ఎందుకు సాల్వ్‌చేయరు? ఎందుకు ప్రోసెస్ చేయరు? 1989 నుండి 1995 దాకా 7 సంవత్సరాల కాలం గడిచిపోయింది. రిక్రూట్‌మెంట్ విషయంలో సుప్రీం కోర్టుకు నివేదిస్తామని అంటున్నారు. అధ్యక్షా, జోనల్ సిస్టం పనికిరాదు. దీనికి ఏ ఉపాధ్యాయ సంఘాలు కూడా ఒప్పుకోవడం లేదు. అపాయింట్ అయిన ఉపాధ్యాయులు కూడా ఒప్పుకోవడం లేదు. ఇది ఫర్‌దర్ కాంప్లికేషన్స్‌కు దారి తీస్తుంది. అందువలన ఏ జిల్లాకు చెందిన ఉపాధ్యాయ పోస్టులు ఆ జిల్లాకే వుండాలని కోరుతున్నాను. దీన్ని సుప్రీం కోర్టులో అప్పీల్ చేయడం కోసం ప్రోసెస్‌ను స్పీడప్ చేయవలసిందిగా కోరుతున్నాను. మన దగ్గర చాలా తక్కువ సమయం వుంది. మే 16 నుండి సుప్రీం కోర్టుకు సెలవులు. తిరిగి జూలైలో సుప్రీం కోర్టు తెరుస్తారు. అందువల్ల ఈ ఒకటిన్నర నెలల్లోనే ప్రోసెస్ చేయవలసి వుంటుంది. నేను ప్రభుత్వాన్ని తప్పు పట్టడం లేదు. వారు మూడు నెలల కాలం నిర్లిప్తత వహించారు. ఇది క్షమించరాని నేరం. ఇప్పటికైనా చిత్తశుద్ధి వుంటే మూతపడిన ఏకోపాధ్యాయ స్కూల్స్‌ను తెరిపించడం కోసం, భవిష్యత్తులో మూతపడబోతున్న 7 వేల స్కూల్స్ మూతపడకుండా వుండడం కోసం చర్యలు

తీసుకోవాలని, మన అడ్వకేట్ ద్వారా సుప్రీం కోర్టులో త్వరగా దీన్ని ప్రాసెస్ చేయించి, డి.యస్.సిల ద్వారా పరీక్షలు వ్రాసి సెలెక్టు అయిన ఉపాధ్యాయులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. జూన్‌లో స్కూల్స్ తెరిచాక ఉపాధ్యాయులు లేనందున స్కూల్స్ మూతపడ్డాయనే అపవాదు వారికి రాకుండా ఉండడం కోసం తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

10.20 ఉ. శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, 22 వేల మంది ఉపాధ్యాయుల నియామకం విషయంలో జరుగుతున్న జాప్యం, కోర్టు సాకుతో, దాని వల్ల ఏర్పడిన అనేక యిబ్బందులను గూర్చి మిత్రులు నాగేశ్వరరావుగారు చెప్పారు. 1989లో జరిగిన దాని విషయంలో కొంత ఆందోళన జరిగింది. ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డి.యస్.సి ద్వారా సెలెక్టు చేయడం, తరువాత కోర్టు ఆర్డర్ మూలంగా జాప్యం జరగడం జరిగింది. అనేక సందర్భల్లో ఈ విషయంలో చర్చ జరిగింది. విద్యాశాఖ మంత్రి చేస్తాము అంటూనే జాప్యం చేస్తూ వచ్చారు. కాంగ్రెస్ వారు వెళ్ళేముందు యింటర్వ్యూలు నిర్వహించారు. టిడిపి వారు రావడంతోనే కోర్టుకు వెళ్ళారనే పేరుతో అవి వుంటాయి. ఇప్పటివరకు తాత్సారం చేయడం దారుణం. ఏకోపాధ్యా పాఠశాలలలోని- ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ వచ్చి వెళ్ళిపోతే, తిరిగి ఉపాధ్యాయులను నియమించకపోవడం వల్ల స్కూల్స్ మూతపడి పోతున్నాయి. దానితోబాటు అధ్యక్షా, అనేక స్కూల్స్‌లో సైన్స్ టీచర్స్, లెక్కల టీచర్స్ లేరు. వారు లేకుండా పరీక్షలు పాస్ కాని పరిస్థితి ఉంది. ఇది చాల దారుణమైన విషయం. అటువంటి దానిని ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేయువలసి వచ్చింది? సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ పెట్టారు బాగానే ఉంది. అయితే దాని వెంబడి పడి త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చూడరా? ఆ విధంగా చూడవలసిన బాధ్యత మీకు లేదా? ప్రాథమిక విద్యే మా ధ్యేయమని అంటున్న మీరు ప్రాథమిక విద్యనే మరచిపోతున్నారే. అనేక చోట్ల ఏకోపాధ్యయ పాఠశాలలు ఉన్నాయి. మూతపడిన స్కూల్స్ అనేకం ఉన్నయి. దీని గురించి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోదా? సుప్రీంకోర్టు మీద ఒత్తిడి తెచ్చి - అదే చేయవలసిన పద్ధతిలో, మీరు చేయవలసిన ప్రాసెస్ మీరు చేయలేదు. ఇందులో మీ జాప్యం ఉంది. ఇది ఏ రకంగానూ క్షంతవ్యం కాని నేరం. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని, ఎస్.ఎల్.పి.ని త్వరగా వెకేట్ చేయించుకొని, టీచర్ల నియామకంతోబాటు, అటే విద్యార్థులకు కూడ అన్యాయం జరగకుండా వెంటనే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రభుత్వ టీచర్ల నియామకానికి సంబంధించిన అంశాన్ని తిరిగి మళ్ళీ ఈ రాష్ట్ర శాసనసభలో చర్చకు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం చేసినందుకు మా విచారాన్ని ప్రకటిస్తున్నాను. అధక్షా, ఈ నియామకంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులేకే కాకుండా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కూడ వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలు జరిపారు. ఆ తరువాత సెలక్షన్ కమిటీలు, అభ్యర్థులను సెలక్టు కూడ చేశాయి. ఉద్యోగాలు లేక ఎంతో మంది యువకులు ఎన్నో కష్ట నష్టాలకు

ఓర్చుకొని, టెస్ట్‌లు వ్రాసి, పాస్ అయి, ఇంటర్వ్యూలో కూడా పాస్ అయి, అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో టీచర్ల కొరత ఉన్న సంగతి మీకు తెలుసు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, జిల్లాపరిషత్ ఛైర్మన్లు అందరూ బాధపడుతున్నారు. ఇది చాల అత్యవసరంగా పరిష్కరించవలసిన సమస్య. జోనల్ వారీగా రిక్రూట్‌మెంట్ జరపాలని ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది కాబట్టి, మేము వెంటనే రిక్రూట్‌మెంట్ చేయలేము, కాబట్టి సుప్రీంకోర్టులో స్పెసల్ లీవ్ పిటీషన్ పెడతామని చెప్పడం నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం 22 వేల మంది భవిష్యత్‌ను దెబ్బ తీయడం కోసం, అంతే కాకుండా కొన్ని కోట్ల రూపాయలను ఆదా చేసుకోవడం కోసం, దివాళా తీసిన ఈ రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని సమర్థవంతంగా కప్పిపుచ్చుకొనే ఉద్దేశ్యంతో సుప్రీంకోర్టు లోని ఎస్.ఎల్.పి.సి. ఒక "శిఖండి" గా ఉపయోగించుకొంటున్నది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తీర్పుల్లో ఎన్నింటిని ఈ ప్రభుత్వం అమలుపరిచింది? There was a demand even to abolish the Tribunal. We have been demanding. That is a different issue. అధ్యక్షా, మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను వందల, వందల ట్రిబ్యునల్స్ తీర్పులను ఏ డిపార్టుమెంట్ కూడా ఖాతరు చేయకుండా, ప్రక్కకు పడేసిన సందర్భాలుంటే, ఈ టీచర్ల అపాయింట్‌మెంట్ దగ్గరకు వచ్చేసరికి, ట్రిబ్యునల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. అంటే దీంట్లో ఏదో దురుద్దేశం ఉందని మనవి చేస్తున్నాను, ఒకసారి వాళ్లను చెప్పమనండి, ఎన్ని ట్రిబ్యునల్స్ తీర్పులను ఖాతరు చేయకుండా జి.వో.లు ఇస్యూ చేసింది. ఈ విధంగా ప్రతి రోజూ ప్రతి డిపార్టుమెంట్‌లో ట్రిబ్యునల్ తీర్పులను ఎవరూ ఖాతరు చేయడం లేదు. పై అధికారి వరకు కూడ తీర్పులు తెలియకుండానే, అక్కడ ఉండే ఇన్‌వార్డ్ క్లర్కే బయట పడేస్తాడు. టీచర్ల రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఎంతో మంది అభ్యర్థులు ఎన్నో రకాలుగా ఇండివిడ్యువల్ ఆర్డర్లు తెచ్చుకొన్నారు. రిటన్ టెస్ట్‌కు హాజరుకావడానికి కొంత మంది, ఇంటర్యూలకు హాజరయ్యే వీలుగా మరి కొంత మంది ఈ రకంగా ఇండివిడ్యువల్ ఆర్డర్లు తెచ్చుకొంటే, ఆ ఆర్డర్లు కలెక్టరు వరకు వెళ్లకుండానే అక్కడ ఉండే ఇన్‌వార్డ్ క్లర్క్ బయట పడేసిన సందర్భాలను మంత్రిగారు ఒకసారి గుర్తు తెచ్చుకోవలసిందిగా కోరుతున్నాను. జోనల్ వారీగా రిక్రూట్‌మెంట్ జరపాలని ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది అని చెపుతున్నారు, అయ్యా దానిని తరువాత మీరు ఆలోచించవచ్చు. కాని ఇంటర్యూలు తీసుకొన్న తరువాత, వాళ్లకు ఉన్న ఫండమెంటల్ రైట్‌ను మీరు అపలేరు. జిల్లాల వారీగా మీరు లిస్ట్‌లను అనౌన్స్ చేయండి. ఇందులో ప్రభుత్వం, గవర్నమెంట్ ప్లీడర్స్ కుమ్మక్కై, కావాలనే జాప్యం చేస్తున్నారు.

అంతగా కాకపోతే, సిక్స్ పాయింట్ ఫార్ములాలా ఉంది. ఎల్.డి.సి. పైన పోస్టులన్నింటిని జోనల్ పద్ధతిలో చేయాలి. అందుకు వీలుగా సిక్స్ పాయింట్ ఫార్ములాను అమెండ్ చేసి రిక్రూట్ చేసుకోవచ్చు. ఎన్నో సందర్భాలో సిక్స్ పాయింట్ ఫార్ములాను

అమెండ్ చేశారు. కాబట్టి ట్రిబ్యునల్ తీర్పును అధిగమించి, సుప్రీంకోర్టుకు వెళ్ళవలసిన అవసరం లేదు. దేర్ ఈజ్ నో స్టే ఆర్డర్. ఎటువంటి ఇంటరిమ్ ఆర్డర్స్ లేవు. ఇది అంతా కావాలని చేస్తున్నా పని కాకపోతే ఇంకేమిటి? లేకపోతే మాకు అప్పగించండి. మేము పరిష్కరిస్తాం. స్కూల్స్ తెరవడానికి రెండు నెలలు పైగా పడుతుంది, కాబట్టి ఈ రెండు నెలలు అయినా జీతాలు చెల్లించనవసరం ఉండదనే కక్కుర్తితో ఈ విధంగా జాప్యం చేస్తున్నారు. రాష్ట్రంలోని మారుముల ప్రాంతాల్లో ఉన్న స్కూల్స్‌లోని విద్యార్థులకు సంబంధించిన విషయమే కాకుండా, 22వేల మందికి పైగా ఉన్న అభ్యర్థుల జీవితాలకు సంబంధించిన సమస్య. వాళ్ళ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో ఎన్నో కష్టనష్టాలకు గుర్చె చదివించి, పరీక్షలను వ్రాయించారు. కాబట్టి వెంటనే మంత్రిగారు రిజల్ట్సను అనౌన్స్ చేయవలసిందిగా కోరుతున్నాను. సుప్రీం కోర్టు గాని, స్పెషల్ లీవ్ పిటీషన్ గాని మీకు అడ్డు రావు. లేని పక్షంలో సిక్స్ పాయింట్ ఫార్ములను అమెండ్ కూడ చేయవచ్చు. ఈ 22 వేల మందికి అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి చట్టబద్ధంగా ఏలాంటి అటంకాలు లేవు, లేవని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను. అందుకు వీలుగా మీరు సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి విద్యాశాఖ మంత్రి పి. వి. రంగారావు ఎన్ని మీటింగ్‌లు పెట్టారో మీకు తెలుసు. ఆ అయిదు సంవత్సరాల్లో ఎన్నో సమావేశాలు పెట్టారు. కనీసం అటువంటి ఆలోచన అయినా మీరు చేశారా? వారు చేసిన నిర్ణయాలను మేము ఎందుకు చేయాలనే పద్ధతిలో కాకుండా, ఇది ఒక మంచి కార్యక్రమం కాబట్టి దానిని అమలు చేయండి. కనీసం అటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం కూడ మీరు తీసుకోలేదంటే ఇందులో దురుద్దేశ్యం ఉందని స్పష్టంగా తెలుస్తున్నది. ఇది సహించరాని విషయం ఇది ఇవ్వాలే తేల్చవలసిన విషయం. కాబట్టి మంత్రిగారు ఈ రోజు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు: అధ్యక్షా, ఈ విషయంలో మంత్రిగారు "తెలుగు గడ్డ" గురించి ఆవేదన చెందడం కంటే, "తెలుగు బిడ్డ" గురించి ఆలోచించమని తెలియచేస్తున్నాను. అధ్యక్షా, చాల విచారకరమైనది ఈ విషయం. ఎందుకంటే ఈ గవర్నమెంట్ వచ్చిన అర్ధ గంటలోనే ప్రొహిబిషన్ అమలు చేస్తామన్నారు. అలాగే అర్ధ గంటలోనే ప్రొహిబిషన్ పెట్టారు. కాని అది ఎప్పుడో తీసుకొన్న నిర్ణయం. కాని అర్ధ గంటలో చేయవలసింది ప్రొహిబిషన్ కాదు, ఈ 22 వేల పోస్టులను భర్తీ చేయడం. ఇంటర్వ్యూలు అయిన వెంటనే మీరు ప్రొసీడ్ అయి ఉంటే, ట్రిబ్యునల్ దాకా, సుప్రీం కోర్టు దాకా ఎందుకు వస్తుంది? అందుకని అధ్యక్షా, ఈనాడు నేను గతాన్ని ఒకసారి గుర్తు చేస్తాను. అనాటి ప్రభుత్వంలో కరణం రామచంద్రరావుగారు పంచాయితీరాజ్ శాఖా మంత్రిగాను, ఇంద్రారెడ్డిగారు విద్యాశాఖ మంత్రిగానూ ఉన్నారు. అనాడు నేను ఈవినింగ్ సెషన్‌లో కోరాను రిక్రూట్‌మెంట్ కోసం. కరణం రామచంద్రరావుగారితో చెపితే ఆయన కూడ చాల బాధ పడి, ఇంద్రారెడ్డిగారికి చెప్పారు. తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామని చెప్పి ఇంద్రారెడ్డిగారు కూర్చొన్నారు. ఏమైనా సరే ఫైనలైజ్ చేసి తీరుతామన్నారు. అంతలోనే ఆ ప్రభుత్వం పోయింది. ఆ తరువాత మా ప్రభుత్వం వచ్చింది. చిటచినగగా

10 30 ఉ విజయభాస్కరరెడ్డిగారు వచ్చి ఈ 22 నెల టీచర్ల పోస్టులను ఎర్త్ వేసేందుకు [illegible] తీసుకోని, పేర్లి వేయడం జరిగింది ఈవిషయ [illegible] ఏ [illegible] బుతున్నా [illegible] స్కెలెటన్ స్టాఫ్ మాత్రమే ఉన్న స్కూళ్లు [illegible] ఉపన్యాసంలో చెప్పినట్లు - [illegible] యాభై [illegible] పిల్లలకు [illegible] అన్నారు అలా అయితే ఆ స్కూలు వాళ్లు చాలా అదృష్టవంతులు [illegible] స్టూడెంట్సు కూడా లేరు. టీచర్సు ఎలాగూ లేరన తల్లిదండ్రులు కూడా తమ [illegible] స్కూళ్లకు పంపించడం లేదు. ఎస్సెస్సీ యక్కైనా వెళ్లి రిజిస్టర్లు చూసిందే [illegible] 30 శాతం పైన ఎక్కడైనా పిల్లలుంటే నేను ఒప్పుకుంటాను. [illegible] వుంటున్నాయి. ఇప్పుడు ప్రజలలో చాలా అవేర్నెస్ వచ్చింది [illegible] నాయకుల బిడ్డలైనా జుడీషియల్ వారి బిడ్డలైనా, ఉద్యోగుల బిడ్డలైనా, కూలీల బిడ్డలైనా ఎవరైనా సరే తమ బిడ్డలు చదువుకోవాలనే ఆలోచన వాళ్లలో [illegible]. ఎన్ని కష్టాలున్నా, తిన్నా తినకపోయినా బిడ్డలకు చదువులు చెప్పించుకోవాలి ఆ [illegible] వుంది. వాళ్ళ శ్రద్ధగా చదవించుకోడానికి గత్యంతరం లేక ప్రైవేటు స్కూళ్ళ వైపు వెడుతున్నారు వందలూ వేలూ మనం ఖర్చు పెట్టుకున్నా, [illegible] చెప్పుకున్నా టీచర్సు లేకుండా బడులు ఉంటే ప్రయోజనం లేదు ఈ మూడు మాసాలలో ఎంత శ్రద్ధ తీసుకున్నామో, ఎంత డిలే చేశామో నాకు అర్థం అవుతోంది. నా కోడుకు, ముఖ్యమంత్రి గారి మనవడు పబ్లిక్ స్కూలులో క్లాస్‌మేట్సు. ఈ స్టాండర్డు సరిపోక విజయవాడ వెళ్లిపోయారు. మనం ఎక్కడ వీలుంటె అక్కడకు మారిపోతున్నాం. మామూలు ప్రజల సంగతి ఏమిటి? వాళ్లగురించి ఆలోచించాలి టీచర్సును పోస్టు చేయకపోతే [illegible] క్రిమినలైజేషన్ మరొకటి ఉండదు. క్రిమినల్సుగా పిల్లలు మారే అవకాశం వుంది. పిల్లల భవిష్యత్తు విషయంలో సంభవించబోయే దారుణ పరిస్థితులు వివరించడానికి చాలా బాధపడుతున్నాను. మీరిచ్చిన ఈ సమయాన్ని గౌరవించుకుంటూ, తమ [illegible] సూచన చేసేదేమంటే ఆందోళన కంటే, ఆవేదన కంటే చిత్తశుద్ధి కోసం ఎదురు చూస్తున్నాను. ప్రభుత్వం చిత్తశుద్ధితో వుండాలి. ఇందాక విద్యాసాగరరావుగారు చెప్పారు - ట్రిబ్యునల్ ఆర్డర్సు అన్నీ గాలిలోకి వదిలేశారని మీరూ, నేనూ మంత్రులుగా [illegible] మరి ట్రిబ్యునల్ ఆర్డర్సుకు ఎంత ప్రాధాన్యత నిచ్చేవాళ్లం మనం? చిత్తశుద్ధితో చెప్పండి. సుప్రీం కోర్టుకు వెళ్లాల్సిన విషయాలు వేరేగా వున్నాయి. దీనికి సుప్రీం కోర్టుకు వెళ్లాల్సినంత అవసరం ఏమివచ్చింది? దయచేసి మినిస్టరుగారు పునరాలోచించాలని మనవి చేస్తున్నాను. పాపం ఆయనకీ పిల్లలూ, బడులూ, యిబ్బందులూ వున్నాయి ఈ విషయం [illegible] చేసే శక్తి మంత్రిగారికి వుందని నేననుకోనడం లేదు. స్థైర్యం చేసి చెప్పగలిగితే నేను [illegible]. లేకపోతే ముఖ్యమంత్రిగారి ద్వారా గాని, [illegible] మినిస్టరుగారు, ఆయన ద్వారా గాని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలే తప్ప కాలక్షేపం చేసి, పరిష్కరిస్తాము, పరిశీలిస్తాము, ఆందోళన చెందుతున్నాం ఇలాంటి మాటలు చెబితే పరిష్కారం కాదు. ఈవేళ మీరు కేటగారికల్‌గా అసెంబ్లీలో అనౌన్సు చేసి, మన తెలుగు బిడ్డల గురించి...

(ట్రెజరీ బెంచీల వైపు నుంచి గౌరవ సభ్యులు ఓహో' 'ఓహో' అన్నారు)

'ఓ.టి.ఓ' కాదు, తెలుగు గడ్డ అంటే ప్రైవేటు కంపెనీ అనుకుంటున్నారా? అలాగా బాబూ? కాబట్టి దయచేసి నేను మనవి చేసేదేమంటే – మంత్రి రామచంద్రరావుగారి మీద నాకు విశ్వాసం ఉంది. రియాక్టు అవుతాడు. రియాక్టు అయ్యి చివర్లో అనౌన్సు చేయాలి. అంత ఇండిపెండెంట్ పీపుల్ కాదు వాళ్ళు – పాపం. అదే నా బాధ. కేటగారికల్‌గా ఒక స్టేట్‌మెంటు యిచ్చి, రేపు స్కూళ్ళ రీఓపెనింగు నాటికి టీచర్సును ఫిజికల్‌గా ప్రజెంటు చేస్తామని అంటేనే మీరు, మేము అసెంబ్లీని నడుపుకోగలుగుతాము. లేకపోతే ఎవరు వచ్చినా రాకపోయినా నేను మాత్రం రాదలుచుకోలేదు. నిరాహారదీక్షలు పెట్టదలుచుకోలేదు. ఇంతకంటే ప్రియారిటీ యింకొకటి లేదు. ఈ సెషన్‌కి మనం చేసుకోలేకపోతే యిది ఆత్మవంచన తప్ప మరొకటి కాదు. కాబట్టి, దయచేసి రియాక్టు అవుతారని ఆశిస్తూ, స్టేట్‌మెంటు యివ్వకపోతే, సిగ్గుపడి, తమ్ముళ్ళ చూడటానికి సిగ్గుపడి ఈ సెషను మటుక్కి వెళ్ళిపోతానని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– వెళ్ళిపోతే ఎలాగండీ? ఇక్కడ వుండే సాధించాలి.

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, నాకు చాలా సంతోషం. తోటి అపోజిషను లీడరు హౌసులోంచి వెళ్ళడానికి వీలు లేదని, హౌసు ఆపి అయినా సరే ఈ విషయం తేల్చుకోవాలని అన్నందుకు మీ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– ఇది చాలా చాలా ముఖ్యమైన ఇష్యూ అండి. 22 వేల టీచర్సు, స్కూలు అసిస్టెంట్సు, లింగ్విస్టిక్ పండిట్సు గురించి. 16 జులై 1994లో జి.ఓ.ఎం.ఎస్. నెం. 221 ద్వారా డి.ఎస్.సి.లు ఎపాయింటు చేశారు. ఎపాయింటుమెంటు చేశాక ట్రిబ్యునల్‌కు వెడితే గవర్నమెంటు సుప్రీం కోర్టుకు వెళ్ళింది. సుప్రీం కోర్టులో అది వచ్చే సరికి ఈ గవర్నమెంటు హయాం పూర్తయిపోతుంది. ఈ కేసు సుప్రీం కోర్టులో వచ్చేసరికి కనీసం 5 సంవత్సరాలు పడుతుంది. అలా సుప్రీం కోర్టుకు పోకుండా అన్ని పార్టీ ప్రతినిధులను పిలిచి మీటింగు పెట్టి డి.ఎస్.సి. వల్ల జోనల్సు విషయంలోగాని, సిక్స్ పాయింటు ఫార్ములా విషయంలో గాని తేడాలు ఏమైనా వచ్చివుంటే పరిశీలించవచ్చును. ఇప్పటి వరకూ మేము చాలా చూశాము. ట్రిబ్యునల్ నిర్ణయాలు వచ్చిన తర్వాత కూడా గవర్నమెంటు అపాయింటుమెంటు చేస్తూనేవున్నారు. తర్వాత ఎంప్లాయీస్ సీనియారిటీ కోసం పోతే, ట్రిబ్యునల్ డెసిషన్సు వచ్చిన తర్వాత కూడా సెటిల్ చేసి యివ్వకపోయిన ఎగ్జాంపుల్సు చాలా వున్నాయి. మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతా టీచర్సు లేక పిల్లలు సఫర్ అవుతున్నారు. కాబట్టి ఆల్‌పార్టీ మీటింగు పెట్టి డెసిషన్ తీసుకుని, సుప్రీం కోర్టు నుంచి కేసు విత్‌డ్రా చేసుకుని ఎపాయింటుమెంట్సు యిస్తే మంచిదని అనుకుంటున్నాను.

Sri Asaduddin Owaisi:- Hon'ble Speaker Sir, a notification was issued in July, 1994, saying that there were 22000 vacant posts of teachers and the pass marks were 50 out of 85. After the examination was conducted, for the Secondary

Grade Teachers and for Hindi Pandits interview was conducted on the basis of 1:3 ratio, according to the vacancies. Sir, some students did not come up to the level and they did not get those marks. The Government said in the notification that there were 950 vacant posts of Urdu Medium Secondary Grade Teachers. The previous Congress Government is partially to be blamed for this problem because that Government increased the passing marks to qualify for the interview from 40 to 50 But when the results were announced the Urdu medium teachers secured only 35% marks. They went to the Tribunal and when the Tribunal was holding its sittings the Telugu Desam Party assumed power and the Hon'ble Chief Minister himself has said in the press that he would abide by the Tribunal's decision. The Trinunal gave its decision saying that those vacancies should be filled according to the lists. Now the Government went back on its promise though they said that they would abide by the Trinunal's decision. Now they have gone to the Supreme Court. What will happen to the Teachers? How are the students going to study? When this is the situation, the Government talks about universal education from age 6 to 14 years. Sir, there was no need to approach the Supreme Court, when the Government itself promised to abide by the Tribunal's decision. Sir, the Minorities are mostly low in education. Now this stringent requirement is imposed. I request the Hon'ble Minister for Primary Education to make sure that the passing marks are fixed as earlier and increase the ratio, so that the vacant posts could be filled up.

10.40 శ్రీ కె. పున్నారెడ్డి (మాచర్ల):- అధ్యక్షా, దాదాపు 22 వేల ఉపాధ్యాయుల
ఉ.

పోస్టులు ఖాళీగా వుండడం చాలా తీవ్రమైన విషయం, చాలా బాధాకర మయిన విషయం. అయినప్పటికీ, రాష్ట్ర ఆర్థికప్రగతికి, ఉజ్వల భవిష్యత్తుకు విద్యే కారణం అని గత బడ్జెటులో ఆర్థిక శాఖామంత్రిగారు ప్రస్తావించారు కాబట్టి ప్రభుత్వం ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అనడంలో సందేహం లేదు. ఏ గ్రామంలో చూసినా, ఏ ప్రైమరీ స్కూల్లో చూసినా, అప్పర్ ప్రైమరీ స్కూల్లో చూసినా, హైస్కూల్స్‌లో చూసినా చాలా పోస్టులు ఖాళీగా వున్న మాట వాస్తవం. అయితే అధ్యక్షా, ఈ 22 వేల పోస్టులు ఇప్పటి సంవత్సరంలో ఏర్పడినవి కావు, గత ప్రభుత్వం తన 5 సంవత్సరాల పూర్తి కాలంలో నియామకం చేయకుండా వున్నందున ఈ ఖాళీలు ఏర్పడినాయనే వాస్తవం కూడా మనం

గూర్చి [illegible] ఏది ఏమయినా నేనిది చాలా తీవ్రతరంగా భావించి ఈ ప్రభుత్వం ఇందులోని న్యాయపరమయిన అంశాలను పరిశీలించి ఈ ఉపాధ్యాయుల నియామకం వెంటనే చేయవలసిందిగా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి (రాపూరు).- అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం [illegible] హయాంలో [illegible] ఎడ్యుకేషన్ను స్ట్రెంగ్తెన్ చేయాలనే ఉద్దేశ్యంతో, [illegible] జిల్లాలో [illegible] స్పెషల్ టీచర్స్, ఇది కాక ఆపరేషన్ బ్లాక్ బోర్డు ఏర్పాటుచేసి సింగిల్ టీచర్ [illegible] స్కూల్స్ అన్నింటినీ డబుల్ టీచర్ స్కూల్స్ చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రాథమిక పాఠశాలల్లోనూ [illegible] చేయడం జరిగింది తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం [illegible] రిక్రూట్మెంట్ విషయంలో జాప్యం చేసింది ఇంతే కాకుండా గ్రామాలలో [illegible] ఎక్కడయితే అక్కడ స్కూల్స్ ఓపెన్ చేయవచ్చు అని అధికారాలు ఇవ్వడంతో [illegible] స్కూల్ ఎక్కడబడితే అక్కడ ఓపెన్ చేయడం జరిగింది డబుల్ టీచర్ స్కూల్స్ [illegible] టీచర్ స్కూల్స్గా మారి స్కూలు బిల్డింగులు లేక ఇబ్బంది పడుతున్న [illegible] ప్రాథమిక విద్య ఈ విధంగా కుంటుపడింది ప్రస్తుతం [illegible] రిక్రూట్మెంట్ [illegible] స్పెషల్ టీచర్స్ పోస్టులను రెప్లేస్చేసి వాళ్ల జీతాలు కనీసం [illegible] సింగిల్ టీచర్ స్కూల్స్ను డబుల్ టీచర్ స్కూల్స్గా చేయవలసిన అవసరం ఉంది లేకపోతే ప్రాథమికవిద్య జరగే దానికి ఇబ్బంది ఉంటుంది కాబట్టి, కోర్టులో పెండింగ్ [illegible] ఈ విషయంపై సత్వర చర్యలు తీసుకొని, ఒక సమగ్రమయిన [illegible] భర్తీచేయవలసిందిగా కోరుతున్నాను ఇదే [illegible] సంవత్సరాల కాలం పూర్తి చేసిన స్కూల్స్కు [illegible] చేయాలనే [illegible] ఉంది కానీ 7, 8 [illegible] మంత్రిగారు వీటిని కూడా పరిశీలించి [illegible] పూర్తిచేసిన స్కూల్స్కు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చి, [illegible] పోస్టులను కనీసం [illegible] అకడమిక్ సంవత్సరం నాటికయినా భర్తీచేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ [illegible] అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యమయిన విషయం. [illegible] సభ్యులు అనేక పర్యాయాలు ఈ హౌస్లో ఈ విషయాన్ని ప్రస్తావనకు తెచ్చారు తెలుగుదేశం [illegible] ఉన్నప్పుడు ప్రాథమిక విద్య పకడ్బందీగా ఉండాలనే ఉద్దేశ్యంతో [illegible] నిర్వహించారు గడచిన [illegible] సంవత్సరాల కాలంలో [illegible] జరిగినందున, ఎన్నికల ముందు [illegible] తీసుకున్నందున ఈరోజు ఇటువంటి గడ్డు పరిస్థితి వచ్చింది. [illegible] అధికారంలోకి రాగానే చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి వచ్చేది [illegible] సంవత్సరాల [illegible] సెలక్షన్ [illegible] రిక్రూట్మెంట్ చేసి, [illegible] ఏర్పడినా [illegible] జరిగింది ఇప్పుడు 21 వేల

పోస్టులు ఖాళీగా వుండి 4 వేల పాఠశాలలు మూతపడివున్నాయి. సుప్రీం కోర్టులో అపీల్ చేశారు. జోనల్ సిస్టం మీద ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆదేశం ఇచ్చింది. ఏది ఏమయినా ఈ టీచర్ పోస్టులు వెంటనే భర్తీచేయవలసిన అవసరం ఉంది ఇప్పుడు ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి అవుతుంది కాబట్టి సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌తో సంబంధం లేకుండా ఆర్డినెన్స్ ద్వారా అయినా, కనీసం సగం జీతానికే అయినా ఈ టీచర్ పోస్టులను భర్తీచేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు – అధ్యక్షా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ అంటున్నారు సుప్రీంకోర్టులో ఎక్కడా జడ్జిమెంట్ లేదు. స్పెషల్ లీవ్ పిటీషన్ పెట్టారు. అది నంబరు మీదకు వచ్చేప్పటికి 5 సంవత్సరాలు పడుతుంది స్పెషల్ లీవ్ పిటీషన్ అంటే ఏదో అనుమానం నచ్చే అవకాశం ఉంది కాబట్టి మీరు దాని గురించి బాదర్ కాకండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు.– అధ్యక్షా, సుప్రీం కోర్టులో ఈ కేసు ఏ పరిస్థితిలో ఉందో చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది వీటిన్నిందిని పరిశీలించి వచ్చే జూన్ నాటికి టీచర్ పోస్టులు భర్తీచేస్తే బాగుంటుంది. ప్రభుత్వం తప్పకుండా చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను

శ్రీ కె. సుబ్బరాజు – అధ్యక్షా, అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ తీసుకోవాల్సిన నిరుద్యోగ ఉపాధ్యాయులు లాఠీదెబ్బలు తీసుకోవాల్సిన దురదృష్టకరమయిన పరిస్థితి ఏర్పడడం చాలా విచారకరం. ఎందుకంటే, ఎన్నోమాసాల నుంచి ఎదురుచూస్తున్న నిరుద్యోగి ఉపాధ్యాయులు వారి గోడు చెప్పకుందామని విజ్ఞప్తి చేసుకుందామని వచ్చిన వాళ్లను నిర్దాక్షిణ్యంగా లాఠీచార్జి చేయుడం చాలా గర్హనీయమయిన విషయం. మేధావులయిన వాళ్లు, విద్యాధికులుగా వున్నవాళ్లపైన లాఠీచార్జి చేయడం ఏరకమయిన సంస్కారం అని అడుగుతున్నాను. విద్యాలయాలు పవిత్ర దేవాలయాలు అని చెబుతున్నారు. అటువంటిది ఇప్పుడు ఉపాధ్యాయులు లేక దేవుడు లేని దేవాలయాలుగా ఉన్నాయి. ప్రధానమయిన విద్యబోధించే ఉపాధ్యాయులు అంటే లెక్కలు, ఇంగ్లీషు, సైన్స్ వంటి సబ్జక్టులు బోధించేవారు లేక విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయి. చాలా విచారకరమయిన విషయం ఏమిటంటే, తెలుగు పండిట్‌ను సైన్స్ బోధించమని, ఇంగ్లీషు బోధించమని కూర్చోబెడుతున్నారు. ఇది ఎటువంటి న్యాయం? ఒక ఉపాధ్యాయుడు లేని పరిస్థితిలో ఇతర ఉపాధ్యాయుడిని ఇటువంటివాటికి సాహసం చేయమనడం తద్వారా బాలబాలికల భవిష్యత్తు దెబ్బతినడం జరుగుతోంది. ఇంకా దురదృష్టకరమయిన, ఆశ్చర్యకరమయిన విషయం ఏమిటంటే, ఉర్దూ పాఠశాలలో ఉర్దూరాని తెలుగు టీచర్స్‌ను ఉర్దూ క్లాసెస్‌లో కూర్చోబెట్టడం జరుగుతోంది. ఇది చాలా విచారకరం. ఉర్దూ టీచర్స్‌ను వెంటనే భర్తీచేయాలి. వీటికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

10 50 ఉ | శ్రీ డి రాజగోపాల్ (ఆచంట):– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఈ సమస్య అత్యంత ప్రాముఖ్యమైనది 22,000 టీచర్‌పోస్టులకు ఇంటర్వ్యూలు జరిపి ఈప్రభుత్వం వచ్చిన

తరువాత వాటిని నింపలేదు. అనేక మంది నిరుద్యోగులైన యువకులు వయో పరిమితి దాటి, ఇతర ఉద్యోగాలకు అవకాశాలు లేక, పెళ్లిళ్లు చేసుకుని, పిల్లలతో ఉండి ఎంతో అవస్థలు పడుతున్నారు. ఈ 22,000 పోస్టులూ నింపకపోతే, స్కూల్సు మూత పడతాయి. గ్రామాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సుప్రీం కోర్టుకు వెళ్లే అవసరం లేకుండానే ఈ పోస్టులు నింపవచ్చు. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ఎల్.డి సి., ఆ పై పోస్టు నుంచి జోనల్ సిస్టమ్ ప్రకాశం అభ్యర్థులను తీసుకోవలసి ఉంటుంది. ఈ సిక్స్ పాయింట్ ఫార్ములాను ఒక ప్రత్యేక అమెండుమెంటు ద్వారా మార్చి డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీద్వారా పోస్టులు భర్తీ చేస్తే, మీరు సుప్రీం కోర్టుకు వెళ్లనక్కర లేదు. మీరు ఈ అసెంబ్లీ సమావేశాలు అయ్యే లోపల ఈ టీచర్ పోస్టులు భర్తీ చేయకపోతే రాష్ట్రంలోని అన్ని రకాల నిరుద్యోగులు ఆందోళన చేసే అవకాశం ఉంది. రాష్ట్రాన్ని స్థంబింప చేస్తారు. మా పార్టీ కూడా వారి వెనుక ఉండి అందోళన చేయడానికి సిద్ధంగా ఉంది. మంత్రిగారు చిత్తశుద్ధితో ఆలోచించి నిర్ణయం తేసుకోవాలి మీరు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారు. మీరు ఉద్యోగ వ్యతిరేకులు అని మొదటి నుంచి చెడ్డ పేరు వస్తోంది, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అందుకని మీరు దీనిని సీరియస్‌గా తీసుకుని, సిక్స్ పాయింట్ ఫార్ములాను, జోనల్ సిస్టమ్‌ను ఎమెండ్ చేసి ఈ పోస్టులు నింపండి. లేకపోతే రాబోయే కాలంలో ఎం.ఎల్.ఎ.లే కాదు, ప్రజలందరూ కూడా ఆందోళన చేపడతారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– అధ్యక్షా, 22,000 టీచర్ పోస్టుల రిక్రూట్‌మెంటు విషయంలో నా కన్నా ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చాలా విషయాలు మీ దృష్టికి తేసుకురావడం జరిగింది. అందులో బాపిరాజుగారు ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. ఏ ప్రభుత్వం అధికరంలోకి వచ్చినా, 5 సంవత్సరాలు అధికారంలో ఉంటుంది. ఎలక్షన్లు వచ్చాయని విజయ భాస్కర రెడ్డిగారు అదరా బాదరాగా వేశారని చెప్పడం సరి కాదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అంటే 5 సంవత్సరాలు అధికారంలో ఉండ డానికే వచ్చింది. మరి వారు మొదటి నాలుగు సంవత్సరాలూ పని చేసి, ఐదవ సంవత్సరంలో నిర్ణయాలు తీసుకోరా? ఎవరు అధికారంలో ఉన్నా ఆలస్యం గానో, ముందుగానో, అక్కడ పరిస్థితులను బట్టి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఇప్పుడు 4,000 స్కూల్సు మూతపడి ఉన్నాయి. 22,000 టీచరు పోస్టులకు రిక్రూట్‌మెంట్ పాసెస్ అయి, అపాయింట్‌మెంట్ జరిగే ముందు ట్రిబ్యునల్‌కు వెళ్లడంవల్ల డిలే అవుతోంది.

ఈ రోజు గవర్నమెంటు స్కూల్సుకు ఎవరూ తమ పిల్లలను పంపడంలేదు. హరిజనులు, బలహీన వర్గాలు, కార్మిక వర్గాలకు చెందినవారు, ఆర్థికంగా బాగా వెనుకబడిన వారి పిల్లలను ఈ గవర్నమెంటు స్కూల్సుకు పంపుతున్నారు. మీరు టీచర్సును ఎపాయింట్ చేయకపోవడంవల్ల అభ్యర్థులకు అన్యాయం చేయడం మాత్రమే కాక గ్రామాలలో ఉండే పేద ప్రజానీకానికి అన్యాయం చేసిన వారవుతారు. ఈ విషయంలో మీరు సుప్రీం కోర్టులో వేసిన పిటీషను విత్‌డ్రా చేసుకుని ఇమ్మీడియట్‌గా పోస్టులు నింపండి. ఎందుకంటే అభ్యర్థులలో చాలా మంది 'ఓవర్ ఏజ్డ్' అయిపోయారు, వారు అవకాశాలు కోల్పోయారు. ఎవరూ వేరే పని చేసుకోలేని పరిస్థితులలో ఉన్నారు. మంత్రిగారికి నేను ప్రత్యేకంగా మనవి చేసేదేమిటంటే, దీనిని రాజకీయంగా తీసుకోకండి. కాంగ్రెసు వారి

స్కీములో రిక్రూట్ అయ్యారు కాబట్టి వారు కాంగ్రెసు వారని కాంగ్రెసు ముద్ర వేయకుండా అందరూ తెలుగు బిడ్డలే, అందుకే కాబట్టి దయచేసి వెంటనే వీరికి ఎపాయింట్‌మెంట్స్ ఇవ్వండి. ఇప్పటికే పేద ప్రజలు విద్య లేక బాధపడుతున్నారు. వారి పిల్లలను విద్యావంతులను చేయండి. ఉపన్యాసాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అవన్నీ మరచిపోతే ఎట్లా?

11-00 ఉ. శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్షా, టీచర్స్ అపాయింట్‌మెంట్ గురించి దరిదాపు 12మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఉన్న టీచర్ పోస్టులన్నిటిని భర్తీ చేయడానికి గత ప్రభుత్వ హయంలో జి.ఓ.ఎం.ఎస్. నెం.221, తేది 16–7–94 ద్వారా ఉత్తర్వులు ఇచ్చారు. ఆ జి.ఓ.లో జిల్లా కలెక్టరు ఛైర్మన్ గానూ, డి.ఇ.ఓ. కన్‌వీనర్ గానూ, సి.ఇ.ఓ. ఒక మెంబర్‌గానూ, సబ్జక్ట్ ఎక్స్‌పర్ట్ ఒక మెంబరు గానూ, మొత్తం నలుగురు సభ్యులతో ఒక డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీని అపాయింట్ చేశారు. అందులో మొత్తం 100 మార్కులలో 85 మార్కులు వ్రాత పరీక్షకు, 15 మార్కులు ఓరల్ పరీక్షకు ఇవ్వాలని పేర్కొనడం జరిగింది. దాని ప్రకారం 28–07–94న నోటిఫికేషను ఇవ్వాలని ఆ జి.వో.లో పేర్కొన్నరు. ఆ విధంగానే నోటిఫికెషన్ ఇస్యూ అయింది. నోటిఫికేషనులో 21,204 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నమని తెల్పడం జరిగింది. ఈ పోస్టులను నింపడానికి ఆగస్టు 21 వ తారీఖున సెకండ్రీ గ్రేడ్ వారికి ఒక పరీక్ష, ఆగస్టు 28వ తేదీన బి.ఇ.డి. తెలుగు భాషా పండిట్స్ వారికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. నిర్వహించబడిన పరీక్షలలో ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నా పత్రాలను ఇవ్వడం జరిగింది. గతంలో జిల్లాలలోనే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటిలోనే వాల్యుయేషను చేసేవారు. కాని ఇప్పుడు అలా కాకుండా మొత్తం అంతా సెంట్రలైజ్ చేసి, కంప్యూటర్ల సహాయంతో హైదరాబాదులోనే వాల్యుయేషను చేయడం జరిగింది. వ్రాతపరీక్షలో గరిష్ట మార్కులు 85 మార్కులలో ఎస్.సి.లకు 40 మార్కులు, బి.సి.లు 45 మార్కులు, ఓ.సి.లు 50 మార్కులు వచ్చినట్లయితే వారిని క్వాలిఫైడ్ అభ్యర్థులుగా గుర్తించ వలెనని ఆ జి.ఓ.లో పేర్కొనడం జరిగింది. తదనుగుణంగా అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు పిలవడం జరిగింది. ఇందులో కొన్ని జిల్లాలలో, కొన్ని కమ్యూనిటీస్‌లో అర్హులైన అభ్యర్థులు ఎస్.సి, ఎస్.టి., బి.సి.లలో దొరకక, 1:3 నిష్పత్తి ప్రకారం పంపడానికి అవకాశం దొరకలేదు. అయినప్పటికీ ఉన్నంత వరకూ మిగతా అన్ని పోస్టులూ భర్తీ చేయాలనే ఉద్దేశ్యంతో సెప్టెంబరు 10 నుంచి 30వ తేదీ లోపుగా జిల్లా కలెక్టర్లు వారికి అనుకూలమైన తేదీలు పెట్టుకుని, ఓరల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ లోపుగా వ్రాత పరీక్షలకు హాజరైన అభ్యర్థులు – అందులో సెలక్టు కానివారు, కొందరు అన్ క్వాలిఫైడ్ వారు కూడా – కోర్టును ఆశ్రయించారు. 328 ఒ.ఎ. పిటిషన్లు ఎ.పి.ఎ.టి.కి వచ్చాయి. అవి అన్నీ పరిశీలించి ఎ.పి.ఎ.టి.వారు ఒక ఇన్‌టెరిమ్ ఆర్డరు ఇచ్చారు 12–8–94వ తేదిన. అందులో ఏమున్నదంటే, మీరు ఇంటర్వ్యూలు కండక్టు చేయండి, ఫలితాలు తెలుప వద్దని అన్నారు. తరువాత ఇంకొక ఇన్‌టెరిమ్ ఆర్డరు 16–9–1994వ తేదిన వచ్చింది. మీరు సెలక్షన్ ప్రాసెస్ అంతా చేసెయ్యండి, కాని అపాయింట్‌మెంట్ చేయవద్దని ఈ రెండవ ఇన్‌టెరిమ్ ఆర్డరులో ఉన్నది. ఈ విధంగా రెండు రకాల ఆర్డర్లు రెండు సార్లు వచ్చాయి. తరువాత దీనికి ఫైనల్ జడ్జిమెంటు 2–1–1995న వచ్చింది. అభ్యర్థుల క్వాలిఫికేషన్లతో నిమిత్తం లేకుండా ఎన్ని

తక్కువ మార్కులు వచ్చినా, క్యాటగిరీ ప్రకారం, కమ్యూనిటీ వారీగా 1:3 నిష్పత్తి ప్రకారం అభ్యర్థులను పిలవాలని ఆ జడ్జిమెంటులో పేర్కొనడం జరిగింది. ఒక ప్రక్క క్వాలిటీ కావాలి విద్యార్థుల ప్రమాణాలు పెంచాలని చెబుతున్నాము. మంచి ఫలితాలు కావలసినప్పుడు క్వాలిఫైడ్ ఉపాధ్యాయుల అవసరం ఉంది. దానికి 1:3 ప్రకారమయితే ప్రభుత్వానికి విద్యా ప్రమాణాలు పెంచే అవకాశం ఉండదు జోన్‌వారీగా అంటే ఇది ఇబ్బందికరంగా ఉంది. గతంలో అపాయింట్‌మెంట్స్‌గానీ, ట్రాన్స్‌ఫర్స్‌గాని జోన్‌వారిగా మనము ఎరగము. డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ డిస్ట్రిక్ట్‌కే పరిమితం రాజ్యాంగంలో రాష్ట్రపతి ఉత్తర్వులు ఉన్నాయి. 1977 నుండి టీచింగ్ అపాయింట్‌మెంట్స్ జిల్లా వారీగానే అంటే ట్రాన్స్‌ఫర్స్, అపాయింట్‌మెంట్స్ తీసుకుంటామని అసెంట్ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారంగా రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం జోన్‌వారీగా ఈనాడు పెట్టే అవకాశం లేదు. కాబట్టి అభ్యంతరంగా ఉంది. ట్రాన్స్‌ఫర్స్ అయినా జోన్‌వారీగా చేస్తే అనేక ఇబ్బందులు ఉన్నాయి. 1977 నుండి జోన్‌వారీ సిస్టమ్ ఎరగము. అన్నింటినీ ఆలోచించాము. ఏ.పి.ఏ. డ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తీర్పు అమలుజరపడానికి ఒకవైపు ఇబ్బంది, ఇంకోవైపు ఉపాధ్యాయుల పోస్టులు వెంటనే భర్తీచేయాలని ప్రభుత్వానికి ఉంది. ఉపాధ్యాయుల పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయని సభ్యులు చెప్పారు. అది వాస్తవం. అదేకాకుండా మాకు ఆందోళన కూడా ఉంది. పోస్టులు వెంటనే భర్తీచేయాలనే మాకు ఉంది. గత్యంతరం లేక కాలేదు. ఏ.పి.ఏ.టి.లో ఎక్కడా రాజ్యాంగపరంగా తప్పు చేసినట్లు చెప్పలేదు. అసలు పరీక్షలలో మీరు బాగా నిర్వహించారు, పరీక్షలలో ఎక్కడా తప్పులు లేవు, ఎక్కడా అవకతవకలు లేవు, బాగా నిర్వహించారని అన్నారు. రాజ్యాంగ బద్ధంగాగానీ, చట్టబద్ధంగాగానీ జీ.వో. ప్రకారం ఎక్కడా తప్పులు ఉన్నట్లు పేర్కొన లేదు. కేవలం 1 3 తీసుకోండి, జోన్‌వారీగా చేయమని ఇవ్వడంవల్ల అనేక ఇబ్బందులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో ఉపాధ్యాయులు చాలా అవసరం. సింగిల్ టీచర్స్‌తో చాలా స్కూల్స్ ఉన్నాయి. అందుకు సుప్రీం కోర్టుకి స్పెషల్ లీవ్ పిటీషన్ వేసే పరిస్థితి ఏర్పడిందని మనవిచేస్తున్నాను చాలా మంది గౌరవసభ్యులు ఈ విధంగా అయితే చాలా ఆలస్యం అవుతుందనికూడా చెప్పడం జరిగింది. అందులో చెప్పాము subject to the final order అని అన్నాము. ఏ తీర్పు ఇచ్చినా దానికి లోబడి తప్పకుండా ఉంటాము. కానీ అపాయింట్ చెయుడానికి ఇంటెరీమ్ ఆర్డర్ కొరకు స్పెషల్ లీవ్ పిటీషన్ ఇచ్చాము. ఏ తీర్పు అయినా మేము అంగీకరిస్తామని, అపాయింట్ చేసుకోడానికి ఇంటెరీమ్ ఆర్డర్ అడిగాము. దానికిలోబడే చేస్తామని చెప్పాము. విద్యాప్రమాణాలను బట్టి ఇంటెరీమ్ ఆర్డర్ ఇవ్వాలని స్పెషల్ లీవ్ పిటీషన్ పెట్టుకోవడం జరిగింది. అది కోర్టులో అడ్మిట్ అయ్యింది. త్వరలో వస్తుందని అనుకుంటున్నాము. రాగానే చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సుప్రీం కోర్టు జిల్లా వారీగా నిలుపుదల చేయాలని స్టే ఇచ్చిందా? స్టే ఇచ్చినట్లయితే వేరు స్పెషల్ లీవ్ పిటీషన్ అడగవచ్చు, కానీ స్టే ఆర్డర్ లేదు.

(అంతరాయం)

జోన్స్ విధంగాగానీ, ట్రిబ్యునల్ జడ్జిమెంట్ మీదగానీ, దేనిమీదయినా ఇబ్బంది ఉండే If the State Government is restrained from taking any step .. అనే ఉంటే సరే.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:– స్టే అంటే సబ్జెక్ట్ టు ఫైనల్ ఆర్డర్ ఇన్ అప్పీల్ ఫైనల్ ఆర్డర్‌కి లోబడి మేము దానిని శిరసావహిస్తాము.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు వారు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటీషన్ గురించే చెబుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– స్పెషల్ లీవ్ పిటీషన్ సుప్రీం కోర్ట్‌లో నంబర్ అయి ఉంది. ఇంటిరిమ్ ఆర్డర్ మేము అడిగాము. 10 లేక 15 రోజులలో వస్తుంది అని అంటున్నాము. మంత్రిగారు అంతా చెప్పడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఖచ్చితంగా చెప్పలేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎ.సి.ఏ.టి జడ్జిమెంట్ వచ్చింది అందరికీ తెలుసు. ఆ కంటెంట్స్ ఎగ్జామిన్ చేస్తున్నాము. జోన్స్‌వైజ్‌గా సెలెక్షన్స్ అయినాయి. జోన్‌వారీగా పెట్టుకున్నా మళ్లీ అపాయింట్‌మెంట్స్‌ని రీసెలెక్షన్ చేయవలసిన అవసరం వచ్చింది. ఇప్పటిదాకా ఎ.పి.ఎ.టి. జడ్జిమెంట్ ప్రకారం ఆలోచిస్తే టీచర్స్ అపాయింట్‌మెంట్ అంతా జిల్లాలకు పరిమితం అవుతుంది జిల్లాలో సెలెక్ట్ కమిటీద్వారా సెలెక్ట్ చేస్తున్నాము. దాని ఎ.పి.ఎ.టి. జడ్జిమెంట్ ప్రకారం రాబోయే రోజులలో జోన్స్‌వారీగా సెలెక్షన్ చేయవలసిన అవసరం ఉంది. ఎట్టి పరిస్థితులలో అయినా వెంటనే టీచర్స్‌కి ఉద్యోగాలు ఇవ్వాలనే ఈ ప్రభుత్వం కమిటెడ్‌గా ఉందని తమద్వారా అందరికీ తెలియజేస్తున్నాను. ఇక సెకెండ్ థాట్స్ అవసరం లేదు.

(అంతరాయం)

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు కొందరు ఫైనాన్స్ మినిస్టర్ ఎందుకు చెబుతున్నారని అనసాగారు)

26. 31 మార్చి, 1985 రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పోయిన 5 సంవత్సరాలు అందరూ చూశారు. టీచర్స్ లేకుండా విద్యార్థులు చాలా బలి అయ్యారు. ఇప్పుడు చేస్తాము, అప్పుడు చేస్తాము అని 5 సంవత్సరాలు అయినాక, చివరన వారు వెళ్ళేముందు చేశారు, మళ్ళీ వీరు దానిని స్టే చేయించి మళ్ళీ రెండు సంవత్సరాలు చేస్తే ఈలోపు రాష్ట్రంలో విద్యార్థులంతా బలి అవుతారు. వారి చదువులు పోతాయి. అసలు జోన్‌వైజ్ పెడ్తారా ఏమిటి అనేది చూసుకొని జూన్ నెల లోపల సెలెక్షన్ అయితే తప్ప పాఠశాలలు నడిచే పరిస్థితుల్లో లేవు. లేదా వాటిని ఒత్తివేయమనండి. అది అయినా చేయమనండి.

11-10 శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పింది వాస్తవం.
శ్రీ.
రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత ఉంది. దీనిని మేము చాలా సీరియస్‌గా తీసుకొంటున్నాము వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోపల ఈ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్న కృత నిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉంది. ఈ విషయంలో సందేహాలు అవసరం లేదు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జడ్జిమెంటు వల్ల ఏ ఏ రెఫరెన్షన్స్ ఉన్నాయో వాటిని ఎగ్జామిన్ చేస్తున్నాము. ఏ విధంగా చేయాలో అది చేసి, ఆ జడ్జిమెంటు విత్‌డ్రా చేసుకొని జోనల్‌గా చేసుకొంటే రేపు రాబోయే ...

(అంతరాయం)

నెప్టెంబర్ నించి విసితుండానే అట్లా అంటే ఎలాగ. ప్రభుత్వం ఏమి ప్యాడ్ చేయడం లేదు. మేము ఈ విషయంలో చాలా శ్రద్ధలో ఉన్నాము. కాంగ్రెస్ మిత్రులు చాలా ఎక్కువగా మాట్లాడుతున్నారు. గత అయిదు సంవత్సరాలలో మీరు ఏమేమి చేశారో మా అందరికి తెలుసు. ఆ పోస్టు టీచర్ల పోస్టులు భర్తీ చేయాలని అనుకొంటే జిల్లా పరిషత్ ఛైర్మన్లు ఉన్నారు అని రిక్రూట్‌మెంటు చేయకుండా చేసి, మీ హయాంలో ఒక్క టీచర్‌ని కూడా సెలెక్ట్ చేయలేదు. మేము ప్రతి రోజు ఆ విషయం గురించి మాట్లాడాము. నేను ఒకటి మనవిచేస్తున్నాను. రేపు స్కూల్స్ రీ ఓపెన్ అయ్యే లోపుగా టీచర్ల రిక్రూట్‌మెంటు చేయడం జరుగుతుంది. కాకపోతే మనకు ఉన్న సమస్య ఎ.పి.ఎ.టి. జడ్జిమెంటు గురించి. దీనిని విత్‌డ్రా చేసుకోమంటే కూడా సిద్ధంగా ఉన్నాము. అలా చేస్తే జోనల్ వారీగా సర్వీస్ రెగ్యులేషన్స్ వస్తాయి. వాటిసన్నిటినీ ఎగ్జామిన్ చేయవలసిన అవసరం ఉంది. అవసరమైతే మీ అందరితో చర్చించి మేము ఒక నిర్ణయం తీసుకొంటాము.

(అంతరాయం)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అదికాదు, వారు ఏ హోదాతో చెపుతున్నారు అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏ పోరాటం అది కాదు ఇది జాయింటు రెస్పాన్సిబిలిటీ. మా అందరి ధ్యేయం ఒక్కటే. టీచర్ పోస్టులు భర్తీ చేసి స్కూల్సు సక్రమంగా నడపాలని.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇంతకు ముందు ఆర్థికశాఖ మంత్రి మాట్లాడుతూ అయిదు సంవత్సరాల కాలయాపన మేము చేశామని అన్నారు. మా కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడే నిర్ణయాలు తేసుకొని పరీక్షలు నిర్వహించాము రిజల్ట్సు కూడా ఇచ్చాము.

(అంతరాయం)

అలా అల్లరి చేస్తే ఎట్లా? మీ అందరిపై కూడా బాధ్యత లేదా? మీ నియోజకవర్గాలలో పాఠశాలలు లేవా? స్కూల్సు రీ ఓపెన్ చేసే లోపు ఖాళీలను భర్తీ చేస్తామని వాగ్దానం చేశారు. ఆ భర్తీ చేసే ఉద్దేశ్యమే ఉంటే ఎందుకు సుప్రీం కోర్టుకి వెళ్ళవలసి వచ్చింది. పట్టుదలను విడనాడండి. పంతాలకు పోవద్దు. రాజకీయాలకు అతీతంగా ఉండాలని మనవి చేస్తున్నాను. చాలా మంది క్వాలిఫైడ్ టీచర్లు రోడ్డుమీదికి వచ్చారు. సత్యాగ్రహాలు చేస్తున్నారు. చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చెప్పే మాటలు వినకండి. ఈ సుప్రీంకోర్టు మాట ఏదైనా ఉంటే రాబోయే రోజులలో ఏమైనా అవరోధాలు ఉంటే దాని గురించి తరువాత ఆలోచన చేయండి. వెంటనే వారిని భర్తీ చేస్తామని వాగ్దానం చేయాలి. సుప్రీం కోర్టు అన్న షరతు వద్దని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ వంగా సత్యనారాయణ:- మంత్రిగారు స్కూల్సు రీ ఓపెన్ అయ్యే సమయానికి రిక్రూట్‌మెంటు చేస్తామని అంటున్నారు అది ఎలా సాధ్యమౌతుంది. వ్యాజ్యానికి వెయ్యి సంవత్సరాలు నరుడికి నూరేళ్ళు అన్నట్లుగా కేసు సుప్రీం కోర్టులో ఉండగా ఈ సమస్యపై ఎన్ని వాగ్దానాలు చేసినా పరిష్కారం చేయలేరు. దీనికి పరిష్కార మార్గం ఏమంటే పేనిని అమెండ్ చేయాలి. ఆల్‌రెడీ సెలక్షన్ కమిటీల వారు ఎగ్జామినేషన్ కండక్టు చేశారు. పాస్ అయిన వారికి నోటీసులు ఇచ్చారు. అంతా రెడీగా ఉంది. టెక్నికల్‌గా జోనల్‌గా, డిస్ట్రిక్టు అన్నప్పుడు to that extent the Government has right ... ఇప్పుడే ఆ రిక్రూట్‌మెంటు ఫైనలైజ్ చేస్తే న్యాయం జరుగుతుంది. టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయంటే అలానే ఉంటాయి. వాటిని సాల్వ్ చేయడానికి ముఖ్యంగా ఏ గవర్నమెంటు అయినా అమెండ్‌మెంటు తేసుకురావచ్చు. ఆ రిక్రూట్‌మెంటుని పూర్తి చేసి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు శ్రీ రామారావుగారు తిరుపతి వెళ్ళినప్పుడు ఈ క్వాలిఫైడ్ అభ్యర్థులకు హామీ ఇచ్చారు. ఎలాగూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. మిమ్ములను భర్తీ చేస్తామని స్పష్టముగా చెప్పారు. అందుకని దయుంచి వాగ్దానాన్ని అమలు చేయండి, యాక్టు అమెండ్ చేయండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, ఇప్పుడు ఆర్థిక మంత్రిగారు చెప్పినట్లు విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని ఖాళీలు భర్తీ చేయకపోతే విద్యాప్రమాణాలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో అయినా రిక్రూట్‌మెంటు చేస్తామని ఆయన వాగ్దానం ఇంత పెద్ద సభ ముందు చేశారు, అయితే ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ వారి జడ్జిమెంటు, జోనల్ సిక్స్ పాయింటు ఫార్ములా యొక్క యిన్‌వాల్వుమెంటు అంత ములకనగా కొట్టిపారేసేది కాదు. ఈ సిక్స్ పాయింటు ఫార్ములా చరిత్ర మీ కందరకూ తెలుసు. ఆ కాలంలో నేను కూడా ఉన్నాను. ఈ ఫార్ములాని చాలా కష్టపడి పోరాడి సాధించుకొన్నాం అంత మాత్రాన దీనిని యాంత్రికంగా వర్ణించపచేసి నష్టం చేయమని నా ఉద్దేశ్యం కాదు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇచ్చిన జడ్జిమెంటు ప్రకారం ఉన్న లీగల్ అంశాలు ఏమిటి? సుప్రీం కోర్టుకి వెళ్లిన అంశం ఏమిటి? ఈ రోజు ఏదో సవరించితే ఈ కార్యక్రమాన్ని సులభంగా ఆచరించవచ్చు. సవరణ లేకుండా చేయవచ్చునా అనే విషయాలు చర్చించడానికి మంత్రిగారు, విద్యామంత్రిగారు అడ్వకేట్ జనరల్ గారి సమక్షంలో అఖిలపక్షం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి త్వరగా నిర్ణయం తెస్తే ప్రభుత్వానికి సులభంగా ఉంటుంది. మాకూ వీలుగా ఉంటుంది. ఎందుకంటే వాగ్దానము చేశారు. వారి వాగ్దానము సులభముగా అమలు పరిచే పద్ధతి ఇది. ఈ విధంగా ఆలోచించి నిర్ణయం చేస్తే ఆ తరువాత కార్యక్రమాలు చేసుకోవచ్చునని నా అభిప్రాయం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ ట్రిబ్యునల్ తీర్పు దీంట్లో ఆ రేషియో ..... వారిగా ఏ మేరకు మెయిన్‌టేన్ చేస్తారన్నది ఒక అంశం. దానిని బట్టి ఎప్పుడు చేసుకోవచ్చు. జిల్లాల వారీగా వ్రాత పరీక్షలలో సెలక్టు అయిన వారి సజషన్స్ ఏమిటి? ఇప్పుడు సెలక్టు అయిన టీచర్లను తగ్గించడానికి వీలు లేదు. పెంచడం అనేది ఆ రేషియో ప్రకారం అవుసరమైన వారిని పిలిస్తే పిలవండి. ఈ రోజు ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలి. గత అయిదు సంవత్సరాలు చూశాము. అప్పటి మంత్రి శ్రీ వి. సి. రంగారావుగారు చాలా సమావేశాలు పెట్టి.. పెట్టి . ఏదో చేశారు. దానిని అధిగమించే విధంగా మన ఈ మంత్రిగారు ఉన్నారు. మళ్లీ అయిదు సంవత్సరాలు తేసుకుపోయే పద్ధతి అవలంబిస్తున్నారు. మీరు ఈ ట్రిబ్యునల్ తీర్పుని ప్రక్కకు పెట్టి, స్పెషల్ లీవు పిటీషన్ ని ప్రక్కకు పెట్టి ఈ నాడు జిల్లాల వారీగా ఎంపికైన వారి లిస్టు మీరు ప్రకటించండి. రిక్రూట్‌మెంటు ఆర్డర్స్ ఇవ్వండి. తరువాత అఖిలపక్షం వారితో సమావేశం జరిపి చర్చించండి. అప్పుడు ఎస్.ఎల్.పి పైగానీ, ట్రిబ్యునల్ తీర్పు పైగానీ ఒప్పించుకొందాము. ఆ సెలక్షన్స్‌లో ఏ ప్రాంతం వారైనా వారి యొక్క ప్రాథమిక హక్కు కోల్పోతే దాని ప్రకారం నిర్ణయం చేసుకోండి. మీరు చేసిన పొరపాట్ల వల్ల వీరు శిక్షను అనుభవించాల్సిన పని లేదు. మీయొక్క పొరపాట్ల వల్ల వారి రిజల్ట్స్ విత్ హోల్డ్ చేసి వారికి అప్పాయింటుమెంటు ఆర్డర్లు ఇవ్వకుండా శిక్షించుతాం అన్నది మంచిది కాదు. దానిని అధిగమించడానికి నిర్ణయం తీసుకోవచ్చు. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలి. ఇంత వరకు వేరే సబ్జెక్టులోకి పోయే ఆవసక్తి లేదు. ప్రభుత్వం ఖచ్చితంగా ఒక నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- గత అయిదు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు తెలుసు. పేద పిల్లలు చదువుకొనే ప్రభుత్వ పాఠశాలలు దాదాపు 4000 లకు పైగా మూతపడి ఉన్నాయి. వారికి విద్యా బోధన చేయాలన్న ఉద్దేశ్యంతో 22 వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీంతో జోనల్ సిస్టం అడ్డుగా రాదు. డిస్ట్రిక్ట్ రిక్రూట్‌మెంట్ జరిగింది. ఆ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరిగినప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు కూడా ఉన్నారు పార్టీలూ, 11 20 ప్రభుత్వాలూ మరాయి నేను తమ ద్వారా చెప్పేదేమంటే 22 వేల మందికన్నా యింకా ఆ ఎక్కువ టీచర్స్ కావాల్సి వుంది. ఖాళీలు వుంటే మీరు ఎలా రిక్రూట్‌మెంట్ చేయాలోచూసి వెంటనే రిక్రూట్ చేయండి. టీచర్స్ లేక విద్యార్థులు బాధపడుతున్నారు. కొన్ని చోట్ల పాఠశాలలు మూత వేయబడే పరిస్థితి వస్తోంది. కనుక ఈ విషయమ్మై ఈ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని అలా చేస్తామని చెప్పేవరకూ ఈ రోజు ఈ హౌస్ ప్రొసీడింగ్స్‌ను ముందుకు నడువనియ్యము.

శ్రీ టి. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, నా విజ్ఞప్తి ఏమిటంటే, యిప్పుడు జరిగినటువంటి సెలక్షన్స్ అన్నీ కూడా డి.యస్.సి కమిటీ తరఫున జరిగాయి. జోనల్ వైజ్‌గా జరగలేదు. అందువల్ల దానిని మరింత కాంప్లికేట్ చేసే వైఖరికి పోవడం మంచిది కాదు. డి.యస్.సి.ఏ విధంగా సెలక్షను చేసిందో, ఆరకంగానే రిక్రూట్ చేసుకోండి. దాంట్లోకి మళ్ళీ ఈ జోనల్ సెలక్షన్ దూర్చడం సముచిత పద్ధతికాదు. అది దొంగను దింపి దూలాన్ని ఎత్తుకున్న సామెత అవుతుంది. కనుక ఈ విషయమ్మై ప్రభుత్వం ఆలోచించి చేయాలి. స్పెషల్ లీవ్ పిటిషన్ పేరుతో ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పులు అన్నీ ప్రభుత్వం అమలు పరుస్తున్నదా? అలాంటివి చాలా కేసులు వున్నాయి. వాటి జోలికి నేను పోను. నేను చెప్పేది సమస్యను మరింత తీవ్రతరం చేయకండి. డి.యస్.సి పేర జరిగిన రిక్రూట్‌మెంట్స్ దానిపేరనే జరగాలి, జోనల్‌దానితో చేర్చకండి.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- ప్రతిపక్షనాయకులంతా ఒకే విషయాన్ని కోరుతున్నారు. సిక్స్ పాయింట్ ఫార్ములాకు దెబ్బతగులకుండా చూడవలసిన బాధ్యత అధికార పక్షానికి వుంది. వీటికి ముఖ్య కారణం ఈ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోయిన దానిని విరమించుకుని చేయాలి.

(అంతరాయం)

ఈరోజున రామచంద్రరావుగారు ఉన్నారు. ఏదైతేనేం యింకో 5 సంవత్సరాల కాలయాపన చేయకండి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలోని ఫలితాలు సిటీలో సున్నా శాతం వున్నాయి. గ్రామాలలో 25 శాతం కన్నా ఎక్కువ ఫలితాలు రావడం లేదు. వెయ్యి కోట్లకు పైగా డబ్బు ఖర్చు పెట్టడం ప్రభుత్వం వంతుగా కనిపిస్తోంది తప్ప ఫలితాలు మాత్రం సంతృప్తికరంగా లేవు. కారణాలు ఉపాధ్యాయులు లేక పోవడమే. కనుక సిక్స్ పాయింట్ ఫార్ములాను దెబ్బతీయకుండా సమస్యను పరిష్కరించాలని మా డిమాండు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఈ సభలో వుండే సభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. అయితే సమస్యను సింప్లిఫై చేయడం కరెక్టు కాదు. ఒకరు జిల్లా సెలక్షను కమిటీ యిచ్చిన దానిని చేయాలి అంటారు. ఎ.పి.ఎ.టి. జడ్జిమెంటును వదిలి మనం ఎలాగుంటుందన్న దాన్ని గురించి మనం ఆలోచించాలి. సుప్రీం కోర్టులో వున్న ఎ.పి.ఎ.టి. కేసును గూర్చి ఎస్.ఎల్.పి. ఫైల్ చేసిన దానిని విత్ డ్రా చేసుకోండంటున్నారు. నేను ఒక్కటే చెపుతున్నాను. మా ప్రభుత్వం క్లీన్‌గా వుంది. రేపు సంవత్సరం స్కూల్స్ రీ–ఓపెన్ అయ్యేలోపు టీచర్స్‌ను సెలెక్టు చేయాలనుకుంటున్నాము. టీచర్స్‌ను డి.యస్.సి కమిటీ వారు సెలక్టు చేసిన వారిని తీసుకోగలిగితే అలాగే తీసుకుందాము. అయితే పాఠశాలలు మూతపడకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపైనా వుంది. విద్యాసాగర రావుగారు ఈ సమస్య యిక్కడే యిప్పుడే తేలాలి అంటున్నారు. శ్రీ రాజేశ్వర రావుగారు మాట్లాడుతూ ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి అడ్వకేట్ జనరల్‌ను కూడా రమ్మనండి, లీగల్ ఇంప్లికేషన్స్ చూద్దాం అంటున్నారు. సమస్యను పరిష్కరించాలనే ఈ ప్రభుత్వం క్లీన్‌గా, అరమరికలు లేకుండా యిక్కడ వుంది. తప్పకుండా సమస్య పరిష్కారం చేద్దాము. ఆల్ పార్టీ మీటింగు పెట్టుకుని మనకు తెలిసిన, తోచిన లీగల్ యింప్లికేషన్స్‌ను స్టడీచేసి చూద్దాం. ఆప్రక్క వారూ, ఈ ప్రక్కవారూ అన్నట్లుగా ఎ.పి.ఎ.టి.ని కాదని మనం పెట్టుకుంటే మళ్లీ ప్రెసిడెంట్ ఆర్డర్ వుంది. జోనల్ రెగ్యులేషన్స్ వున్నాయి. సిక్స్ పాయింట్ ఫార్ములా వుంది. మనం యివన్నీ చూసుకోవాలి. ఈ ఇంప్లికేషన్స్ అన్నీ స్టడీ చేసి కరెక్టు డెసిషన్ తీసుకుందాము. మీటింగు పెట్టుకుని ఫైనల్ డెసిషన్ తీసుకుందాము. ఇక ఈ ఇష్యూను ఇంతటితో ఆపివేసి ఎజెండాలోకి పోవలసిందిగా కోరుతున్నాను

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– మంత్రిగారు మేము ఏదో పరస్పర విరుద్ధంగా సలహాలు యిచ్చినట్లుగా భావిస్తున్నారు. అందుకే యిలా చెపుతున్నాం అన్నట్లుగా అనే పద్ధతి, రెండు మూడు రోజుల క్రితం నుండే వెల్లడిస్తున్నారు. ఈ రోజు కూడా అలాగే అంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. అంటే మేమిచ్చిన సజెషన్‌ను, ఇంతవరకూ జిల్లాల వారీగా సెలక్టు అయిన వారిని అనర్హులుగా ప్రకటించి మళ్లీ యింకొకరిని తీసుకోమని చెప్పినట్లుగా అర్థం చేసుకున్నారు. అదే కాదు. ఆ ప్రాసెస్ అయిపోయింది. వారికి, వారి కుటుంబం వారికీ జీవితంలో హామీ కావాలి. అష్యూరెన్స్‌కావాలి. ఇక్కడ మీరు పొరపాట్లు చేసి వున్నట్లయితే వాటికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోండి. ఏమైనా ఎక్కువ తక్కువలుంటే సరిదిద్దుకోండి. మళ్లీ కావలసి వుంటే రిక్రూట్ చేసుకోవచ్చు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ రిపోర్టు ప్రకారం, సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం వారికి న్యాయం చేయండి. జిల్లాలవారీగా సెలక్టు అయిన వారికి, యింకా ట్రిబ్యునల్ ఆర్డర్ రాలేదు. అసలు వారు ఈ ఆర్డరు రాకముందే ఓరల్ టెస్టులో సెలక్టు అయి వున్నారు. అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ రావలసిన టైములో అవి రాక– మీరు ఆపివేశారు. వాళ్ల భవిష్యత్ గురించి మాట్లాడుతున్నాము. వారి భ[illegible]ర్ణయించండి. తరువాత మీరు చేసిన రీజినల్ జోనల్

పొరపాట్లను అఖిలపక్ష సమావేశంలో చర్చించుకోండి; అందులో మళ్ళీ రిక్రూట్ చేయండి. విద్యార్థులు ఎక్కువ మంది వున్నారు. ఉపాధ్యాయులు ఎక్కువ మంది కావాలి; చాలా సంద్భాలలో అధికారులతో మంత్రిగారు సంప్రదిస్తున్నారు. ఒక మంత్రిగారివ్వవలసిన దానికి యింకో మంత్రి సమాధానం యిస్తున్నారు; ముఖ్యమంత్రిగారు యింకో మంత్రిగారికి చెప్పమని అటాచ్ చేశారు; ఈ సమాధానం మళ్ళీ రేపేమౌతుందో తెలియదు. కనుక ముఖ్యమంత్రిగారు సభలోకి రావాలి; ఆయనను పిలిపించి సమస్యను పరిష్కరించండి; భవిష్యత్తుకు సంబంధించిన విషయం యిది; తరువాత చట్టబద్ధమైన ప్రతిబంధకాలనూ మనం చర్చించుకుని పరిష్కరించుకోవచ్చు;

11:30 శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- విద్యాసాగరరావు గారూ మీకు ఎంత ఆవేదన వుందో అంతకన్నా ఎక్కువ ఆవేదనే నాకు వుంది; సందేహం అక్కరలేదు; అయితే యింతకు ముందు మనం చెప్పినట్లు ఎ.పి.ఎ.టి.కి పోయిన వాళ్ళు అంతా ఈ డి.యస్.సిలో ఉద్యోగాలు రానివాళ్ళే; డి.యస్.సి.లో సెలక్టు అయి ఓరల్ యింటర్వ్యూ అయి యిక ఆర్డర్స్ అందుకోవడానికి సిద్ధంగా వున్నవారే; ఇంతలో వీరు ట్రిబ్యునల్‌కు వెళ్ళడం జరిగింది. విద్యాసాగరరావుగారు చెప్పడం మీరు యిప్పుడు చేయండి; రేపు కన్‌టెంప్టు వచ్చిన మళ్ళీ మీరే చూసుకోండి; పనిష్మెంట్ మీకు, క్రెడిబిలిటీ పోతే మీకు పోతుంది కాబట్టి ముందు చేయండిలా వుంది; అయితే యిది మంచి పద్ధతి కాదు; నేను మీరు చెప్పిన సజషను పరస్పర విరుద్ధం అయిందని అనలేదు. మీ అభిప్రాయం మీరు చెప్పారు. ఇవి లీగల్ ఇంప్లికేషన్స్‌తో కూడినవి. బాగా స్టడీ చేయాలి, కరెక్టు డెసిషన్ తీసుకోవాలి. నేను ఓపెన్ మైండ్‌తో చెపుతున్నాను. అన్ని పార్టీల వారినీ పిలిచి, అడ్వకేట్ జనరల్‌ను పిలిచి మీటింగు పెట్టుకుని, ఈ అసెంబ్లీలోగా డెసిషన్ తీసుకుందాము. అంతేగాని యిక్కడే, ఈరోజే కావాలనడం మంచిదికాదు. రేపురాబోయే ఎకడమిక్ ఇయర్ జూన్ నుంచి స్టార్టు అవుతుంది. కాబట్టి జూన్ లోపల ఉపాధ్యాయ పోస్టులు అన్నీ భర్తీ చేస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:- The House is adjourned for fifteen minutes for tea-break.

(The House then adjourned at 11-32 AM for tea-break)

సభ టీ బ్రేక్ అనంతరం తిరిగి మధ్యాహ్నం 12.05 గం.లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ ఫర్ కమర్షియల్ టాక్సెస్ మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, మా వైపు చూడండి.

Mr. Speaker:- I have to complete the Bill. Please obey the Chair. First I request Mr. N. Raghavareddy to move the Non-official resolution.

శ్రీ పి. నాగేశ్వరరావు:- హౌస్‌ను అబ్‌రప్ట్‌గా అడ్జర్న్ చేసి వెళ్ళడం జరిగింది. మాకు సరియైన సమాధానము రాలేదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I request all the Members to take their seats. Please co-operate with the Chair because very important business is there. Already the Government has committed that it is going to meet. Government has already come forward to hold a meeting. What more you want? జనార్ధనరెడ్డి గారూ చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రూలు 304 క్రింద టీచరు ఖాళీ పోస్టులను భర్తీ చేసే విషయమై డిస్కస్ చేసేటప్పుడు స్పీకరుగారు అబ్‌రప్ట్‌గా అడ్జర్న్ చేసి వెళ్ళారు. 22 వేల మంది టీచరు పోస్టుల ఖాళీలను నింపుటకు గాను వాళ్ళకు రిటెన్ టెస్ట్ అయిన తరువాత, ఇంటర్‌వ్యూ కూడా అయిపోయింది. వాళ్ళకు ఎపాయిట్‌మెంట్ ఆర్డర్సు ఇచ్చే సమయంలో కోర్టుకు వెళ్ళడం జరిగింది. పేద విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్ళలో చదువుతున్నారు. ఇప్పటికే టీచర్సులేక ప్రభుత్వ స్కూళ్ళు మూతపడి వున్నాయి. వాళ్ళకు చదువులులేక ఇబ్బందులు పడుతున్నారు. భావి పౌరులైన విద్యార్థులు స్కూళ్ళు మూతపడి వుండడంవల్ల, దుర్వ్యసనాలకు లోనయ్యే ప్రమాదముంది. ఇది ప్రాముఖ్యతగల విషయం కాబట్టి, వెంటనే టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను. ముఖ్య మంత్రిగారితో జవాబు ఇప్పించాలని కోరుతున్నాను.

Mr. Speaker:- Already the Minister has replied. There is no need for the Hon'ble Chief Minister to come over here.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇంతకు ముందే సభలో పరిష్కార మార్గం లేకుండానే, తృప్తికరమైన సమాధానము లేకుండానే. సభను వాయిదా వేసి వెళ్ళారు. We are very much particular about it. 22 వేల మందిలో ఎవరికైతే ఇంటర్‌వ్యూ అయిందో వారిని ఎప్పాయింట్ చేసుకోవడం కోసము లీగల్ హార్డిల్స్ ఏమైనా

వుంటే దాన్ని పరిష్కారము చేయాలని కోరుతున్నాను. కానీ సుప్రీం కోర్టు తీర్పు రావాలంటే ఇది ఇప్పట్లో పరిష్కారము కాదు. వచ్చే సంవత్సరానికల్లా, టీచర్సు వుండాలి. అంతేకానీ మరల రిటెన్ టెస్ట్ పెట్టి, ఇంటర్వ్యూ జరపడానికి చేసే ప్రయత్నం ఆపాలని మనవి చేస్తున్నాను. లీగల్ హాడ్‌ల్స్ వుంటే, ఎ.పి.అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పుపై లీగల్ కాంప్లికేషన్స్ వుంటే వాటిని స్టడీ చేయటానికి ముఖ్య మంత్రిగారి చాంబరులో అడ్వకేట్ జనరల్‌ని విత్ ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో సోమవారము సమావేశాన్ని ఏర్పాటు చేయండి. మేము తృప్తిపడితే వుయ్ లీవ్ ఇట్. పరిష్కారము కాకపోతే We will agin bring this subject here. మేము దీనికి అంగీకరిస్తున్నాము. దయచేసి అటువంటి కేటగారికల్ ఎస్యూరెన్స్ ఇస్తే మేము కో ఆపరేట్ చేస్తాము. లేకపోతే we have to go on record about ohter things.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– రాష్ట్రములో ఉపాధ్యాయులను నియమించక ఇప్పటికే చాలా కాలాతీతమై పోయింది. ఇది చాలా తీవ్రమైన సమస్యగా అనేక సారులు దీనిపై చర్చ జరిగింది. ఏదో పరిష్కారమార్గం దొరికింది కదా అని అనుకుంటే మరల దీనిపై కాంప్లికేషన్స్ వచ్చాయి. దీనిపైన ప్రభుత్వము సరియైన వైఖరి అవలంభించడం కోసము ఇందాకా చెప్పినట్లుగా అన్ని పార్టీల నాయకులను పిలిచి, సి.ఎం. ఛాంబరులో ఏవైతే లీగల్ కాంప్లికేషన్స్ వున్నాయో వాటిని చర్చించి సరియైన పద్ధతిలో ప్రభుత్వము పరిష్కారము చేయాలి. చేస్తుందని నేను ఆశిస్తున్నాను. లేకపోతే మా ఆందోళన మాత్రం వుంటుందని మనవి చేస్తున్నాను.

12.10 మ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ సమస్య గురించి మీ దృష్టికి నేను ఒకటి తీసుకువస్తున్నాను. నాగేశ్వరరావుగారు మీటింగు పెడతారు అన్నారు. ఈ 22 వేల మందికి పైగా ఉన్నటువంటి నిరుద్యోగ యువకులకు ఒక అవకాశం వచ్చింది. రిటెన్ టెస్ట్ అయిపోయింది, ఓరల్ టెస్ట్ అయిపోయింది, అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ రాలేదు. ఇందులో ఏ ఒక్కరికి ఏజ్ బార్ అయినా నాగేశ్వరరావుగారు కాని, నేను కాని, మీరు కాని ఎవరూ ఏమీ చేయలేము. వారి జీవితాలు సర్వనాశనం అయ్యే పరిస్థితి ఉంది. ఈ ప్రశ్న రాకముందే గతములో జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. మంత్రిగారు కూడా దానిలో స్పందించారు. రోజూ వచ్చేటటువంటి సమస్యలు వేరు. వేలాది మంది ఉద్యోగాలకు సంబంధించినటువంటి అంశం ఇది. దీని మీద ఇదివరకే వారు ఒక నిర్ణయం తీసుకొని ఉండవలసింది. ప్రతిపక్షాలతో సమావేశమో, లేక అధికారులతో సమావేశమో పెట్టుకొని నిర్ణయం తీసుకొని ఉండవలసింది. ఈ రోజు 304 జవాబు ఇచ్చేటటువంటి పరిస్థితి రాకముందే ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో మిగతా ప్రొసీడింగ్స్ అన్నీ వాయిదా వేసి ప్రభుత్వం నిర్ణయం చేయాలి. ఈవేళ కాకపోతే ఎంతో మంది భవిష్యత్తు, ఏజ్ బార్ అయితే అది సరిదిద్దే అవకాశం లేదు. రెండు మాసాలు అంటున్నారు. గవర్నమెంటు ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నా ఇప్పటికీ తీసుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సభకు వచ్చి చెపితే అది చట్టం అయిపోతుంది...

(ఇంటరప్షన్స్)

అది చట్టం అయిపోతుంది అంటే మంత్రులు భయపడుతున్నారు. వారు ఒక మాట చెపితే అయిపోతుంది. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఒక్క రోజు ఆలస్యం చేసినా కొన్ని వందల నుంచి భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉంది. అవదని మీరు చెప్పండి. వరంగల్లు జిల్లాకు సంబంధించినది ఉంది. అక్కడ మీరు నోటిఫై చేశారు. ఎన్నో వేకెన్సీలు అక్కడ ఉంటే మీరు అన్నీ నోటిఫై చేయలేదు, తక్కువ నోటిఫై చేశారు...

Mr. Speaker:- Give me suggestions.

Sri Ch. Vidyasagar Rao:- I am giving my suggestions to the Hon'ble Speaker.

Mr. Speaker:- you have to co-operate with the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మా రెస్క్యూకి మీరు రావాలి. ముఖ్యమంత్రిగారిని సభకు రప్పించి ఒక అస్యూరెన్స్ ఇవ్వమనండి.

Mr. Speaker:- We cannot do that.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మూవ్ చేసే ముందు ఒక చిన్న అవకాశం ఇవ్వండి. ఒక విషయం ప్రధానంగా మంత్రివర్యులకు, చంద్రబాబునాయుడుగారికి మనవి చేస్తున్నాను. ఇంతవరకు జిల్లా పరిషత్తులలో కాని, మండలాలలో కాని, లోకల్ బాడీస్‌లో కాని లోకల్ కేడర్‌ను నియమించలేదు. లోకల్ కేడర్‌గా చేయలేదు. మరి ఇది ఎట్లా వస్తోందో నాకు అర్థం కావడం లేదు. దీనిని ఒక సందర్భములో జిల్లా అని ఇంకో సందర్భములో జోనల్ అని చెప్పే పద్ధతి వచ్చింది. గవర్నమెంటు ఉద్యోగాలలో ఎప్పుడూ కూడా ఇది చేయలేదు. చేయకపోగా ఈ పేళ చేస్తామని చెపుతున్నారు. ఆ చేస్తామన్నది ఎప్పుడు - పూర్తిగా సెలక్టు అయినాక ఈ స్టేజీలో చేయడం, ఇప్పుడు మీరు జోనల్‌కి రిక్రూట్ చేస్తే కొత్త పంచాయితీలు వస్తాయి. ఒక జిల్లావాడిని ఇంకో జిల్లాలో అప్పాయింట్ చేసే సందర్భాలలో ఇది పెద్ద గొడవలకు దారితీస్తుంది అని గుర్తించవలసిన అవసరం ఉంది. ఇది కావాలని లేవనెత్తిన సమస్యగా ఉంది. దీని కాంప్లికేషన్స్, ఇంప్లికేషన్స్ సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఫ్లోర్ లీడర్స్‌తో పాటు ఉపాధ్యాయ సంఘాలను కూడా పిలవండి. వారు కూడా ఈ సమస్యల మీద ఆందోళన చేసి ఉన్నారు. మీరు వారిని కూడా సోమవారం పిలిస్తే మంచిది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మా అభిప్రాయం చాలా స్పష్టముగా చెప్పాము. మేము మాట్లాడేటప్పుడు [illegible]

స్పష్టముగా చెప్పారు. జూన్ మాసంలో స్కూల్స్ తెరిచేటప్పటికి మేము ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. దానిలో ఒక షరతు పెట్టారు. వివిధ ప్రతిపక్ష నాయకులతో ఒక ఆల్ పార్టీ మీటింగు పెడతామన్నారు. ఇప్పటికిప్పుడే నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మేము అన్నాము.

Mr. Speaker:- How is it possible?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీ ఉదార స్వభావం పెరుగుతుంది. మీరు పెద్ద మనసుతో వచ్చినట్లుగా ఉంటుంది. పట్టింపులకు పోవద్దు. ఇప్పుడు సుప్రీం కోర్టులో లీవ్ పిటిషన్ పెట్టారు. దానిని వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి. ఇంకోరకంగా పోయినట్లయితే ఇంకో రకమైన భావన వస్తుంది. టీచర్స్‌కి వేరే ఉద్దేశం వస్తుంది. మీరు జూన్ మాసములో ఎట్లాగా తీసుకుంటారని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడే ఈ సభలో ప్రకటన చేస్తే బాగుంటుంది. లీగల్ కాంప్లికేషన్స్ ఏవయినా ఉంటే, జోనల్‌లో వచ్చే ఇబ్బందులు, సిక్స్ పాయింట్ ఫార్ములా ఉంటే తరువాత మార్చుకోండి. మీరు దీనిని వెంటనే ఈ సభలోనే ఇప్పుడే ప్రకటన చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంతకుముందు మీరు లేరు, డెప్యూటీ స్పీకర్‌గారు ఉన్నారు. నేను చెప్పాను.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారిని పిలవండి....

Mr. Speaker:- You cannot demand. గవర్నమెంటు తరపున ఎవరు చెప్పినా కూడా. It is binding on the entire Cabinet. Please resume your seat. I am not allowing you. గవర్నమెంటు తరపున ఒక మంత్రి చెప్పినా. It is binding on the Government. It is collective responsibility of the entire Cabinet.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఈ రోజు రాఘవరెడ్డిగారు మిగిలిన వారు చెప్పినప్పుడు ఒక విషయం నేను సభ దృష్టికి తేదలిచాను...

శ్రీ కె. భూపిరాజు:- అధ్యక్షా...

Mr. Speaker:- I am not permitting you to seek any clarifications or put any questions.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- చెప్పనివ్వండి.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా...

Mr. Speaker:- I am not permitting you. Please resume your seat. ఫ్లోర్ లీడర్స్ అడిగిన దానికి చెపుతున్నారు. మినిస్టర్‌గారిని చెప్పనివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక నిముషం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:-నో, అయనను చెప్పనివ్వండి. I will come to you later.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇప్పుడు కోదండరెడ్డిగారు పట్టింపులకు పోతున్నారు అన్నారు. మాకు ఏమీ పట్టింపులు లేవు. మేము చాలా క్లియర్‌గా ఉన్నాము. సమస్యను ఇక్కడ పరిష్కారం చేయగలిగితే సమాధానం చెప్పి పరిష్కరించేవారము. రాఘవరెడ్డిగారు ఒక మాట చెప్పడం జరిగింది. మీరు ఎ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్ మీద సుప్రీం కోర్టుకి వెళ్ళారు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కి కూడా ఎవరికైతే ఉద్యోగాలు రాలేదో వారు కొంతమంది వెళ్ళారు. ఇప్పుడు సమస్య ఏమిటంటే రిటెన్ టెస్ట్ ఫైనలైజ్ అయింది, ఓరల్ టెస్ట్ కూడా అయింది. ఎ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్‌లో వారు ఓరల్ ఎగ్జామినేషన్ కాలేదని చెప్పి జడ్జిమెంట్ ఇచ్చారు. అది వాస్తవం కాదు. అది ఒక సమస్య ఉంది. రెండవ సమస్య వారు ఏమన్నారు అంటే ఏవయితే జిల్లా లెవెల్లో మీరు సెలక్ట్ చేశారో అవి జిల్లాలో కాకుండా జోనల్ లెవెల్లో మీరు తీసుకొని అవి జిల్లాలో కాకుండా జోనల్ లెవెల్లో మీరు తీసుకొని- ఈ సెలక్షన్స్ అన్నీ కూడా కాకుండా రీసెలక్షన్ చేసే విధంగా జడ్జిమెంటు ఉంది. అందుకని మనకు ప్రాబ్లమ్ వచ్చింది. ప్రాబ్లమ్ ఏమిటంటే కొంత మంది టీచర్స్ జిల్లా సెలక్షన్‌లో ఉన్నారు ఇప్పుడు. రేపు జోనల్ సెలక్షన్ వస్తే కొంత మంది జిల్లాలో, కొంతమంది జోనల్‌లోను, వారి ట్రాన్స్‌ఫర్స్, సర్వీసు రూల్స్, ఈ ప్రాబ్లమ్స్ అన్నీ వస్తాయి. అవి మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. నేను ఏమంటున్నాను అంటే మాకు పట్టింపులు ఏమాత్రం లేవు, మేము క్లియర్‌గా ఉన్నాము. మీరు అన్నట్లు మేము ఆ సైడ్ ఉన్నప్పుడు ఐదేళ్లు మనము కలిసి పోరాడాము. ఆ రోజు మేము కూడా గవర్నమెంటుకి రిక్వెస్ట్ చేశాము, మీరు చేయండని. నా నియోజకవర్గమైన కుప్పం మారుమూల ప్రాంతములో ఉంది. 50 శాతం టీచర్స్ లేరు ఇప్పటికీ కూడా. నేను కూడా సఫర్ అవుతున్నాను నేను ఎకౌంటబుల్ దానికి. ఆ రోజు నేను అడిగితే పట్టింపులకు పోయి కాంగ్రెస్ గవర్నమెంటు వారు టీచర్స్‌ను రిక్రూట్ చేయకుండా ఐదేళ్లు కాలయాపన చేశారు. ఇది వాస్తవమని చెప్పి ఈ సభ ద్వారా మీ అందరికీ తెలియజేస్తున్నాను. దానిలో ఏమాత్రం

అవాస్తవం లేదు. జరిగిందేదో జరిగిపోయింది. ఈ గవర్నమెంట్ వచ్చి మూడు మాసాలే అయింది. మేము క్లియర్‌గా ఉన్నాం. అయితే ఈ సమస్య జటిలంగా తయారయింది కాబట్టి, మనమందరం కూర్చొని, సోమవారం ముఖ్యమంత్రిగారి ఛాంబర్స్‌లో ఫ్లోర్ లీడర్స్ అందరం, అక్రాస్ ది టేబుల్ కూర్చొని, అడ్వకేట్ జనరల్‌ను గాని పిలిపించుకొని ఈ రాష్ట్రాభివృద్ధి కోసం, టీచర్ల నియామకం కోసం, విద్యార్థుల భవిష్యత్ కోసం, అందరి ఇంటరెస్టు కోసం చర్చించి ఒక ఫైనల్ డిసిషన్ తీసుకొని ప్రతి ఒక్కరం ముందుకు పోదామని మీకు మనవి చేస్తున్నాను. దయచేసి దీనిని కూడ రాజకీయం చేయాలనే ఆలోచన చేయకుండా, ఈ జటిల సమస్యను పరిష్కరం చేద్దాం. మేము ఓపెన్ మైండ్‌తో ఉన్నాం. ఇందుకు మీరంతా కలిసి రండి. ఆ విధంగా ముందుకు పోదామని తెలియచేసుకొంటూ మీ నుండి సెలవు తీసుకొంటున్నాను. 12.20 మ.

శ్రీ కె. బాపిరాజు:- మంత్రిగారు ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి....

Mr. Speaker:- It has been sufficiently answered by the Government. The Finance Minister said that he will convene a meeting on Monday and invite all the Floor Leaders and other Members who are interested. Government is prepared to take action. If you have any grievance after Monday, you can come to me.

శ్రీ కె. బాపిరాజు:- నన్ను కూడ చెప్పనీయండి అధ్యక్షా, చంద్రబాబుగారు ఏమన్నారంటే "ఈ ప్రక్క (ప్రతిపక్షం) 'నుండి మేము పోరాడం" అన్నారు. మేము కూడ ఇప్పుడు అదే చేస్తూంటే, మేము గొడవ చేస్తున్నట్లుగా ఫీల్ అవుతున్నారు. అధ్యక్షా, 1978 ఆ టైమ్‌లో చిత్తూరు జిల్లాపరిషత్‌లోని డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలో ఆయన మెంబర్‌గా కూడ ఉన్నారు. అప్పుడు వారు సెలక్టు చేసిన వారు చక్కగా, హాయిగా పిల్లలకు పాఠలు చెప్పుకొంటూ ఉన్నారు. నేను చెప్పేదేమిటంటే, ఇప్పుడు అయన పెద్ద స్థానంలో ఉన్నారు, కాబట్టి పెద్ద స్థానంలోకి వెళ్లిన తరువాత, చిన్న విషయాలు మరచిపోవద్దని. అర్ధగంటలోనే ఆర్డర్సు ఇచ్చే కెపాసిటీ ఒక్క చంద్రబాబునాయుడుకే ఉంది. ఈ ఇండియాలో ఇంకా ఎవరికి లేదు. అటువంటి కెపాసిటీ ఉన్న వారు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ 22 వేల మందికి అపాయింట్‌మెంట్ ఇచ్చి ఉంటే, ఈ రోజున ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు తీర్పులు వచ్చేవి కాదు. దాని గురించి వారు ఆన్సర్ చెప్పలేదు. ఆన్సర్ చెప్పలేకపోతే, I don't mind. I leave it to your gesture.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను పెద్ద పెద్ద అభ్యంతరాలు చెప్పడం లేదు. ఇందులో ఒక పాయింట్ చెపుతాను. 22-1-1995వ తేదీన ట్రిబ్యునల్ జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత...

Mr. Speaker:- Let us not go back.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఓన్లీ ఒన్ పాయింట్ సార్. జిల్లా సెలక్షన్ కమిటీలు కాకుండా, ఈ జోనల్ పద్ధతితో సంబంధం లేకుండా, 1:3 నిష్పత్తిలో సంబంధం లేకుండా ఇప్పుడు జరిగిన సెలక్షన్ అంతా క్యాన్సిల్ చేసి, మళ్లీ రీ-నోటిఫికేషన్ ఇస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టులో ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- సోమవారం మీటింగ్ పెడతామనీ చెప్పారు కదా ఆ మిటింగ్‌లో మీరు అన్ని విషయాలు మాట్లాడండి. రాఘవరెడ్డిగారు, మీరు నాన్-అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా,...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఏ.జి. నోటిఫికేషన్ క్యాన్సిల్ చేసి, ఫ్రెష్ నోటిఫికేషన్ ఇస్యూ చేస్తామన్నారు అధ్యక్షా.

Mr. Speaker:- Government has sufficiently answered. Please co-operate with the Chair to take up the remaining business which is very important.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఓన్లీ వన్ క్లారిఫికేషన్ సార్. మంత్రిగారు మీటింగ్ పెడితే పెట్టమనండి నాకు అభ్యంతరం లేదు కానీ అధ్యక్షా, ఎస్.ఎల్.పి., ఎ.పి.ఎ.టి. ఏదైనా ఉన్నప్పటికీ, ఎవరయితే రిటన్ టెస్ట్‌లో పాస్ అయి, ఓరల్ టెస్ట్‌లో పాస్ అయ్యారో వారందరికీ కూడ ఏజ్ బార్ అయినప్పటికీ ఖచ్చితంగా ఉద్యోగావకాశాలు కల్పించాలి. రెండవది ఏ.జి. చెప్పిన రీ-నోటిఫికేషన్ గురించి...

మిస్టర్ స్పీకర్:- సోమవారం మీటింగ్‌లో మీరు అవన్నీ డిస్కస్ చేయండి. Please tell me can any Goverment take decisions on the spot? You are an advocate.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సోమవారం దాకా ఎందుకు ఆగాలి సార్? ఇప్పటికే మూడు మాసాలైంది. మూడు మాసాలు అయినప్పటికీ మీరు ఎట్టి నిర్ణయం తీసుకోక, ట్రిబ్యునల్ జడ్జిమెంట్ అని, ఎస్.ఎల్.పి. అని చెప్పి, ఉద్యోగాలివ్వకుండా డబ్బు ఆదా చేసుకోవడానికి తప్ప మరొకటి కాదు.

Mr. Speaker:- Please co-operate. I am not allowing. Allow Mr. Raghava Reddy. You have discussed sufficiently. Government is going to hold a meeting on Monday. In that meeting you can discuss everything. రాఘవరెడ్డిగారు మూవ్ చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో భూసంస్కరణకు సంబంధించి...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు చెపుతున్నారు రెండు రోజులు ఎందుకు ఆగాలని. కాని వారు, మేము అందరం కూడ అయిదు సంవత్సరాలు పోరాడినా, కాంగ్రెస్ వాళ్ళు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టలేదు. ఈ అయిదు సంవత్సరాల్లో పరిష్కరించుకోలేకపోయాం. కాని మీరు ఈ రెండు రోజుల్లోనే ఏదో అయిపోతుందని బాధ పడుతున్నారు. మీరు చెప్పిన పాయింట్స్ అన్నీ మనం మీటింగ్‌లో మాట్లాడుకొందాం. అన్నీ పరిష్కరించుకొందాం. సోమవారం లోపల ఏమీ జరిగిపోదు. టీచర్స్‌ను రిక్రూట్ చేసేందుకు ఏ చర్యలు తీసుకోవాలో, ఆ చర్యలన్నీ తీసుకొందాం. ఏక్‌బార్ విషయం కూడ చర్చించుదాం. దయచేసి కోఆపరేట్ చేయండి. ఈనాడు దీనికంతటికీ కారణం కాంగ్రెస్ వాళ్ళు చేసిన తప్పే. విద్యార్థులు ఎంతో బాధపడుతున్నారు. విద్యాప్రమాణాలు పడిపోయాయి. మేము క్లియర్‌గా చెబుతున్నాము-సోమవారం మీటింగ్‌లో అన్నీ మాట్లాడుకొందాం, సమస్యలు పరిష్కారం చేసుకొందాం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్.. చిన్న మాట. సభా కార్యక్రమాలు సాగేటట్లు కోఆపరేట్ చేయండని అన్నారు. సార్-అంతరాయం కల్గించడం మా ఉద్దేశ్యం కాదు. కాని ప్రభుత్వానికి ఫైనల్‌గా నేను చెప్పేది ఏమిటంటే, అవసరమయితే ఆర్డినెన్స్ తీసుకొని వచ్చి రిక్రూట్ చేయండి. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ 22 వేల మంది టీచర్ల నియామకంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. ఈవేళ శాసనసభలో కూడ విఫలమయింది. రేపు కూడ నమ్మకం లేదు. ఈ ప్రభుత్వ ఆలోచన విధానానికి, అసమర్థత వైఖరికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(బి.జె.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారు మూవ్ చేయండి...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్ ఒక చిన్న విషయం...

మిస్టర్ స్పీకర్:- ఐ యామ్ నాట్ అలౌయింగ్ ఎనీబడీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మా పార్టీ గురించి చెప్పితే, మమ్మల్ని చెప్పనీయారా? ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్:– ఐ యామ్ నాట్ అలౌయింగ్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చంద్రబాబునాయుడు మాట్లాడింది రికార్డుల నుండి తొలగించండి. అయిదేళ్ళు మేము పని ఏమి చేయలేదంటున్నారు.

శ్రీ కె. బాపిరాజు:– అసలు నోటిఫికేషన్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ 5 సంవత్సరాల్లో ఏమి చేసిందో, ఏమి చేయలేదో తరువాత విషయం. అయితే మీరు వచ్చిన మూడు మాసాల్లోనే ప్రజలు ఇచ్చిన తీర్పును జ్ఞాపకం పెట్టుకోండి. సార్ నేను మనవి చేసేదేమిటంటే, ఈ అయిదు సంవత్సరాలకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. వారి హాయంలో టీచర్స్ పోస్టులు భర్తీ చేయకపోతే, ఖాళీగా పెట్టితే, రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, 22 వేల టీచర్స్ పోస్టులను భర్తీ చేయడానికి మేము అన్ని ప్రయత్నాలు చేయడం జరిగింది. అధ్యక్షా, ఒకే రోజులో 22 వేల పోస్టులు భర్తీ చేయాలంటే ఒకటి, రెండు రోజుల్లో కాదు, దానికి టైమ్ పడుతుంది. మీకు అధికారం ఇచ్చింది అయిదు

12.30 మ. సంవత్సరాలకు. అలా అని ఆలస్యం చేయకుండా వెంటనే పోస్టులను భర్తీ చేయాలి నేను మనవి చేసేది మా కాంగ్రెస్ గవర్నమెంట ఉన్నప్పుడు ప్రజల సమస్యలు బాగా తెలుసుకున్నాము. వాటిని తీసుకోవడం జరిగింది. ఈ 22 వేల మంది టీచర్స్ సమస్య కూడా తీసుకున్నాము. తప్పు దోవ పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు వచ్చి జవాబు చెప్పాలి. అప్పటి వరకు డిస్కస్ చెయ్యవద్దు. 22 వేల మంది టీచర్స్‌ని రిక్రూట్ చెయ్యాలి. సి.యం.గారు చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ జనార్ధన్ రెడ్డిగారు చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఉన్నప్పుడు ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద ఒక్క జి.వొ.తో 27 వేల పోస్టులు భర్తీ చేసిన ఘనత దక్కించుకుంది. డి.యస్.సి.లో సెలెక్షన్ పెట్టి వేల పోస్టులు శాంక్షన్ చేశాము. రెండు సార్లు రిక్రూట్‌మెంట్ అయింది. మీరు వచ్చిన 5 సంవత్సరాలలో ఒకేఒక సింగిల్ పోస్టుకి అయినా రిక్రూట్ చేసినట్లయితే నేను దేనికయినా సిద్ధంగా ఉన్నానని తెలియచేస్తున్నాను. రికార్డు ఉంది చూడమనండి. విద్యా ప్రమాణాలను దెబ్బ తీసి 5 సంవత్సరాలు స్వార్ధ రాజకీయాలు చేసుకుని తిరిగి మొసలి కన్నీరు కారుస్తారా? ఇది కరెక్టు కాదు. సోమవారం నాడు కూర్చుందాము. సమస్య పైన వారికి నిజంగా శ్రద్ధ ఉంటే దయచేసి సమావేశానికి వచ్చి చెప్పమనండి. లేదు ఇట్లాగే గొడవ చేస్తామంటే చెప్పేదేం లేదు. వారికే వదిలేస్తున్నాను. అన్ని విషయాలూ ప్రజలు గుర్తు చేసుకోవాలనే, అన్ని విషయాలు ప్రజలు గమనించాలనే ప్రజలందరికీ ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– చంద్రబాబు నాయుడు కూడా గతంలో జిల్లా సెలెక్షన్ కమిటీలో ఉన్నారు. ఇప్పుడు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారిని పిలవండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండ రెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– దయచేసి కోఆపరేట్ చెయ్యండి. బిజినెస్ చాలా ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :– అధ్యక్షా, ... వారిచ్చిన ఉద్యోగాలు పర్మనేంట్ చేసింది మా ప్రభుత్వం. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో టెంపరరీ పోస్టులిచ్చింది. రు. 390 కన్‌సాలిడేటెడ్‌గా ఇచ్చి చేసింది మేము వారిని పర్మనెంట్ చేశాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఒక లక్ష మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఒక్కరికీ ఇవ్వలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :– మాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు :– ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– నేను ఎలవ్ చెయ్యడం లేదు. బాపిరాజుగారు బిల్లు మీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :– మాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నో, నో, కూర్చోండి. ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉన్నాయి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక అనుమానం ఉంది.

మిస్టర్ స్పీకర్:- మీ డౌట్ ఏమిటి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- రిక్రూట్‌మెంట్ ఎట్లా ఉందంటే వారు ఉన్నప్పుడు హౌసింగ్ కార్పొరేషన్‌లో 3 వేల మందిని...

(ఇంటరప్షన్స్)

టీచర్స్‌ను రు. 390 చొప్పున టెంపరరీ రిక్రూట్‌మెంట్ చేస్తే అట్లాగే హౌసింగ్ కార్పొరేషన్‌లో సిబ్బందిని కూడా టెంపరరీగా పెడితే వారు చేసిన పాపాలు అన్నీ మేము తుడిచిపెట్టాము. మేము వారందరినీ పర్మనెంట్ చేశాము, హౌసింగ్ కార్పొరేషన్, టీచర్స్ సిబ్బంది విషయంలో 6 వేల మందిని రిక్రూట్ చేశారు. బాండెడ్ లేబర్‌గా రిక్రూట్ చేశారు. వారిని విముక్తి చేశాము. వారు చేసిన పాపాలను దూరం చేశాము.

మిస్టర్ స్పీకర్:- నేను ఎలవ్ చెయ్యడం లేదు. దయచేసి కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- అధ్యక్షా, సర్, సర్...

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- సి.యం.ను పిలవండి.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- మీరు వినాలి అధ్యక్షా, అడ్వకేట్ జనరల్ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఇవన్నీ రద్దు చేస్తామని చెప్పారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను ఎలవ్ చెయ్యడం లేదు. సోమవారం మీటింగ్ ఉంది అప్పుడు డిస్కస్ చేసుకోవచ్చు.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- ఇవన్నీ రద్దు చేస్తామని చెప్పారు.....

మిస్టర్ స్పీకర్:- పరిస్థితి అర్థం చేసుకోవాలి. ఇంపార్టెంట్ బిల్స్ ఉన్నాయి. పూర్తి కావాలి. దయచేసి అందరూ కూర్చోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- చిన్న అనుమానం ఉంది. వినండి. తమరు వినకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి మీరు కోఆపరేట్ చెయ్యకపోతే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 22 వేల మంది టీచర్స్ సమస్య. సి.ఎం.ను పిలవండి.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- దయచేసి మా అనుమానం నివృత్తి చెయ్యండి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. కోఆపరేట్ చెయ్యాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- సి.ఎం.గారిని పిలవండి.

Mr. Speaker:- I cannot call. You have sufficiently said. Please take your seats.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- మా అభిప్రాయం వినండి. అడ్వకేట్ జనరల్ స్వయంగా విశాఖపట్నంలో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఇవన్నీ రద్దు చేస్తామని అన్నారు. మా అనుమానం నివృత్తి చేసే బాధ్యత మీపై ఉంది.

(ఇంటరప్షన్స్)

ఒక మాట చెబితే అయిపోతుంది కదా? తరువాత ఏమయినా నిర్ణయం తీసుకోండి. గౌరవ మంత్రి చంద్రబాబు నాయుడుగారు అన్నారు. సోమవారం నాడు అడ్వకేట్ జనరల్‌ను పిలిచి, పార్టీ లీడర్స్‌తో మాట్లాడుతాము అన్నారు. అడ్వకేట్ జనరల్ స్వయంగా ఒక పత్రికా సమావేశంలో ఇవన్నీ రద్దు చేస్తాము అని మాట్లాడితే...

(ఇంటరప్షన్స్)

వినండి అధ్యక్షా, తరువాత మీరు ఏది చెబితే అదే వింటాము. అందువల్ల మాకు అనుమానం ఉంది. వారిని పిలిచి మాట్లాడితే న్యాయం జరగదని ఉంది. దీని మీద చెప్పమనండి. ప్రభుత్వాన్ని స్పందించమనండి. దాని తరువాత మీకు సహకరించడానికి తయారుగా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్:- నేను ఎలవ్ చెయ్యడం లేదు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు ప్రొటెస్ట్ చేసే అధికారం లేదా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- ప్రొటెస్టు వెల్‌కం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 22 వేల మంది టీచర్స్ పోస్టులకు సంబంధించిన సమస్య. హౌసింగ్ కార్పొరేషన్‌లో...

(అధికారపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

(బెల్)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ప్రభుత్వ పాఠశాలలలో ఎంతో మంది బీద పిల్లలు చదువుకుంటున్నారు. వారి భవిష్యత్తును తీర్చదిద్దవలసి ఉంది. మేము మనవి చేసేది మీ టైంలో రు. 390 ఇచ్చి పెట్టిన వారి ఉద్యోగాలు మా టైంలో రెగ్యులరైజ్ చేశాము.

(ఇంటరప్షన్స్)

12.40 మ. ఎంతో మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్ చేస్తే వారిని మేము రెగ్యులర్ వేకెన్సీస్‌లో రిక్రూట్ చేయడం జరిగింది. 22 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని మేము చప్పడానికి ముఖ్య మంత్రిగారితో జవాబు ఇప్పించమని చెబితే పట్టించుకోలేని పరిస్థితి ఉంది. 22 వేల టీచర్ల విషయంలో ముఖ్యమంత్రిగారు అసెంబ్లీకి రాకుండా ఉన్నారు కనుక పిలిపించండి. ఇప్పుడే కోదండ రెడ్డిగారు చెప్పారు అడ్వకేట్ జనరల్ వాటిని రద్దు చేస్తామన్నారని. దీని విషయంలో ఆర్థిక శాఖా మంత్రిగారు ఏమీ చెప్పలేదు కనుక ముఖ్య మంత్రిగారు రావాలని మేము పదే పదే చెబుతున్నా వారు వచ్చి జవాబు చెప్పమన్నా చెప్పడం లేదు కనుక నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెసు పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, సభ్యులు వెళ్లిన తరువాత మాట్లాడడం సభ్యత కాదు. అది మేము చేసిన తప్పు కాదు. తప్పు వారే చేశారు. 5 సంవత్సరాల నుంచీ రిక్రూట్ చేయకుండా ఈరోజు వాళ్ళు వాకౌట్ చేసినా ఈ మూడు నెలల్లోనే నేను చెప్పాను. మనం దీని గురించి డిస్కస్ చేద్దాము, సోమవారం మనం అంతా కూర్చుని డెసిషన్ తీసుకుందామని చెప్పాను. ప్రజలను మోసం చేయడానికి మొసలి కన్నీరు కారుస్తూ బయటకు పోవడం మంచిది కాదు. ఏది ఏమయినా వారి ప్రవర్తన, చిత్తశుద్ధి ప్రజలకే వదిలి పెడుతున్నాను.

## అనధికార తీర్మానం

## భూ సంస్కరణల చట్టంలోని లొసుగులను తొలగించుట గూర్చి:

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అధ్యక్షా, తమ అనుమతితో నేను ఈ అనధి కార తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను.

"బినామీ భూమి లావాదేవీలను నివారించుటకు, జిల్లా కలెక్టర్లు దరఖాస్తుపై పాత కేసులను తిరిగి తెరచుటకు, భూ సంస్కరణల చట్టంలోని లొసుగులను తొలగించుటకు వీలుగా ఆ చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశ పెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

Mr. Speaker:- Resolution moved.

## ప్రభుత్వ బిల్లులు :

## 1. 1995, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (మూడవ సవరణ) బిల్లు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Speaker:- Motion Moved. Now, discussion.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, Andhra Pradesh, under the Telugu Desam Government, in the past and even now, has been a forerunner in the tax reforms. What we initiated during those six and half years has caught the attention of the country. Sir, this is well known everywhere. Now, also we are forerunners in the simplification.

Sir, everybody knows that there are 14 basic rates of tax in our State. These translate into 56 effective rates. I cannot go through the 56 rates. But, I would just bring a few rates to your notice. So that the Hon'ble Members understand very clearly. A basic rate of 1% becomes an effective rate at the highest slab of 3.09% and at the lowest it comes to 1.21%. There are four slabs totally. Like that, a basic rate of 5% at the lowest slab translates into 6.38% effective at the highest of 8.46%. If you take again 10% basic rate it translates into the lowest of 13.64% and the highest at 16.01%. If you take 15% it translates at the lowest into 21.95%, that is consumer based, and the highest at 24.69%. There are altogether 56 effective rates of taxes. All the Committees that have been appointed by the Government have requested for rationalisation of tax structure. The Trade and Industry have also requested for rationalisation of these rates. Even the consumer organizations expressed that the consumer is confused by these 56 effective rates, and they have been talking in terms of rationalisation. Hence our proposal to rationalise the tax. In this respect, we have come up with rationalisation proposal before this House. As a revenue measure we are including the value added concept on a few commodities, viz., Photograph goods, clocks and watches, iron and steel (Safe and Cash Boxes), furniture, garments, electrical goods, cushions, pillows, paints, colours, timber sanitaryware, sanitary pipes electrical goods above 100 rupees, laminated goods paper etc. We have identified some commodities as revenue yielding measure. We would like to bring them to suffer tax under value added system thus capturing tax. This tends to put the unhealthy tax of under-value to stop and selling to sister concerns making it null and void. These items are taxed at different stages. The Small traders were asking for a composite scheme. The Finance Minister, in his speech, also has talked about it. We are introducing a composite scheme upto the turnover of five

lakh rupees. This will help 1,97,209 dealers in the State of Andhra Pradesh. At present the Government has realised a revenue of Rs. 29.48 crores. This will be helpful for them. We are also offering self-assessment upto a turn-over of rupees twenty five lakhs. The number of traders that can avail of this facility will be 43,899. The tax realised from this section of people during the previous accounting year was Rs. 93.67 crores.

Sir, all assesses have been asking for a reduction in the time-limit. When Mr. K. Bapi Raju was in the Oppossition long back he pointed out that four year's time was long period and at that time told the House that if Congress-I was returned to power he would bring it down. When he became Commerical Taxes Minister he has conveniently foregotten that. But, we cannot forget our commitment. I am bringing the assessment period from four years down to three years. We are hopeful that after we complete modernisation in the Commercial Taxes Department we can bring it down even further.

శ్రీ జక్కా వెంకయ్య:- బిల్లొన్ని ప్రతి పాయింట్‌లో విధించే క్యాటగిరిలో చేర్చి ఎగ్జెంప్షన్ ఇచ్చేబదులు దానిని సింగిల్ పాయింట్‌లోకి తెస్తే పోతుంది.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- ఇది తీసుకురావాడానికి కారణం ఉంది. ఒక ప్రక్క జాగేరి ట్రేడ్‌లో చాలా బ్లాక్ మార్కెట్స్ ఉన్నాయి. టికాజ్ ఆఫ్ హై రేట్ టాక్సెస్. ఇంకొక ప్రక్క అన్‌హెల్దీ ట్రేడ్ ప్రాక్టీసెస్ వచ్చాయి, వాటిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో కాషస్‌గా చేశాము. వీరు చెప్పినట్లు లూప్ హోల్స్ విడిచిపెట్టే ప్రశ్న లేదు.

శ్రీ జక్కా వెంకయ్య:- చేనేత పరిశ్రమ చాలా సంక్షోభంలో ఉంది. పత్తి నూలు, చేనేత కార్మికులు నేసే దుస్తుల మీద సేల్స్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ చేయడం లేదా. టోటల్‌గా రెండు
2.10 మ. పైసలకు తగ్గించడం అనేది మ సలహా. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసు కొంటున్నారు వారు మిల్లుబట్టలు తయారు చేసే వారితో కంపిటేట్ చేయడానికి వీలు లేకుండా ఉన్నారు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- హ్యాండ్‌లూమ్ హ్యాండ్ యార్న్‌పైన సేల్స్‌టాక్స్ లేదు. నేను గతంలో వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తీసివేశాను.

శ్రీ జక్కా వెంకయ్య:- ప్రతి హ్యాజరీపైన, డోర్ కర్టెన్స్ పైనా టాక్స్ ఉంది.

Sri P. Ashok Gajapathi Raju:- All handloom products are exempted from sales-tax.

Sri Jakka Venkaiah:- Including Hosiery!

Sri P. Ashok Gajapathi Raju:- Hosiery is not exempted. All ready-made garments are not exempted.

Sri Jakka Venkaiah:- If it is hondloom

Sri P. Ashok Gajapathi Raju:- We have exempted handloom products. We have exempted yankian products. We cannot keep exempting everything Sir.

Chairman:- OK. Carry on.

శ్రీ జక్కా వెంకయ్య:- ఈ లిస్ట్‌లో ఇటువంటివి అనేక అనామలీస్ ఉన్నాయి. వాటిని రేషనలైజ్ చేయాల్సిన అవసరం ఉంది. అందుకని గౌరవ మంత్రిగారు ఏదో హడావిడిగా తీసుకురాకుండా ఒక సెలక్ట్ కమిటీ వేసి వారము రోజులలో అన్నిపార్టీల వారి అభిప్రాయం తీసుకొని చేస్తే బాగుంటుంది. క్లాజువారీ చర్చకి ఇప్పుడు సమయం లేదు. క్లాజు వారి చర్చ జరిగి ఉంటే బాగుండేది. మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు వల్ల కేవలం 25 కోట్ల రూపాయల అదనపు అదాయం వస్తుందని మంత్రిగారు వివరించారు. కానీ ఈ బిల్లులో అన్ని వస్తువులపైన, నిత్యావసర వస్తువులపైగా పన్నులభారం పెంచడం జరిగింది. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ పన్నులు పెంచమని వాగ్దానాలు చేసి ఈ రోజు పన్నులు పెంచినది. సింగిల్ పాయింటు క్రింద టాక్స కలెక్ట్ చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. శ్రీ రాజా చలయ్య సంఘం సిఫారసుల మేరకు ఈ పన్నులను సింగిల్ పాయింటు క్రింద తెచ్చామని అంటున్నారు. ఈ విషయంలో మేము ఏ మాత్రం భేధాభిప్రాయాలు వెలిబుచ్చడం లేదు. గౌరవ మంత్రి శ్రీ అశోక్ గజపతి రాజుగారు ఈ సంఘం చేసిన సిఫారసులు అధ్యయనం చేసే అవకాశం మాకు కల్పించినట్లయితే బాగుండేది. అభినందించే వారము. ప్రభుత్వం ఈ రోజు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా టాక్స్‌లు పెంచుతున్నది. సామాన్య మానవుడికి కావలసిన రోటీ, కప్డా, మకాన్ సమకూర్చలేక పోతున్నది. ఏ వస్తువు పైనా ఈ ప్రభుత్వం టాక్స్ వేయక వదల లేదు. సిమెంటుపై పెంచారు. రూపాయికి పదహారు పైసల చొప్పున పన్ను వసూలు చేస్తున్నారు. ఈ రోజు సామాన్య ప్రజానీకం ఇల్లు కట్టుకొనే పరిస్థితి లేదు. బలహీన వర్గాలకు అర్బన్ ఏరియాలలో ఇచ్చే 13,000 రూపాయలు ఏ విధంగా సరిపోతాయి ఈ సిమెంటు ధర పెంచడం వల్ల అని అడుగుతున్నాను. చింతపండు పైన నాలుగు శాతం టాక్స్ పెంచారు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- నాలుగు శాతం తగ్గించాము.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అగ్గిపెట్టెలపై తొమ్మిది పైసలు పెంచారు. కర్పూరము, అగరబత్తులపైన కూడా పెంచారు. అసలు అశోక్ గజపతి రాజుగారికి దేవునిపై విశ్వాసము ఉన్నదా లేదా? మంత్రిగారి తండ్రిగారు సింహాచలము దేవస్థానములో ధర్మకర్తగా ఉన్నారు. అలాంటప్పుడు కొడుకు (అశోక్ గజపతి రాజు) నాస్తికుడు కాకూడదనీ భగవంతుని ప్రార్థిస్తున్నాను. అలాగే పటిక బెల్లముపై పన్నులు వేసి రేటు పెంచడం జరిగింది. చివరకు బ్లేడ్ల పైన కూడా టాక్సు వేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానములో తలనీలాలు సమర్పించుకోవాలంటే ఈ బ్లేడ్ల అవసరం ఉంది. అటువంటి వాటిపైన పెంచారు. రేజర్ బ్లేడ్లు మొదలైన వాటిపైన కూడా పెంచడం జరిగింది. ఇలా రేట్లు పెంచుకొంటూ పోతే సామాన్య మానవుడు ఏ విధంగ బ్రతుకగలుగుతాడో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను.

2.20 మ. Sri P. Ashok Gajapathi Raju:- Nothing increased across the Board. You are getting confused because of the old Act and basic rate of tax, additional tax, surcharge, tax on tax, etc That's why I said, 14 basic rates go into 56 effective rates. Now, these 56 effective rates have been brought down. So, you will not have additional tax, tax on tax, surcharge and basic rate. All these have been merged into one. So, what is at a lower rate in the Act was high sir. I have also read to the House initially. I can also read it now again if you want. Suppose if any commodity is suffering the rate of 6% under the Act, the consumer had to pay 9.89%. Suppose the commodity was suffering 8% tax, the commodity is in reality suffering effective rate of tax 12.7%. So, without any confusion of the this type, I have simplified it. We have not increased the rate of tax on anything. Even the 63 GOs giving concessions hold good. We have not changed them. We are not going to withdraw them. We are rationalising the tax structure so that the consumer could know what rate of tax is going to be paid.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అధ్యక్షా, నాది సమాప్తి కాలేదు. ఇప్పుడు మన చేనేత కార్మికుల మీద కూడా, చివరకు వారు ఉపయోగించే మర మగ్గాలమీద కూడా పన్ను విధించారు. వారిపై నాలుగు పైసలు విధించారు. వారిని కూడా వదలి పెట్టలేదు. చేనేత కార్మికులకు కూడా చివరకు న్యాయం జరగలేదు. ప్రతిరోజూ వచ్చే దినపత్రికలకు స్వేచ్ఛవుంది. వారుపయోగించే కాగతం మీద కూడా పన్ను పెంచారు. అంటే పత్రికల వారిని

కూడా వదలలేదు. దీనిని బట్టి ఈ ప్రభుత్వం ఏ రకంగా డబ్బు వసూలు చేస్తుందో తెలుస్తోంది. అలాగే వెదురు మీద పెంచారు. దీని మూలంగా పేదవాడు గుడిసెను కప్పుకునే వీలు కూడా లేకుండా చేశారు. ఇకపోతే వంటచెరకు మీద కూడా పెంచారు. అందరికీ గ్యాస్ వుండదుకదా? వంటకొరకు కట్టెలను వాడుకునే వారికి అది దొరకకుండా దానిమీద కూడా 8 పైసలు పెంచారు. సామాన్యులు కొందరు బియ్యం దొరకనప్పుడు, మైదా, గోధుమ పిండి వంటి వాటిని వాడుకుంటారు. వాటిపైన కూడా 4 పైసలు పెంచారు. నిత్యావసర వస్తువులపైన వాటిపై పెంచారు. కిరోసిన్, పెట్రోల్ వంటి వస్తువులపై కూడా పెంచారు. డీజిల్‌మీద పెంచారు. ఇలా చేయుడంవల్ల ట్రాన్స్‌పోర్ట్ పైన భారం అధికం అవుతుంది. తినుబండారాలపై కూడా పన్ను పెంచారు. దీని వల్ల సామాన్య మానవునికి ఏమాత్రం లాభం కలుగడం లేదు. మీరు ఈ పన్నుల ద్వారా 225 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంటున్నారు కానీ, దాదాపు 250 కోట్ల దాకా మీరుమీ ఆదాయాన్ని పెంచుకోవచ్చు. నిన్న చంద్రబాబునాయుడుగారు వివరణ యిచ్చారు. అందులో 800 కోట్ల రూపాయల ఆర్థిక వనరులు సమకూర్చు కోవాలన్నారు. మన ముద్దుకృష్ణమ నాయుడుగారు వివరణ యిస్తూ మనకు 850 కోట్ల రూపాయలు వనరులు వున్నాయి. అందులో 650 కోట్ల రూపాయలు జీతభత్యాలకు పోతున్నాయి అన్నారు. 1500 కోట్ల రూపాయలకు వడ్డీ కట్టలేక ప్రభుత్వం భారం మోస్తున్నది అన్నారు. సుమారు 2వేల కోట్ల రూపాయలు వడ్డీ కడితే అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం అంటున్నారు. అశోక్‌గజపతి రాజుగారు ఒక రకంగా, చంద్రబాబు నయుడుగారు ఒక రకంగా, ముద్దుకృష్ణమ నాయుడుగారు ఒకరకంగా ఈ విషయాలను చెపుతూ వుంటే, యిక రాష్ట్రం అభివృద్ధిని సాధిస్తుందన్న నమ్మకం కలుగడం లేదు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకోసం బడుగు వర్గాల వారికి పథకాలు పెట్టి సబ్సిడీలను యివ్వమని అడగడం లేదు. నిత్యావసర వస్తువులపై ధరలు పెంచకుండా, చౌకధరలకు వస్తువులను అందించే ప్రయత్నం చేయమంటున్నాము. కమర్షియల్ టాక్స్ లీకేజెస్, అక్కడ వున్న అవినీతిపరుల మూలంగా వచ్చే నష్టాన్ని భర్తీ చేయాలంటే, అవినీతిపరుల మీద కఠిన చర్యలను చేపట్టాలని కోరుతున్నాము. రాజేశ్వర రావుగారు చెప్పారు. మూడింట ఒక వంతు భాగం మాత్రమే పన్నులు వసూలు వ్యాపారస్తుల నుండి సేకరించడం జరుగుతోందని. రెండు వంతుల వ్యాపారస్తులు పన్నులు ఎగవేస్తున్నారు. అలాకాకుండా సక్రమంగా పన్నులు వసూలు చేయడానికి సమగ్ర చర్యలను చేపట్టే ఆలోచన చేయండని చెపుతున్నారు. అంతేగానీ ప్రజలను పీడించి పన్నులు వసూలు చేసుకోవడం కాదు. కొంతమంది ఆఫీసర్లు వ్యాపారస్తులను పీడించినట్లుగా చెపుతున్నారు. పేదప్రజలపై పన్నులు పెంచి భారం మోపుతున్నారు. మీరు ఒక టార్గెట్ పెట్టుకుని పన్నులు వసూలు చేసుకోండి. ఒక డెప్యూటీ కమీషనరు లెవల్ వ్యక్తి అనుకుంటాను అప్రాంతం నుంచి 20 కోట్ల రూపాయలు రెవిన్యూ రావలసి వుంటే 40 కోట్ల దాకా వసూలు చేశాడట. ఆవిధంగా డబుల్ మొత్తం సేకరించడం జరిగింది. ఎలా ఎవరికి వారు ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ పద్ధతి మంచిదికాదు. ఈ బిల్లును ప్రవేశ పెట్టడంలో హరిబరిగా చేయడం బాగాలేదు. కనీసం విషయాలను చర్చించేందుకు మాకు రెండు, మూడు రోజులు టైము యిచ్చి వుండవలసింది. దీనిని గూర్చి మనం సమగ్రంగా చర్చించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అందుకు మేము కొన్ని సూచనలు కూడా

మీకు వేయవలసి వుంది. అసలు కమర్షియల్ టాక్సుల మూలంగానే ఈ ప్రభుత్వం నడుస్తున్నది కనుక ఒక సెలక్టు కమిటీని పెట్టవలసిందిగా మా పార్టీ తరఫున నేను మిమ్ములను కోరుతున్నాను. ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించవలసిందిగా మీ ద్వారా అశోక్‌గజపతి రాజుగారిని నేను కోరుతున్నాను. అవకాశం యిచ్చినందుకు ధన్య వాదాలు తెలుపుకుంటూ విరమిస్తున్నాను.

శ్రీ. సీతా దేవి:- అధ్యక్షా, ఈబిల్లును మేము పూర్తిగా సమర్థిస్తున్నాము. ఇప్పుడు ముఖ్యంగా పబ్లిక్ నుంచి వచ్చిన రెస్పాన్సు నుంచి కానీ, బిజినెస్ ట్రేడర్సు వాళ్లందరి నుండి వచ్చిన రిప్రజెంటేషన్సును బట్టి కాని ఈనెల 7, 14, 15 తేదీలలో పెట్టిన మీటింగ్సు ప్రకారం ఈవేళ యిక్కడ ఈ టాక్సేషన్ సిస్టంను మార్చాలన్న విషయం గూర్చి చర్చించి, ప్రభుత్వ పరంగా చర్య తీసుకున్నందుకు ఎంతో సంతోషం. ముందు వారు అడిగింది. బేసిక్‌గా తీసుకుని, సింపుల్ చేసి, రేషనలైజ్ చేసి పెట్టమని అడిగారు. అలాగే లిబరలైజేషన్ ఆఫ్ అస్సెస్‌మెంట్ జరగాలి. అన్నారు. రెండోది రిడక్షన్ ఆఫ్ అస్సెట్సు టు ది డీలర్సు అన్నారు. ఈ రెండింటినీ లూప్‌హోల్సు అన్నీ క్లబ్ చేసి సరైన సిస్టంను మాకు అప్లై చేసే మేము టాక్సు బాగా కడతమన్నారు. ఆర్థిక వనరులు పెరగడానికి అవకాశం కలుగుతుందని వారు రిప్రజెంట్ చేయడం జరిగింది. ఆవిధంగానే మంత్రిగారు బిల్ తీసుకు రావడం జరిగింది. ఇందులో 14 బేసిక్ రేట్సు కుదించడమూ, అలాగే సర్‌ఛార్జ్. టాక్సు ఆన్ టాక్సు, యివన్నీ కూడా తగ్గించి యూనీఫామిటీ గా రేట్సు వుండాలి అన్న వుద్దేశ్యంతో 56 ను 12కు కుదించడం జరిగింది. అలాగే అనుకోకుండా జి.ఓ.ఎం.యస్. నెం. 63 ప్రకారం వున్న మినహాయింపులన్నీ కంటిన్యూ చేయడం జరుగుతోంది. దీని మూలంగా వినియోగదారులకు ఎక్కువ బెనిఫిట్సు యిస్తున్నామని మీ ద్వారా చెపుతున్నాను. అలాగే పెట్రోలు మీద టాక్సును, డీజిల్ మీద పన్నును, అలాగే సర్‌ఛార్జిని కూడా ఓవరాల్‌గా విధించకపోవడంతో మనకు మార్జినల్ మనీ మినిమైజ్ అయి 1.5 పర్సెంట్ యింక్రీజ్ అవుతోంది. నిత్యావసరలపై మినహాయింపులు యివ్వడం జరిగింది. అందులో పర్టిక్యులర్‌గా హోటల్సు, ట్రేడ్ ఇండస్ట్రీస్ వాటిలో తినుబండారల్లో టాక్సు వుండేది. 3 లక్షల రూపాయలు టర్నోవరకు వున్న దానికి 6.3 శాతం, 3 నుంచి 6 లక్షల టర్నోవరు వున్నదానికి 7 శాతం, అంతకన్నా ఎక్కువ వున్నదానికి 7.76 శాతం, అంతకన్నా ఎక్కువ అంటే ఎబవ్ వన్ క్రోర్ వున్నదానికి 8.46 శాతం వున్నవన్నీ కూడా ఈరోజు 5 .శాతానికి తీసుకు వచ్చి ఒకసిస్టం పెట్టడం జరిగింది. అందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. లీజ్ ట్రాన్సాక్షన్సు కూడా ఓవరాల్‌గా 5 శాతానికి తీసుకురావడం వలన ఎన్నో విధాలుగా అందరికీ లాభం జరుగుతుంది అని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను. వెంకయ్యగారు మాట్లాడుతూ బెల్లం గూర్చి. అన్నారు. కానీ ఒరిజినల్‌గా గతంలో వున్న వాటిని కంపేర్ చేసుకుంటే ఈ బిల్లులో 11.36 శాతం వుండేది, ఈరోజు 5.4 శాతం వుంది. పసుపు 9 వుంటే యిప్పుడు 4 శాతం అయింది. పెస్టిసైడ్సు కూడా 7 నుంచి 4 శాతానికి, చిల్లీస్ 7.8 శాతం నుంచి 4 శాతానికి, చింతపండు 6 శాతం నుంచి 4 శాతానికి, ఎడిబుల్ ఆయిల్, వెజిటబుల్ ఆయిల్, గ్రౌండ్‌నట్ ఆయిల్ అన్నీ కూడా 4 శాతానికి తగ్గించారు. స్పైకిల్ స్పేర్సు, ఫర్టిలైజర్సు, వనస్పతీ, ప్యాడీ, రైస్, ఆయిల్ సీడ్సు పల్సస్ ఇవన్నీ కూడా రెండు నుంచి 3 శాతానికి మార్జినల్‌గా తగ్గించడం జరిగింది.

దానివల్ల ఓవరాల్‌గా ఇంపాక్టు చాలా తక్కువగా వుంటుంది. ఆల్‌మోస్టు 1.5 శాతం వచ్చింది. యావరేజ్‌గా చూసినా కూడా నిత్యావసర వస్తువులే కాకుండా యితరత్రా కమాడిటీస్‌తో కూడా డిఫరెన్స్ 5 శాతం కనపడుతోంది. ఇది ఇన్‌ఫ్లేషన్ కంట్రోలు 2.30
చేయడానికి అవకాశం కల్గుతుంది. పెట్రోలు, డీజలు మీద సర్‌చార్జీలేకపోవడం వల్ల మ.
ధరలు స్టెబిలైజ్‌గా ఉండడానికి అవకాశం కల్గుతుంది. ఈ బిల్లులో కొత్తగా పెట్టింది కాంపౌజిట్ స్కీమ్‌లో 5 లక్షల రూపాయలు టర్నోవర్ చేసే డీలరకు ఎసెస్‌మెంటు అవకాశం కల్గింది. అట్లాగే 60 శాతం ఎసెస్‌మెంటు పై 5 లక్షల రూపాయల వాళ్లకి between Rs. 5 lakhs and Rs. 25 lakhs on the production of their own assessment. ఎన్నో రకాల బుక్సు ప్రొడ్యూస్ చేసి ఎకౌంట్సు ఇన్‌స్పెక్షన్, దొంగ ఎకౌంటులు రాయడానికి లేకుండా దానిని నిర్మూలించడానికి అవకాశం కల్గిందని నేను భావిస్తున్నాను. Andhra Pradesh is the first State to introduce unified tax structure. There are no additionalities. Availability of statutory forms, మరి రిజిస్ట్రేషన్ ప్రొసీజర్ సులభతరంచేసి వాళ్ల మీద కంపెటటు పెట్టకుండా ట్రేడర్సుకు అన్ని విధాల అప్రోచ్‌బుల్‌గా ఉండేటట్లుగా కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటంటును స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతుంది. 10 లక్షల రూపాయలు టర్నోవర్ ఉన్న వాళ్లకు వ్యాల్యు యాడెడ్ ట్యాక్స్ లేదు. కాబట్టి రూరల్ ఏరియాలోదీని వల్ల బెనిఫిట్ పోతుంది ఏమాత్రం కాదు చార్జీలు పెట్టకుండ ఎక్కువ అవకాశం కల్గింది. ఏమైనా ఎసెస్‌మెంటు పిరియడ్ 4 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాలకు వారు కోరిన మీదట జరిగింది. ముఖ్యంగా ఇవాళ Section 13-C has been inserted. ఎందుకంటే ఇవాళ ట్రేడర్సు కాని డీలర్సు కాని కన్‌జ్యూమర్సు కాని మనం ప్రొడ్యూస్ చేయమంటే వాళ్లు ట్యాక్స్ కలక్షన్ ఖచ్చితంగా క్లియర్‌గా చెప్పాలి. బిల్సు కన్‌జ్యూమర్లకు అడిగి పుచ్చుకొనే అవకాశం కల్గుతుంది. అట్లాగే వాళ్లు అవకతవకలు చేయడానికి ఏమీ అవకాశం కలుగదు అని భావిస్తున్నాను. ఇవాళ కంప్యూటరైజేషన్ is very much needed. ఖచ్చితంగా చేసి అన్ని విధాలుగా స్ట్రీమ్‌లైన్ చేస్తే తప్పకుండా ఎక్కువ కలక్షన్ చేయడానికి అవకాశం కల్గుతుంది లూపుహోల్సు ప్లగ్ చేయడానికి కూడా అవకాశం కల్గుతుంది. ఎక్కడ ఎవాయిడ్ చేసే అవకాశం ఉండదు. మరి డా॥ చెల్లయ్య కమిటీ 3 సంవత్సరాల క్రింద పెట్టింది. ఇవాళ దాని రికమెండేషన్సు ప్రకారము స్ట్రీమ్‌లైను చేసుకోవలసిన అవసరం రాష్ట్రానికి ఉంది. కమర్షియల్ ట్యాక్స్ మంత్రి గారిని నేను ఒకటి మనవిచేస్తున్నాను. గతంలో డాక్టర్ మన్‌మోహన్ సింగ్ 3 సంవత్సరాలుగా బడ్జెటు ప్రవేశ పెట్టి ఎక్సైజ్ డ్యూటీస్‌లో రిడక్షన్ చేసినా కన్‌జ్యూమర్సుకు అందడానికి ఇంకా టైము పట్టింది. ఎందుకంటే Essential commodities and other commodities like cosmetics. వాళ్లు ఎక్సైజ్ డ్యూటీ తగ్గించినా పబ్లిక్‌లో దాని ఎఫెక్టు కనబడడంలేదు. మీరు ఎఫెక్టు కనబడేటట్టు మీరు ఇంప్లిమెంటేషన్ జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని చెప్పి నేను కోరుకొంటున్నాను. అన్ని రంగాలలలో కూడా ఇంకా ఎక్కువ కృషిచేసి కలక్షన్ చేస్తారని ఆశిస్తూ మరి ఇందులో పీతలు, రొయ్యలు, చేపలకు 8 పైసలు ట్యాక్స్ వేసినారు. రొయ్యల రంగం పరిస్థితి సంక్షోభంలో ఉంది. ఆ సంక్షోభం నుంచి తేరుకొనేవరకైన ట్యాక్స్ తీసివేయాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, వ్యాపారస్థులకు సులభతరంగా ఉందని చెప్పి అమ్మగారు చెప్పినారు. పన్నులు తగ్గించడం వల్ల వాడకం దార్లకు లాభం అన్నారు. మరి 25 కోట్ల రూపాయలు ఆదాయం ఎట్లా పెరిగినట్లు, ఆ మందం భారం ప్రజల మీద పడ్డట్లే కదా? అసలు భారం పడలేదు అనేది సరిక్కాదు. మొత్తం మీద వ్యాపరస్థులకు సౌలభ్యం కల్గింది. వ్యాల్యుయడెడ్ ట్యాక్సు అనేది మీరు 10 లక్షల రూపాయల వరకు మినహా యించడంవల్ల వ్యాపారస్థులకు లాభం కల్గింది. వాడకం దార్లకు ఏమీ లాభం కలగదు. ఎందుకంటే చిన్న వ్యాపారస్థులను అధికారులు వేదించడం తగ్గింది. కాని వాళ్లు జనాన్ని వేదించేది ఏమీ తగ్గలేదు. 25 కోట్ల రూపాయలు అదనపు భారం ప్రజల మీదనే వేస్తారు ఎక్కడ తగ్గించిన ప్రశ్న లేదు.

శ్రీమతి వై. సీతాదేవి:- అధ్యక్షా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా 250 కోట్ల రూపాయలు With retorspective effect Section 367 was brougt in by the then Commerical Taxesh Minister. దాని వల్ల మనకు ఎంతో నష్టం జరిగింది ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇప్పుడు కొత్తగా ఆ విధంగా జరకుండా ఈ తెలుగుదేశం ప్రభుత్వం తప్పకుండా మంచి సిస్టమును డెవలప్ చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకోంటున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు 3 సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆ ఏర్పాటు చేసిన సమావేశాలలో ఈ ప్రతిపాదనలు లేవు దానికి భిన్నంగా ఉన్నదని చెప్పమని అంటున్నాను. వివరాలు చెప్పడానికి అవకాశం లేదు. మా పార్టీ ఉద్దేశ్యం సింగిల్ పాయింటు ట్యాక్సు ఉండాలని అంటున్నాము. ఈ సందర్భంగా ఒక వ్యత్యాసం ఉంది. పండ్లపోడి, బ్రెష్లకు దాదాపు 20 పైసలు పెట్టారు. లాటరీ టికెట్లుకు 15 పైసలు పెట్టారు. చీట్లపేకకు 16 పైసలు పెట్టారు. ఇదేరకమ్మైనటువంటి న్యాయం అని మనవిచేస్తున్నాను. ఎందుకంటే పండ్లపొడి అటువంటిది పేదవాళ్లు వాడుతారు దానికి 20 పైసలు పెట్టారు. లాటరీ టికెట్లుకు 15 పైసలు పెట్టడం జరిగింది. అలాగే పేద ప్రజలు వాడుకోనేటటువంటి అటుకులకు మరమరాలకు 8 పైసలు పెట్టడం జరిగింది. ఇటువంటి వాటికి మినహాయింపు ఇవ్వడం సర్శైనది అని చెప్పి అభిప్రాయ పడుతున్నాము. అదే విధంగా పేదవాళ్లు ఉపయోగించే కిరోసిన్ అలాగే 50 రూపాయల లోపల పాదరక్షలు పేదవాళ్లు ఉపయోగించే స్లిపర్సు కూడా 50 రూపాయలు ఉన్నాయి అటువంటి వాటికి మినహాయింపు ఇవ్వడం కొంచెము ఆలోచించమని పోతే వ్యాపారులకు ఉపయేగపడేటటువంటి రాయితీలు కూడా ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

Sri P. Asnok Gajapathi Raju:- With regard to the footwear the intention is Rs. 100/-. Rs. 50/- was put when I was previously the Minister fo Commercial Taxes. We have taken a decision that it should go up to Rs. 100/- Footware below the value of Rs. 100/- will be single point.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- అసలు రేషన్నైలేజేషన్ అదేది చేయడం గతంలో ఉండేది. ఇప్పుడేమో రేషన్నైలేజేషన్ చేసినారు. అటువంటి ఫైనల్ చేసి ఇస్తే బాగుండేది. ఎందుకంటే అడిగినదానికి చెబుతున్నారు. ఎట్లా ఈ బిల్లు పాస్ చేయడం సరైనది కాదు. సభను విశ్వాసంలోకి తీసుకొన్నట్లు కాదు.

Sri P. Ashok Gajapathi Raju:- sir, first of all I feel 2 40
am greatly honoured. I am very proud to submit to this House మ
the fact that Andhra Pradesh will be the first State in the whole country to attempt the rationalisation of tax structure.

Sri Gade Venkata Reddy:- But, the highest collected State also.

Sri P. Ashok Gajapathi Raju:- There is nothing worng provided it is collected properly. Unfortunately, we are in a country where there is duel economy. Very few countries in the world have this. We have unaccounted economy. I am sure, the Hon. Member is aware of it. When we have that, we have related problems.

Basically, today, we have not attempted any enhancement or reduction in the rate. We have consciously reduced the rates on certain commodities. We have not attempted anything that was not already there in the APGST Act. If one goes throught the General Sales Tax Act and the amendments as we have proposed in this Bill, one will clearly understand that point. The whole system of tax was very, very complicated. We have additional tax, surcharge, tax on tax, etc. The previous Government brought in the multi-point turnover tax and of course that was removed and that is a different thing. The 14 basic rates translated into 56 effective rates have confused and counfounded the consumers. Hence, there is need for transparency as to how much the consumer has to pay.

Sri Ch. Vidyasagar Rao:- Is this only to clear the confusion and not for any additional tax?

Sri P. Ashok Gajapathi Raju:- I will explain. The rationalisation is basically to clear the confusion. My hon. Friend has pointed out very correctly. The additional resource moblisation is in respect of Value Added Tax on those commodities. Earlier we tried the Value Added Tax. Hon. Members are aware that an Ordinance was brought out and the Bill was also passed in the last session. In the Bill replacing the Ordinance, we have dropped this VAT because the concerned people have represented that this confounding and compounding tax structure and on that the Value Added Tax will add to the confusion and not to the revenue. We saw a point in what they said. The Hon. Chief Minister put it in abeyance. Therefore, the Bill replacing that Ordinance was passed without levying VAT. The whole idea is that the commodities are suffering single point tax and beyond the point of levy some additional value is added on to that commodity and that additional value is not suffering tax. Thus there is considerable turnover that does not come to tax. Our intention is that this additional turnover also be brought to tax with respect to those commodities listed. A classic example would be a piece of footware. There are shoes which are selling at Rs. 500/- Rs. 600/- and even Rs. 1,000/-. These shoes, at the manufacturing point, do not suffer tax at that value. Most of these manufacturers are taking advantage of a legal loophole and selling the whole produce to a sister concerned, which hikes up the price. This is the tax mechanism which unfortunately crept into the system. We are going to do away with it. We are going to watch and then come to a decision. There is a marginal adjustment of tax. Because of the rationalisation, there may be increase in the prices also and it is to a maximum of 0.11 per cent. Due to these measures, there will be decrease in prices also as we have brought down the rates of tax on certain commodities by 3.8 per cent to 0.17 per cent. The effect of these measures on the prices is going to be very negligible. The VAT commodities will suffer tax at a higher value. Look at the

willing to have a look at it. We do not want to burden the people with additional tax unnecessarily, but, at the same time we are against leaving loopholes. We are not going to agree to any loopholes being left which can be exploited by any one.

Sir, Sri Rajeshwar Rao, a senior Member, talked about set off to groundnut, groundnut oil, refined oil.

Sri P. Ramaswamy (Maharajgunj):- On Oil cake also.

Sri P. Ashok Gajapathi Raju:- This is under consideration. Earlier, when the Telugu Desam Party was in power, we had introduced the system of set offs which worked very, very well. These concepts of raw material, intermediary parts, etc., were not there. This request falls in line and we are getting it examined. If we don't lose any revenue, I am sure, we can afford to do it in the near future.

Dr. Raja Chellaiah Committee was appointed by the previous Government. His report has not come about. He has given the previous Government an interim report. He has given lot of reasoning. It is not a final report. He has talked about rationalisation of tax structure. He is requesting all the States to have a rationalisation so that there will be unified tax structure through out the country. The intentions are very good. But, different political parties are there in power in different States If it comes about, it is welcome.

Sri Rajeshwar Rao garu made a guess work that only 1/3 of the revenue is reaching the State. We know that there are leakages. We would like the leakages to be quantified so that we can put our finger on that. We are welcome to any suggestions. Please give us suggestions in this regard and also to reduce the harassment. This type of suggestions will be welcome. He has suggested a district level review Committee with traders, public representatives and officials. I will think about it. Till now, we are having Sales Tax

Advisory Comittee wherein the public representatives are not there. The officials and trades are interacting. During that interaction, we can also invite public representatives. The suggestions are very much welcome.

Some people felt VAT as a menace. It might be a menace to them. It might be a menace to Sri Venkaiah Garu. Some people don't like taxation at all. It is their will and pleasure. Everybody is entitled to have his own views. This concept is working well. Lot of countries are adopting this concept. Some countries have this Value Added Tax on services also. Some have gone across the board. This is just an experiment on a limited commondities. We will see how it behaves. We anticipate that it will give us revenues. It is an experiment on a few commodities.

I am very happy that whenever Sri Balreddy garu criticises me in taxation matters, I have been a personal beneficary. Last time, when I increased the tax on sports goods and gave them uniform tax, he criticised me here in this House. When I went to purchase a jogging shoe, for the first time they gave me a concession. This time also, I hope to get some concession, of course, when I am out of power and not in power. He also asked me whether I believe in God. It is unrelated to the subject. Even then, I would like to say something on this. I am proud to say that I believe in God. I have contributed along with other friends to build a temple not on encroached land or by demolishing mosque. We believe in God. I come from a God fearing family. Some people demonstrate it more and some people less.

శ్రీ ఐక్కా వెంకయ్య:- సామాన్య ప్రజల బ్రతుకులను దుర్భరము చేసే ఈ పన్నుల వ్యవస్థను . క్రమబద్దీకరణచేసి, నిత్యావసర వస్తువులపై పన్నులను తొలగించాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- With regard to VAT we did a very extensive exercise because we brought it in the Ordinance.

Sri Jakka Venkaiah:- Your Party may end in trouble.

Sri P. Ashok Gajapathi Raju:- When you feel a thing to be right and don't do it, you call the fellow a coward. There are different ways of looking at it. We did an extensive exercise. We involved the trade and industry also. The Hon. Chief Minister addressed them. The Finance Minister, in a dramatic style asked the people to raise their hands who are against VAT. Out of 200 and old traders present, only 13 traders raised their hands. I counted personally. We know what things are. Some traders asked not to levy tax. Honest traders wanted VAT so that dishonest trade can be dis-continued. Everybody has his point of view. The people are entitled to have their views. Nobody could dictate to the Indian citizen that this should be your view. I understand that this will help the State Government in bringing to book the tax turn overs that are escaping the tax. This is an experiment. I am not frightened of trade or industry. In fact, it is our duty to increase the economic activity within the State of Andhra Pradesh and we will be working in that direction. With regard to Cement, the tax has not been increased. If you look at the GST calculated turnovers you will find that in a large number of cases the taxes have marginally come down. In a marginal cases it will go up. It is a revenue neutralisation measure. This realisation has not been used for additional resource mobilisation. This much, I want to bring to the notice of this House. Then, Sitha Deviji talked about Prawns and all that. They are exempted already. That exemption will continue. We removed 63 exemptions. Some talked that single point tax should be there. We removed multipoint tax when we were in power earlier. VAT is a multistage tax. This is levied at different stages but it is not on the total value. It is value added tax. We call it multi-stage tax. We are hoping that this experiment will succeed and we hope that everyone will pay properly, and our Finance Minister will be able to implement his programmes, as envisaged.

2·50 మ·

(Interruptions)

Promises also will be kept up. We are a responsible Government here. We do not believe in going back from our promises. Sir, when they were in power at that time they have issued a manifesto. Did they implement it? We have given a commitment to the people and we will keep up that commitment. Hon'ble Members have also gone into other clauses of regulation where we determined to keep this Bill in transparency and the taxes collected must be remitted to the State Government. It should not be appropriated by the unscrupulous trades. Those clauses are not talked about and more or less agreed. I wish to seek your encouragement. I request you to pass this Bill so that we can go ahead with the collection of taxes.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారు టాక్సుల విషయములో చెప్పడం జరిగింది. కొన్ని ఎక్కువగాను, కొన్ని తక్కువగాను చేయడం జరిగింది. సుమారు 192 వస్తువుల పైన, కొన్ని జాగాలలో 9, 10 పైసలు వేయడం జరిగింది. నేను మనవిచేసేది ఏమిటంటే ఇంతకు ముందు ఉన్న టాక్స్ ఎంత, ఇప్పుడు పెట్టిన టాక్స్ ఎంత అన్నది మీరు చెప్పాలి. కొన్నిటికి తగ్గించారు, కొన్నిటికి ఎక్కువ చేశారు. మీరు వ్రాత పూర్వకంగా ఇస్తే మాకు తెలిసేది. వ్రాతపూర్వకంగా ఇవ్వలేదు. వ్రాతపూర్వకంగా ఇస్తారా? ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు చెప్పడం జరిగింది. ఏమిటంటే, లాస్ట్ కేబినెట్ మీటింగులో, అంతకు ముందు కేబినెట్ మీటింగులో మేము లాటరీ మూసివేస్తామని చెప్పారు. చంద్రబాబునాయుడుగారు కూడా చెప్పారు. నెక్స్ట్ కేబినేట్‌లో పెట్టి చట్టం తెస్తామని చెప్పారు. మరి వాటి మీద కూడా 15 శాతం టాక్స్ పెంచారు. ఈ ప్రభుత్వం వారు చెప్పినది అమలుపరుస్తామని చెపుతున్నారు. లాటరీ టిక్కెట్లు మూసివేస్తామని చెప్పి దాని మీద టాక్స్ రూపకంగా వసూలు చేసి దానిని ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నారు?

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు:- మీరు అధికారంలోకి వస్తే మీరు మళ్లీ ఆ ప్లాన్‌ను ఎత్తివేస్తే టాక్స్ పడుతుంది, అంతవరకు పడదు. Even for Narcotics also no tax though it is in the schedule. Some other goods are decided to bring in tax. It suffers tax.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- వారు 219 మంది ఉన్నారు. వారు అధికారంలో ఉన్నారు. ఏది చెప్పినా వారు నవ్వుతారు, మీరు నవ్వుతారు. మేము చెప్పేది వారు పట్టించుకోరు, మీరు పట్టించుకోరు. లాటరీలు మూసివేస్తాము, చట్టం తీసుకువస్తాము అన్నారు. సంపూర్ణ మద్యనిషేధం అన్నారు. అది ఎంతవరకు జరుగుతోందో వారికే తెలుసు. సంపూర్ణ మద్య నిషేధం లేదు. త్రాగేవాళ్లు మంచిగా త్రాగుతున్నారు, తిరుగుతున్నారు. కొద్ది మంది ఎవర్నైతే దొరకక త్రాగడం లేదో అటువంటి వారు డబ్బులు ఏవయితే పొదుపు

చేసుకుంటున్నారో వారు ఈ లాటరీ టిక్కెట్లకు వందలు, వేలు, కోట్ల రూపాయలు వృథా చేస్తున్నారు. వారి భార్యలు, తల్లులు, ఎంతో మందికి బాధాకరంగా ఉంది. వారేమో లాటరీలు తీసివేస్తున్నాము అంటే వారికి చిత్తశుద్ధి ఉందా? ముఖ్యమంత్రిగారు నెక్స్ట కేబినెట్ మీటింగులో పెట్టి చట్టం తీసుకువస్తామన్నారు.

Sri P. Ashok Gajapathi Raju:- This has nothing to do with this Bill. If the Government decides to ban it, it is a different issue. If there is no transaction it will not suffer tax. It becomes infructuous. The bans have nothing to do with this Bill. Narcotic substances also form part of the schedule but it will not work because the Government decided to ban it.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధికారంలోకి మీరు రాకముందు చెప్పడం జరిగింది. మేము అదనముగా ఒక్క పైసా కూడా టాక్స్ వేయమని చెప్పారు. ఆ మాట మీద మీరు నిలబడ్డారా? టాక్సులు వేయడం లేదా? రు. 180 కోట్లు సేల్స్ టాక్స్ మీద సర్ఛార్జి వేశారు మొట్టమొదటగా రెండు రూపాయల కిలో బియ్యం పథకం అమలుజరపక ముందు..

Sri P. Ashok Gajapathi Raju:- The problem with the Congressmen is irrespective of the fact whether they come into power or not they do not read any manifesto. I am very delighted. I will get the xerox copy of the manifesto and I pass it on to my good friend, Mr. P. Janardhana Reddy.

Sri M. Sashidhar Reddy:- I just want one clarification from the Hon'ble Minister. When the Ordinance was promulgated on the first January, Rs. 180 crores was sought to be raised by way of surcharge and VAT. At that point of time the VAT proposals were kept in abeyance. As I understand - I am not an expert as my learned friend, Sri Ashok Gajapathi Raju now this is replacing what has been kept in abeyance.

Sri P. Ashok Gajapathi Raju:- What was kept in abeyance was brought into action. So, amounting to Rs. 20 Crores was kept in abeyance. What the State Government expecting to realise is Rs. 25 crores.

Sri M. Sashidhar Reddy:- With my limited knowledge what the people of the State like to know is what would be the additional burden? He says there will not be any additional burden on the consumers of the State. Now, I would like to know whether the Minister will make a categorical statement whether the proposals that are kept in abeyance are brought forward and whether there would be no increase in the prices.

మ. 3.00 Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, the Hon'ble Member asked about the previsous Ordinances which have been repleaced by a Bill. That part has been approved by the House. Rs. 150 crores, at that time, was sought to be realised. As a revenue measure by 10% additional surcharge along with the existing 10% surcharge working out to 20% has been passed by the House. At that time, we anticipated a revenue of Rs. 175 crores including VAT. But VAT became complicated and because of that, there was no realisation of tax and it was an impossible situation to administer. We decided, therefore, to put VAT in abeyance and which we did. With this VAT commodities listed, we anticipated a revenue of Rs. 25 crores.

With regard to the price rise I have a feeling that if the people of India select a Government, headed by a Party other than the Congress-I, at the Centre which is concerned with prices, then the prices in all the States will start coming down. In all the public meetings we have been asking the people throughout to throw the Congress-I Party out of power at the Centre so that the new Government will start thinking about price control.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఏమి మాట్లాడుతున్నారు సర్. ఇక్కడ కూర్చున్నప్పుడు ఏమి చెప్పారో మర్చిపోయారు. ప్రతిదీ రేటు పెరుగుతూనే వుంది. మూడు నెలలకే ప్రజలు పశ్చాత్తాపడుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడగొట్టారు. ఇంకా సిగ్గులేదు మాట్లాడడానికి.

Sri P. Ashok Gajapathi Raju:- The policy of the country is determined by the Government of India. Sir, I do not think there is any Government to print the currency notes like that. It has added to our inflation.

Sri M. Sashidhar Reddy:- Sir, with any amount of increase in the S.T. or C.T. or VAT is it not going to have any effect on the prices? He cannot blame the Government of India for price rise. If there is a price rise the people will decide in the elections.

Sri P. Ashok Gajapathi Raju:- The people will decide and I agree. What I want to tell the people is this, Sir. The Government of India has done nothing perceptible to control the price rise. In fact, that they done something to add to the inflationary trends in our country. The owes of our common man are tremendous. I am a citizen of India in which Andhra Pradesh is a part. We suffer like any other part of the country.

Sri M. Sashidhar Reddy:- I would like to know, whether this has had an effect on the price rise in the State or not? Sir, he has not answered.

Sri P. Ashok Gajapathi Raju:- VAT does not have the cascading effect on prices unlike the multi-point turnover tax which my good friend brought when he was in power. VAT does not have cascading effect on tax. That much I can tell.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను ప్రధానంగా తమ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమంటే దీన్ని చర్చించడానికి రెండు, మూడు రోజులు టైమ్ యివ్వండి. వారు యిప్పుడు విధించబోయేది మల్టీపుల్ ట్యాక్స్ కాదని చెప్పారు. 192 వస్తువులు ఒక కేటగిరీ, 20 వస్తువులు ఒక కేటగిరీ, మరొక 20 వస్తువులు మరొక కేటగిరీ, ఈ రకంగా మూడు కేటగిరీలలో పన్ను విధించబడుతుంది. అలాగే కొన్ని వస్తువుల మీద పన్ను తీసివేయబడుతుంది. ఏ బిల్లు అయినా సరే ప్రభుత్వం కనీసం వారం రోజులు ముందుగా యివ్వాలి. గత ప్రభుత్వంలో ప్రాక్టీస్ ఇదే (చాలా తక్కువ వ్యవధి వుంచి యివ్వడం). ఈ ప్రభుత్వం కూడా అదే పంథాలో వ్యవహరించాలా? ఆ సాంప్రదాయంతోనే వ్యవహరించాలా? బిల్లు నిన్న యిచ్చి చెప్పమంటే ఎలా? స్టడీ చేయాలి కదా. సభ్యులు చాలామంది సెలెక్టు కమిటీకి పంపవలసిందిగా తమ అభిప్రాయం చెప్పారు. రెండు, మూడు రోజుల్లో మునిగిపోయేది ఏమీ లేదు టైమ్ లిమిట్ పెడితే మాకు అభ్యంతరం ఏమీ లేదు. టైమ్ పెడుతుందని, చాటుమాటు పద్ధతుల్లో వెనుక నుంచి పన్ను విధించే పద్ధతుల్లో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి అదే సాంప్రదాయం వుంది. మొత్తం 232 వస్తువులు వున్నాయి. వీటన్నింటినీ స్టడీ చేయాలి. వినిమయదారునిపై ఈ పన్నుల భారం ఎంత పడుతుందనేది తెలియాలి. మూడు రోజుల కాలవ్యవధి యిచ్చి దీన్ని సెలెక్టు కమిటీకి పంపించండి. దీనికి ప్రభుత్వం అంగీకరిస్తుందా? అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- I am sorry. Today is 31st March. Our intention is that it should come into force immediately.

Chairman:- Now, the question is ....

(ప్రతిపక్షాల సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము వ్యతిరేకించడం లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మేము ప్రొటెస్టు చేస్తున్నాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మా మాట వినండి. మీరు డెమోక్రాటిక్‌గా వుండాలంటే, దీన్ని సెలెక్టు కమిటీకి పంపండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు కొన్ని వస్తువుల విషయంలో, ట్యాక్సులను పెద్ద ఎత్తున ఎగ్గొడుతున్నందున, పకడ్బందీగా చేయాలనే వుద్దేశంతో టర్నోవర్ ట్యాక్స్ విధించే ఆలోచన చేశాము. మాకు ప్రజాస్వామ్యం ఎడల, చట్టసభల ఎడల విశ్వాసం వుంది. ప్రతిపక్షాల ఎడల గౌరవం వుంది. ఆ విధానం బాగా లేదని వారు (టిడిపి) యిక్కడ కూర్చున్నప్పుడు అన్నారు. ఆ విధంగా అన్నప్పుడు రాజా చెల్లయ్య కమిటీని వేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సూచన కూడా చేసింది. ఎపిజియస్‌టి యాక్టు వచ్చి చాలా కాలం అయింది. దేశం మొత్తం మీద రకరకాల పద్ధతులు అవలంభిస్తున్నారు. అందువల్ల దేశం మొత్తం మీద ఒకే విధంగా వుంటే బాగుంటుందనే అభిప్రాయానికి కేంద్రం రావడం జరిగింది. దాని మేరకు వారి పూర్తి అభిప్రాయం వచ్చేవరకు వేచి వుండాలని, ఆ విధంగా వారు చెప్పిన ప్రకారం నిర్ణయం తీసుకున్నాము. మంత్రిగారు చెప్పిన దానిలో నూటికి 99 వస్తువులు సాధారణ ప్రజానీకం వాడే వస్తువుల మీద ట్యాక్సులు వేయడం వల్ల వారి మీద పన్నుల భారం పడే అవకాశం వుంది. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో తాము అదనంగా పన్నులు వేయము అని స్పష్టంగా చెప్పడం జరిగింది. వారు వేయడానికి నిర్ణయం తీసుకుంటే కొత్త పన్నులు వేయమనండి. మాకు అభ్యంతరం లేదు. 31 మార్చిలో వున్నామని మంత్రిగారు అంటున్నారు. అంత తొందర ఎందుకు అశోక్ గజపతి రాజు గారికి? ఇది ఒక్క రోజుతో అయిపోయేది కాదు. దీన్ని వివరంగా చర్చించి, దీనిలోని బాగోగులు, మంచిచెడ్డలు, పేద ప్రజానీకం మీద ఎంత భారం పడుతుంది అనేది ఆలోచన చేయాలి కాబట్టి కొంత టైమ్ యివ్వండి. గతంలో ఏదైనా యింపార్టెంట్ యిస్యూ వచ్చినప్పుడు సెలెక్టు కమిటీకి పంపవలసిందిగా ప్రతిపక్షాలు కోరడం, మేము ఒప్పుకోవడం జరిగేది. అదే విధంగా దీన్ని సెలెక్టు కమిటీకి పంపించి డిస్కషన్ చేయండి. వారు అధికారంలోకి వచ్చి మూడు మాసాలు దాటింది. దయచేసి మమ్మల్ని విమర్శించకండి అని కోరుతున్నాను. 5 సంవత్సరాలు పరిపాలన చేయమనండి. కానీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఏ వాగ్దానాలు చేసి

అధికారానికి వచ్చారో ఆ మాట నిలబెట్టుకోమనండి. మేము ప్రతిదీ రాజకీయం చేయడానికి తయారుగా లేము. వారు మమ్ములను తప్పుగా అర్థం చేసుకుని, వారికి అధికార బలం, సంఖ్యా బలం వుంది కాబట్టి, ఆమోదం పొంది బయటకు పోతాము అనుకుంటే, అది ప్రజాస్వామ్యంలో మంచిది కాదు. అందువల్ల మళ్ళీ మళ్ళీ మనవి చేస్తున్నాను. దీని 3.10 గురించి చాలా వివరంగా చర్చించుకోవలసిన అవసరం ఉంది. తొందరపాటు పనికి రాదు. ఆ మ. రోజు మద్యనిషేధం బిల్లు వచ్చినప్పుడు కూడా చెప్పాము. దీని వల్ల నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి బిల్లులో కూడా లూప్‌హోల్స్ ఉన్నాయి. ఈ బిల్లులో చాలా అవకతవకలు ఉన్నాయి. అశోక్ గజపతిరాజుగారు చెబుతున్నారు. వారికి కమర్షియల్ టాక్స్ అంటే చాలా అభిమానం. ఈ శాఖను ప్రతిసారీ వారు కోరుకుంటున్నారు. వారికి దీని పైన థరోగా ఒక అభిప్రాయం ఉంది. తొందరపడి నిర్ణయాలు తీసుకోకండి. పేదలకు ఇబ్బంది కలుగుతుంది. సెలెక్టు కమిటీకి పంపండి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, ఇది వాణిజ్య పన్నులది. దీనిమీద కన్స్యూమర్ మీద భారం పడుతుందా, లేదా అనేది సమగ్రంగా పరిశీలన చెయ్యకుండా బిల్లు పాస్ చేస్తే ఎట్లా? మూడు రోజులలో మునిగిపోయేది ఏమీ లేదు. బిల్లు 7 రోజులు ఆలస్యంగా ఇచ్చారు. 230 రకాలకు రకరకాల పన్నులున్నాయి. పన్ను ప్రతిపాదన వస్తుందంటేనే వర్తకులు పెంచేస్తారు. దేనికి పడుతుందో అన్నది ప్రజలకు తెలిస్తే, అడగడానికయినా ఉంటుంది. ఆలోచించండి. గత ప్రభుత్వం చేసిన తప్పులే మీరు చేస్తామంటారా? మేము కోరేది ఈ చట్టం తీసుకువచ్చే ముందు మనకు అవగాహన ఉండాలి. మూడు రోజుల కోసం పోయేదేం లేదు. దయచేసి సెలెక్టు కమిటీకి పంపండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, వాణిజ్య పన్నుల విషయంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా ఆలోచించిందో, పన్ను స్వరూపం హేతుబద్ధంగా ఉండాలని రాజా చెల్లయ్య అధ్యక్షతన నిపుణుల సంఘం సూచించింది. వారి సూచనల విధానమేమిటి? అది చెప్పకుండా మంత్రిగారు బిల్లు పాస్ చేస్తామంటే ఎట్లా? మంత్రిగారు ఆనందంగా పన్నులు వెయ్యాలి. దానికి సమగ్రంగా చర్చకు తీసుకోవాలి. సెలెక్టు కమిటీకి పంపి సమగ్రంగా చర్చిస్తే బిల్లు సమగ్రంగా రూపొందుతుందని నా విశ్వాసం. పేద ప్రజలకు పడే భారం చూస్తే వారికి చాలా ఇబ్బంది కలుగుతుంది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి పన్నుల భారం వేస్తుంటే అది పేదప్రజలకు వెన్నుపోటు అవుతుంది. పన్నుపోటు వెన్నుపోటు అవుతుంది. మళ్ళీ ఒకసారి కోరుతున్నాను. దయచేసి అశోక్‌గజపతి రాజుగారు ఆనందంగా పన్నులు వసూలు చెయ్యాలంటే సమగ్రంగా విచారణ చెయ్యాలి. అందుకు సెలెక్టు కమిటీకి పంపి, చర్చించి మాకు అవకాశం ఇచ్చి, పాస్ చేస్తే బాగుంటుంది. మూడు, నాలుగు రోజులు టైం ఇవ్వండి. హడావిడిగా పాస్ చెయ్యకండి.

శ్రీ వంకా సత్యనారాయణ:– తెలుగుదేశం ప్రభుత్వం కిలో రెండు రూపాయల బియ్యం పథకం పెట్టి అన్ని వస్తువుల ధరలూ పెంచుతున్నారు అనే అభిప్రాయం ఉంది. ప్రచారం జరుగుతోంది.

శ్రీ ఎం. శశిధర రెడ్డి:- ప్రచారం కాదు, వాస్తవం.

శ్రీ వంకా సత్యనారాయణ:- ఏదయినా కానీ దీని ఎఫెక్టు మొన్న మునిసిపల్ ఎన్నికలలో చూశాము. ఎఫెక్టు ఉంది. త్రోసి వెయ్యకండి. ఈ బ్యాక్ గ్రౌండ్‌లో ఈ పన్నులు వేశారు. మిరపకాయల మీద వేశారు. పేదలకు నిత్యం అవసరమయ్యేది.

(ఇంటరప్షన్స్)

Sri P. Ashok Gajapathi Raju:- It is 0.04 paise. We have brought it down to 0.04 paise. Before that I think it is something like Rs. 11.46, if I remember correct. If you want I can get that figure also.

శ్రీ వంకా సత్యనారాయణ:- అది తీసేయండి. 4పైసలకు ఏమిటి? పేదవారు వాడుకునేది కదా? రోజూ మనను తిట్టుకుంటారు. ఏది వేయాలో, దేనికి వద్దో అనేది మెన్షన్ వెయ్యాలి. ఎగ్జిస్టింగ్ యాక్టులో లూప్‌హోల్స్ ఉంటే సరిచేసి వసూలు అయ్యే పన్ను తెచ్చుకోవాలి. క్రొత్త పన్నులు వెయ్యకండి. అది చూడాలి కదా? దానిని దృష్టిలో పెట్టుకోకుండా పన్నులు ఎక్కువగా వేస్తున్నారు అనే ఇంప్రెషన్ వస్తోంది. నాలుగు రోజులు టైం ఇవ్వండి. చర్చ చేసిన తరువాత వేటికి ఉంచాలి, వేటికి తీసేయాలి అనేది చూడాలి. సెలెక్టు కమిటీకి పంపడం న్యాయం. నాలుగు రోజుల్లో ఏమవుతుంది?

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, there is no fresh commodity which is suffering any tax here. The existing Act itself levies a basic tax, additional tax, tax on tax and surcharge, i.e., four types of taxes. What we have done is a very simple exercise. We have merged all these four and grouped them together. That is what we have done. There is no additional resource planning as far as rationalisation is concerned. What is the additional resource is only VAT, on experimental basis on a few commodities. These commodities suffer a difference of price more than 20% from the stage of manufacture to the retailer stage. That amount we intend to capture. That is all there. All the concessions in the G.O. that have been given earlier, hold good. This is the factual position. Nothing else is being charged except on a few items like chillies, jaggery etc., which are of use for the common man, we have reduced. That is all about it.

Sir, some members are asking as to how the Finance Minisister said that there would be growth in this, without levying additional tax and that how do we intend to bridge this. Sir, there is one thing called growth in the economy. That gets reflected in taxes. As long as our Congressmen are in power at Centre, there is some thing called inflation. That also gets reflected in the commercial taxes, Sir. Then there is something called modernisation of administration. Our Finance Minister told the House about computerisation etc., We are all at it. That also should get revenue. That is how we hope to bridge the gap. That is exactly what the Finance Minister said the other day and I am also saying the same on this day. Additional resource mobilisation is to the tune of Rs. 25 crores and concessions are also to the tune of almost that much level. Revenue retralised position is there-nothing more and nothing less. I request all the Hon'ble Members to cooperate.

As regards reference to a Select Committee, what is there to discuss on a revenue netralised position? I expected the Hon'ble Members to congratulate me because of the rationalisation.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- మంత్రిగారు పదే పదే చెబుతున్నారు. కిరోసిన్ సామాన్యులు ఉపయోగిస్తారు. దాని మీద వేశారు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- కిరోసిన్ మీద ఎప్పుడూ కూడా టాక్స్ ఉంది. మేము పెంచలేదు. తగ్గించకపోవచ్చు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- మేము సెలెక్టు కమిటీ కోరుతున్నాము. ఈ రోజు బిల్లు ఇచ్చారు కనుక ఒక రోజు ముందు మా అమెండ్‌మెంట్స్ పంపాలి. సెలెక్టు కమిటీకి పంపాలని అమెండ్‌మెంట్ పెడుతున్నాము. దీని మీద డివిజన్‌ను మేము కోరుతున్నాము.

(Interruptions)

(Clauses)

**Chairman:- Now the question is...**

**"That Clauses 2 to 18, Schedules 1 to 5, 6 and 7 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."**

(Pause)

**The Motion was adopted and Clauses 2 to 18, Schedules 1 to 5, 6 and 7 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.**

**Chairman:- Now the question is...**

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– మీరు మా రెస్పాన్సుకి రారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్ రెడ్డి:– సెలెక్ట్ కమిటీకి పంపాలి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– అధ్యక్షా, మేము వాకవుట్ చేస్తామంటే కూడా వినరా?

(అధికార పక్షం నుండి చప్పట్లు)

వాకవుట్ చేస్తామన్నా వినకపోతే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ పి. జనార్ధనరెడ్డిగారు పోడియం వద్దకు వెళ్ళారు)

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– అధ్యక్షా, వాకవుట్ చేస్తామన్నా వినకపోతే ఎట్లా? డెమాక్రసీ లేదు మీకు...

(ఇంటరప్షన్స్)

(శ్రీ పి. జనార్ధన రెడ్డి తమ స్థానంలోకి వెళ్లి కూర్చున్నారు)

మూడు గంటల వరకూ కూర్చో పెట్టి ఏమిటిది?

(కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం. బి.జె.పి. పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు లేచి నిలబడి అభ్యంతరాలు తెలుపసాగారు)

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- ఆలోచన ఉండాలి కొంతయినా. అసెంబ్లీని నడిపించే పద్ధతి ఇదేనా?

(సి.పి.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ జక్కా వెంకయ్యగారు స్పీకర్ స్థానం వద్దకు వెళ్ళారు)

(ఇంటరప్షన్స్)

సేల్స్‌టాక్స్ బిల్లు పేరు మీద ప్రజలను మోసం చెయ్యడమే కానీ మరికొటి కాదు. వారి మేనిఫేస్టోలో పన్నులు వెయ్యము అన్నారు. అధ్యక్షా, నేను చెప్పేది వినండి. వారు టాక్స్‌లు పేదలపైన వేయబోతున్నారు. ఇది వారి ప్రభుత్వం. వారికి మెజారిటీ ఉంది. ఈ బిల్లు వల్ల సామాన్య ప్రజానీకానికి నష్టం. వారి పైన పన్నుల భారం పడుతుంది. దీనిని సెలక్టు కమిటీకి పంపించండి. లేకపోతే బిల్‌ను విత్‌డ్రా చేయండి. చేయకపోతే దీనికి నిరసనగా మేము వాకౌట్ చేసి వెళ్లిపోతున్నాము. 3.20 మ..

(కాంగ్రెసు పార్టీ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ జక్కా వెంకయ్య:- దీనికి డివిజన్ పెట్టండి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- మేము డివిజన్ పెట్టమని కోరుతున్నాము. లేకపోతే సెలక్టు కమిటీకి పంపండి. క్లాజ్‌వైజ్ ఓటింగు పెట్టమని కోరుతున్నాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది సామాన్యుడిపైన పన్నుల భారం పెంచే విషయం. మేము పదే పదే కోరుతున్నా వారు వినిపించుకోవడం లేదు. దీనిని సెలక్టు కమిటీకి పంపించండి. మేము ఎంతగా రిక్వెస్టు చేస్తున్నా వినిపించుకోకుండా మొండి వైఖరితో బిల్లును పాస్ చేసుకుంటామంటున్నారు. దానికి వ్యతిరేకత తెలియ జేస్తున్నాము. సభనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I wish to clarify once more to the House that there is nothing new in this Bill. We have not even introduced signle new commodity. What all is there in the A.P.G.S.T. Act from the year 1957, I think, still remains and it still holds. There is no additional tax. There is nothing new. Here we have merged these four things and brought them together. All economists have been asking for a merger. Trade and industry is asking for it. All are asking for it except those who are interested in encouraging black-money and corruption in this country. They are the ones coming against this simplification. The Congress is a Party which does not know the difference between right hand and left hand. Their Union Finance Minister talks about simplification and they here stage a walk out.

(Interruption)

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, మంత్రిగారు ఏమి చెబుతున్నారో మాకు వినపడడం లేదు. అది లేదు. ఇది లేదు అంటున్నారు. మేము మొత్తం బిల్లును వ్యతిరేకించడం లేదు. మేము కోరేది ఒక్కటే. దాదాపు 32 వస్తువులలో కొన్ని మినహాయించారు. కొన్ని మినహాయించలేదు. చెప్పుల ధర రు. 50 లు అన్నారు. సామాన్యుడు వేసుకునేవి కూడా రు. 70, 80 లకు తక్కువ లేవు అందుచేత సెలక్టు కమిటీకి పంపించండి. మా ఎమెండుమెంటుకు వోటింగు పెట్టినా వీగిపోతుంది. మాకు అవకాశం లేదు. కాబట్టి ఇప్పటికయినా డివిజన్ కోరుతున్నాను.

Chairman Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1995 referred to a Select Committee."

Chairman:- Motion moved. The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1995 be refferred to a Select Committee."

(Pause)

The Motion was negatived and the amendment was lost.

Chairman:- Now, the question is:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1995 be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

(Clauses)

Chairman:- Now, the question is:

"That Clauses 2 to 18, Schedules 1 to 5, 6 and 7 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 to 18, Schedules 1 to 5, 6 and 7 Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- Chairman Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1995 be passed".

Chairman:- Motion moved. The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1995 be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2. 1995, భారతీయ స్టాంపుల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు:

Sri N. Chandrababu Naidu:- Chairman Sir, with your permission, I beg to move:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1995 be taken into consideration."

Chairman:- Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మెయిన్ అబ్జెక్ట్సు చెబుతాను. ఏదయితే ఈరోజు ఎమెండిమెంట్సు తెస్తున్నామో ఇవన్నీ కూడా రేషనలైజేషన్ చేయడానికి, సింప్లిఫై చేయడానికి అదే విధంగా ఈ యొక్క స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మీరు చూస్తే ఇన్ని రోజులుగా ఈ డిపార్టుమెంటులో చాలా అవినీతి ఉందని, మిస్ అప్రాప్రియేషన్‌కు స్కోప్ ఉందని చాలా మంది మాట్లాడుతున్నారు. ఈ రోజు ఈ స్టాంప్స్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటును ఇంకా సింప్లిఫై చేయాలని అదే విధంగా రేషనలైజ్ చేసి ఎవరయితే రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారో వారికి ఏ మాత్రం హెరాస్‌మెంట్ లేకుండా ప్రొసీజర్ సింప్లిఫై చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ రోజు మెయిన్‌గా ఎక్కడెక్కడయితే ఇలాంటి వాటికి స్కోప్ ఉన్నదో అవన్నీ ఐడెంటిఫై చేశాము. మీ అందరికి తెలిసిన విషయమే. వాల్యుయేషన్ విషయం అంతకు ముందు చేసేవారు కాదు. ప్రింటెడ్ డాక్యుమెంట్‌లో రిజిస్ట్రార్ దగ్గర ఉండి ఎంత వాల్యూ వేసిందీ తెలియక చాలా మంది డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అందుకని రాష్ట్రం మొత్తం మీద ప్రాపర్టీస్, ల్యాండ్స్ రిజిస్టర్ చేసేచోట దానికి వాల్యుయేషన్ ఫైనల్ చేసిన తరువాత బుక్స్ ప్రింట్ చేసి అక్కడ నోటీసు బోర్డులో ఎం.ఆర్.ఒ. పెట్టాలి. ఎవరయినా కొనుక్కోవాలన్నా ప్రైస్‌కి కూడా పెడుతున్నాము. ఇవన్నీ కూడా కంప్యూటర్ చేయడం జరుగుతుంది. ఇక్కడ అమ్మడం జరుగుతుంది. అప్పుడు ప్రాపర్టీ ల్యాండ్ వాల్యూ ఏ మాత్రం దేనికి కూడా అవకాశం లేకుండా స్టాంప్ డ్యూటీ కట్టి వాటిపైన రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. అదే విధంగా ఈరోజు ప్రొఫార్మా ఏదయితే ఉన్నదో ఇది ఎప్పటి నుంచో కూడా అక్కడ డాక్యుమెంటరీ రైటర్ వ్రాస్తున్నారు. అర్థం కాని భాషలో కొన్ని విషయాలు తెలియక సమస్యలున్నాయి. అందుకని ఒక స్టాండర్డ్ ప్రొఫార్మాలో అందరికీ అందచేయడం జరుగుతుంది. వారు దానిలో వ్రాసిన తరువాత దాని ప్రకారం రిజిస్టర్ చేస్తారు. స్టాండర్డ్ ప్రొఫార్మా ఇచ్చిన తరువాత అక్కడ జిరాక్స్ మెషిన్ కూడా అరేంజ్ చేస్తున్నాము దానిలో జిరాక్స్ కాపీలు తీసి రిజిస్ట్రార్ ఆఫీసులో ఇస్తారు. ఇదివరకు మార్నింగ్ ఆఫీసుకి పోతే 5, 6 రోజుల తరువాత మాన్యుస్క్రిప్ట్‌లో రాసుకోవడం అవన్నీ చేశాక 5, 6 రోజులు తిరిగిన తరువాత రిజిస్ట్రేషన్ కాపీలు ఇస్తున్నారు. ఆ విధంగా కాకుండా ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్ అన్న పద్ధతిలో ఎవరయితే ఫస్ట్ రిజిస్టర్ చేసుకుంటారో వారికి ఫస్ట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని, బ్యాంకుల్లో ఫస్ట్ ఎవరు వెళితే వారికి టోకెన్ ఇచ్చి దాని ప్రకారం డబ్బులు ఇస్తారో అదే ప్రకారంగా సేమ్ డే రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా

జరుగుతుంది. ఉదయం ఇస్తే మధ్యాహ్నం రిజిస్ట్రేషన్ ఫైనల్ చేసి అరోజే రిజిస్టర్డ్ కాపీ ఇచ్చే విధంగా ప్రయత్నిస్తారు. కంప్యూటరైజేషన్ ద్వారా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలనుకుంటే అది ఇవ్వగలుతాము. 4, 5 రోజులు తిరిగే పని పోతుంది. అదే విధంగా డిపార్టుమెంటు మొత్తం ట్రాన్స్‌పరెంట్‌గా పెట్టాలని ఉద్దేశ్యం ఉంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఏ విధంగా పని చేస్తున్నదో ఆ విధంగా రిజిస్ట్రేషన్ పని చేయాలని మా ఉద్దేశ్యం. కొన్ని ఏరియాలలో రిజిస్ట్రార్ ఆఫీసులు ఎక్కడెక్కడో ఉంటాయి. వాటిని వెదుక్కోవాలంటే చాలా ప్రాబ్లమ్ అవుతుంది. ఆ విధంగా కాకుండా ముఖ్యమైన కేంద్రాలలో ఎక్స్‌పెరిమెంట్‌గా 5, 6 ప్రాంతాలలో రిజిస్ట్రేషన్స్ పెట్టి అక్కడ 2, 3 రిజిస్ట్రార్‌లను పెట్టి అవసరం అయితే బయట వారు కూడా చూసే విధంగా గ్లాసు డోర్స్ పెట్టి అవినీతికి తవు లేకుండా ట్రాన్స్‌పరెంట్‌గా చేయాలనే ప్రతిపాదన ఉంది. అది కూడా మీకు మనవి చేస్తున్నాను. దానికి కూడా మేము ప్రయత్నం చేస్తున్నాము. మార్నింగ్ 10-30 కి వస్తే కూపన్ తీసుకుంటే ఫస్టు వచ్చిన వారికి ఫస్టు ఇస్తారు. బ్యాంకుల్లో ఏ సిస్టం ఉన్నదో ఆ సిస్టం ఇక్కడా వర్తిస్తుంది. ముందు వచ్చిన వారికి ఇస్తారు. ఇవన్నీ చేయాలని ఆలోచిస్తున్నాము. అదే విధంగా స్పెషల్ రిజిస్ట్రార్ ఆఫీసు పెట్టి ఇన్‌స్పెక్షన్ ఎన్ ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని ఇవన్నీ కూడ తీవ్రతరం చేయాలని ఈ విధంగా గవర్నమెంటు ఆదాయం పెంచాలని మీకు తెలియజేసుకుంటున్నాను. స్టాంప్స్ దొరకక పోతే చాలా సమస్యలు వస్తున్నాయి. అందుకని డ్రాఫ్టు రూపేణా, పోస్టల్ ఆర్డర్స్, క్యాష్ కూడా యాక్సెప్టు చేసే విధంగా ప్రపోజల్స్ పెట్టాలని ఇవన్నీ కూడా ఇంప్లిమెంట్ చేయాలని చూస్తున్నాము. వెండర్స్ ఇప్పటికే చాలా లిమిటెడ్‌గా ఉన్నారు. ఫ్రీగా స్టాంప్స్ దొరికితే కొంత సమస్య పోతుంది. వెండర్స్‌కి ఫ్రీగా లైసెన్సులు ఇచ్చి వారిని ఎంకరేజ్ చేయాలని ఇంకా ఎక్కువగా వాటిని పెంచాలని చూస్తున్నాము. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటును మోడరనైజ్ చేయాలని ప్రజలకు ఏ మాత్రం కష్టం లేకుండా చేయాలని ఇవన్నీ చేస్తున్నాము. గౌరవ సభ్యులందరూ ఆలోచించి తమ సూచనలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అయితే డిపార్టుమెంటులో నేను తెచ్చిన ఛేంజెస్ చాలా తక్కువ. పెద్దగా పెంచింది కూడా ఏమీ లేదు. మెయిన్‌గా ఆర్టికల్-6 లో ఎ.బి.సి.డి. ఇవన్నీ కూడా 4 కాలమ్స్ ఉన్నాయి. దీని తరువాత ఇంకో స్పెషల్ క్లాజు (బి) పెట్టి ఎందుకంటే ఈరోజు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మామూలుగా 5 శాతం స్టాంప్ డ్యూటీ చేసుకునే విధంగా ఉంది. అగ్రిమెంట్స్ పేరుతో చాలా 3-30
మంది రిజిస్ట్రేషన్ చేసుకోకుండా అందులో క్లాజ్, నిర్మాణపు అగ్రిమెంట్స్ అనే పేరుతో మ.
రిజిస్ట్రేషన్ చేసుకోకుండా వంద రూపాయల స్టాంప్ పేపర్ మీద అగ్రిమెంట్ చేసుకోవడం. దానిపైన ఈ ట్రాన్సాక్షన్స్ అన్నీ జరుగుతూ వున్నాయి. అలాంటి అగ్రిమెంట్స్ అన్నిటిమీద కూడా రాబోయే రోజులలో 5 శాతం టాక్సేషన్ పెట్టడం జరుగుతుంది. ఈ రోజు రియల్ ఎస్టేట్స్ కానీ, మిగిలిన వాళ్ళందరు కూడా వ్యాపారం చేస్తున్నారు. యాక్చువల్‌గా వాళ్ళు రిజిస్ట్రేషన్ చేసే నాటికి ఈ 5 శాతం తగ్గకుండా మిగిలిన 9 శాతం కలిపి చేస్తామని కూడా తెలియజేస్తున్నాను. టోటల్‌గా 14 శాతం ట్యాక్స్ వున్నది. ఈ 14 శాతంలో కూడా బేసిక్ స్టాంప్ డ్యూటీ 8 శాతం, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ లోకల్ బాడీస్‌కు వచ్చే 5 శాతం, అదే విధంగా రిజిస్ట్రేషన్ ఫీజు 1 శాతం. కాబట్టి ఈ రోజు 5 శాతం అగ్రిమెంట్ బేస్ మీద కలిపి

చేసుకుని మరల వారు ఎప్పుడయితే రియల్ రిజిస్ట్రేషన్ చేసుకుంటారో ఆ రోజున 5 శాతం తగ్గిస్తామని కూడా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆర్టికల్ 42 లో జి.పి.ఎ. ఎవరయితే వున్నారో ఈ రోజు చాలా వరకు జి.పి.ఎ. పైన అగ్రిమెంట్ లాస్ట్ అంతా చేసుకోవడం దాని ద్వారా అమ్ముకోవడం అన్నీ జరుగుతున్నాయి. దీనికి కూడా అమెండ్‌మెంట్ తేవడం జరుగుతున్నది. ఈ రోజు దీని మీద రు. 50 లు కట్టి జి.పి.ఎ. పేరుతో ఆ ఆస్తులన్నీ అమ్ముకోవడం జరుగుతున్నది. దీని పైన 5 శాతం జి.పి.ఎ. ఎవరన్నా చేయాలన్నా 5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జి తేవడం జరిగింది. ఇది కూడా ఒక అమెండ్‌మెంట్ అని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మూడవ అమెండ్‌మెంట్ ఈ అపార్ట్‌మెంట్స్ అమ్మకంలో 8, 7, 6 శాతం వున్నది. ఈ రోజు 8 శాతం కార్పొరేషన్‌లో, 7 శాతం మున్సిపాలిటీలలో, 6 శాతం మిగిలిన ప్రదేశములలో వున్నది. అయితే ఈ రోజు దీని పైన బ్లాక్‌లో అపార్ట్‌మెంట్‌లనివ్వడం స్థిరాస్తి నిర్వచనం క్రింద వచ్చినా కంపల్‌సరీగా రిజిస్ట్రేసన్ చేయవలసిన అవసరం వున్నది. కానీ ఆ విధంగా గాకుండా అక్కడ ల్యాండ్ వుంటే ఆ ల్యాండ్‌నే తీసుకుని ఆ ల్యాండ్ వాల్యూకు రిజిస్ట్రేషన్ చేసి మొత్తం అపార్ట్‌మెంట్స్‌కు అమ్ముకుంటున్నారని తెలియజేసుకుంటున్నాను. అందుకని ఈ రోజు మేము దీని పైన రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే 5 శాతం నుంచి 6.3 శాతం అని డిస్కైడ్ చేయడం జరిగింది. ఇది చేసినప్పటికి కూడా బయట ఎవ్వరయినా రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రు. 2 లక్షల విలువ చేసే రిజిస్ట్రేషన్‌కు రు. 16 వేలు అవుతుంది. అదే ఫ్లాట్స్ అయితే రు. 12 వేలు అవుతుంది. అంటే రు. 4 వేలు కన్సెషన్ వుంటుంది. అదే విధంగా రు.2 లక్షల 25 వేలు అయితే బయట రిజిస్ట్రేషన్ అంటే ఇండివిడ్యువల్ ఇల్లు గనుక అయితే రు. 18 వేలు అవుతుంది. అదే ఫ్లాట్స్ అయితే రు. 13 వేలు అవుతుంది. అంటే రు. 5 వేలు కన్సెషన్ వుంటుంది. అదే విధంగా ఇండివిడ్యువల్ ఇల్లు గనుక రు. 2 లక్షల 50 వేలకు అయితే రు. 20 వేలు అవుతుంది. అదే ఫ్లాట్స్ అయితే రు. 14 వేలు అవుతుంది. అంటే రు. 6 వేలు కన్సెషన్ వస్తుంది. ఈ విధంగా చూసుకుంటూ పోతే ఫ్యాయర్ వాల్యూ పెరిగే కొద్దీ రు. 9 లక్షలు అయితే రు. 17 వేలు, మామూలుగా రిజిస్ట్రేషన్ చేసుకునే దాని కంటే కూడా ఫ్లాట్స్‌కు కన్సెషన్ వుంటుందని తెలియజేస్తున్నాను. ఈ రిజిస్ట్రేషన్ వల్ల పక్కా డాక్యుమెంటేషన్ వస్తుంది. దాని వలన కూడా ఇబ్బందులు లేకుండా ఫ్యూచర్‌లో వాళ్ళకు పర్మనెంట్ డాక్యుమెంట్ వస్తుందని తెలియజేస్తున్నాను. నేను పెద్దగా టాక్సేషన్ తేలేదు. నేను చూపించినట్లు రు. 83 కోట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో అధికంగా తేవాలనే ప్రయత్నం చేస్తున్నాను. ఇది ఇంకా పెరిగినా ఆశ్చర్యం లేదు. ఎందుకంటే నేను ఇటీవల కొన్ని, కొన్ని స్టేట్‌మెంట్స్ ఇచ్చిన తరువాత రు. 303 కోట్లు మామూలుగా రిజిస్ట్రేషన్ వల్ల వస్తుందని లాస్ట్ యియర్ ప్లాన్‌లో పెట్టుకున్నారు. కానీ ఇవన్నీ చూసిన తరువాత ఈ సంవత్సరం జి.పి.ఎ.లు కానీ అగ్రిమెంట్ హోల్డర్స్ అంతా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. ఈ ఒక్క నెల, నెలన్నరలో అడిషనల్‌గా రు. 5 కోట్లు వచ్చింది. ఈ మూడు నెలల్లో రు. 150 కోట్లు విలువ చేసే రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారు. ప్రజలకు హెరాస్‌మెంట్ లేకుండా గవర్నమెంట్‌కు ఆదాయం వచ్చే విధంగా అడ్మినిస్ట్రేషన్‌ను మోడరనైజ్ చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. నాకు తెలిసినంత

వరకు ఈ బిల్లు సభ్యులు ఎవ్వరికి అభ్యంతరం వుండదనుకుంటాను. ఇంకా పెంచమని కోరుతారేమో కానీ ఇది తగ్గించమని ఎవ్వరు కోరరని నేను అనుకుంటున్నాను. కాబట్టి సహృదయంతో ఇంకా మోడర్నైజేషన్‌కు ఏమయినా సజషన్స్ వుంటే యివ్వండి. అవన్నీ ఇంప్లిమెంట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ఎప్పటికప్పుడు ఇప్పుడే కాదు, హౌస్‌లోనే కాదు, బయట అయినా సరే సూచనలు యివ్వండి. వ్రాయండి. అవన్నీ కూడా పరిగణనలోకి తీసుకుని అన్ని విధాల డిపార్ట్‌మెంట్‌ను ఇంప్రూవ్ చేయడం కోసం ప్రయత్నం చేస్తాము. బిల్లు పైన అమూల్యమైన సూచనలు యివ్వవలసిందిగా సభ్యులందరిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఇండియన్ స్టాంప్స్ యాక్టు 1899వ సంవత్సరంలో స్వాతంత్రం రాక ముందు బ్రిటీష్ వాళ్ళు పెట్టిన యాక్టు. దీనికి సబ్సీక్వెంట్‌గా చాలా పెద్ద మొత్తంలో సవరణలు తీసుకువచ్చాము. 1974వ సంవత్సరంలో యాక్టుకు అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు 1990వ సంవత్సరంలో కూడ మనం అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. అట్లానే షెడ్యూల్ వన్-ఎ 25-4-1992న రావడం జరిగింది. షెడ్యూల్ వన్-ఎ కు కొన్ని అడిషన్స్, డిలీషన్స్ చేయడం జరిగింది. ఇప్పుడు షెడ్యూలు వన్-ఎ ఆర్టికల్ ఆరు తీసుకున్నట్లయితే అగ్రిమెంట్ అండ్ మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ అని వుంది. ఈ బిల్లులో పొందుపరచిన అమెండ్‌మెంట్‌లో If it exceeds Rs. 5010/-, Rs. 5020/- .. or whatever it may be, there is no change as far as the present act is concerned. ఇంకొకటి 'బి' పేరుతో it relates to construction of houses, buildingor a multi unit house or building or unit of apartments.. దీని మీద ప్రభుత్వ అభిప్రాయం ఎలా వుందంటే They would like to impose 5% tax. ఈ 5 శాతం ట్యాక్స్ దేని మీద వాల్యూ చేయాలని ప్రయత్నం చేశారంటే ఒకటి మార్కెట్ వాల్యూ అని లేకపోతే చేయబోయే నిర్మాణం యొక్క ఎస్టిమెటెడ్ కాస్టు అని, అంతవరకు అభ్యంతరం లేదు. కానీ it was stated that value arrived in accordance with the schedule of rates by the Public Works Department, whichever is higher. దీని మీద మూడు రకాల ఆల్టర్‌నేటివ్స్ చూపించారు. మన మినిస్టర్స్ వుండే బిల్డింగ్స్ కానీ, గవర్నమెంట్ బిల్డింగ్స్ కానీ రిజిస్ట్రేషన్‌కు ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వాల్యుయేషన్ చేస్తుంది. దానిలో కొన్ని తప్పులు జరగవచ్చు. ఒప్పులు జరగవచ్చు.

Let us not go into those details. ప్రతి ఫ్లాట్‌కు ఎక్స్ట్రా కట్టాలన్నా, చేయాలన్నా పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ చేతిలో పెట్టకుండా మార్కెట్ వాల్యూను బట్టి ప్రపోజ్ చేస్తున్న దాని ప్రకారంగా చేసినట్లయితే the interfernce of the Government Department will not come in our way. కరప్షన్ కూడా రావడానికి అవకాశం వుంటుంది. ఫండమెంటల్ రైట్స్ వున్నాయి.

Let us not give any scope for the Department people to interfere with the properties of the individuals. Everybody got right to acquire, hold and dispose of his property. Let us not interfere with the rights that are guaranteed under the Constitution, by giving power to the Public Works Department, so far as this aspect is concerned. I hope you will accept this contention of mine. తరువాత ఆర్టికల్ 42 క్లాజ్ వన్ మున్నది- "The entries relating to the following shall be added namely: when given for construction or for sale or for transfer in any manner whatsoever.... దీనిలో నోటరీ కానీ, పవర్ ఆఫ్ అటార్నీ కానీ దీనిని మిస్‌యూజ్ చేయడానికి అవకాశం వున్నదనే పద్ధతిలో తీసుకువచ్చారు. కానీ నేనంటున్నాను- యాడెడ్ అన్నప్పుడు 42 ఆర్టికల్‌లో వున్న ట్యాక్స్‌కు అడిషనల్‌గా వేసిన ట్యాక్స్ ఇది- 8 శాతం ప్లస్ 5 శాతం అంటే 13 శాతం లెక్క లేకపోతే 8 శాతంలో వున్న దానిని 5 శాతం తగ్గించారనే విషయం కూడా వున్నది. ఏదయితే ఆర్టికల్ 47లో చెప్పారో బిల్డర్స్‌కు సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందో దానికి సంబంధించి వంతవరకు కూడా Is it this 5% in addition to 8% or including this 8%? అడిషనల్ ట్యాక్స్ రేషనలైజేషన్ పెట్టిన ట్యాక్స్‌లో 8 శాతం తీసి వేసి 5 శాతం నే కూడా అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను క్లారిఫై చేసాను. 8 శాతం లేదు. 5 శాతం రేషనలైజ్ చేశాము.

Sri Gade Venkata Reddy:- You mean that you are reducing the tax. ఈ అపార్ట్‌మెంట్స్ కట్టడానికి కాస్ట్ కొంత పెరిగి పోయింది. ల్యాండ్ కాస్ట్ కూడా పెరిగి పోయింది- హైదరాబాద్ పట్టణంలో, విశాఖపట్టణం, విజయవాడ పట్టణాలలో

3-40 మ- కూడా ల్యాండ్ కాస్ట్ పెరిగింది. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది బిల్డింగు ఎపార్టుమెంట్సు కాస్టు కూడా పెరిగిపోతుంది. దీని వల్ల, అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమిటంటె, ఎపార్టుమెంట్స్‌కు సంబంధించినంతవరకు కన్‌స్ట్రక్టు చేసి, కొనుక్కునేవారిలో మిడిల్‌క్లాసు, లోయర్ మిడిల్‌క్లాసు, ఎస్పెషల్లీ పూరర్‌సెక్షన్స్ వుంటారు. వారికి యిది ఉపయోగపడదు – యిది మంచిది కాదు-

So, I request the Minister, that whatever amount he will get out of this will be spent in providing basic amenities to the people of that particular area from where this tax is collected. ఇంకొకటి ఏమిటంటె, దీంట్లో లాస్టులో తమరు ఎక్స్‌ప్షన్ క్లాజులో–

"The construction or value of apartment, flat or portion, or semi finished portion of structure or multistoryed building, as declared in the document by seller or builder... సెట్ ఆఫ్ ప్రొవిజన్ కూడా క్రియేట్ చేశారు. I will quote Article-6.

"The stamp Duty, if not, already paid or recovered on the agreement of sale.. will be adjusted towards a total duty levy on the sale deed". Sir, article-42 deals with GPA. If an agreement is going to be cancelled, whatever the amount that has been paid already... So, you can think of giving a set of provision. I request the Minister to consider that aspect. ఇక, మూడవది ఎందుకు యీ కన్సిడరేషన్ యివ్వవలసి వచ్చింది అయనకు తెలుసు. హైదరాబాదు సిటీలోనే 8 పర్సెంటు కలెక్టు చేస్తున్నాము. రిజిస్ట్రేషన్‌కు 6 పర్సెంటు, టోటల్ 14 పర్సెంటు. What is the reason for reducing the amount to 6%? I could not understand. It seems that tax concession was given to the builders on the representation which they have made to the Government, and which we did not accept previously, when they made a smiliar representation to us. The profits go to builders only but not to the real beneficiary. What is the reason behind it? In the name of rationalisation, you want to give to the builder, who is a rich man, well to do man. ఎందుకు కన్సెషన్ యివ్వవలసి వచ్చింది అనేది మాకు అర్థం కావడంలేదనే మాటను చెపుతున్నాను. ఈ విధంగా If you are going to extend concessions like this, it is not going to benefit the common man, middle class man, who is the ultimate owner of the flat. పెద్దవారికి బెనిఫిట్ అవుతుంది. నేను చంద్రబాబు నాయుడు గారికి ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను. వారి నుంచి తెలుసుకోవాలనుకుంటున్నాను. స్టాంపులు, జుడీషియల్, నాన్ జుడీషియల్ స్టాంపులు ఉన్నాయి. దీంట్లో సేల్ ఆఫ్ స్టాంపులు వున్నాయి; డాక్యుమెంటులు ఉన్నాయి. 1994-95లో ప్రొవిజన్ వున్నది; 1995-96లో రివైజ్డ్ ఎస్టిమేట్ ఉన్నది. టాక్సు కలెక్టు చేయడం జరుగుతుంది. Sir, regarding the sale of judicial stamps in 1994-95 a budget provision of Rs. 20,52,28,000/- was there and in the revised estimates it was around 25,85,00,000/-, in 1995-96. You are going to get about Rs. 80.00 crores on this Other receipts it is small amount. సింపుల్‌గా చెప్పారు. అది వస్తుంది యిది వస్తుందని చెప్పారు. The amount that you are going to get in 1995-96 is about Rs. 80,50,00,000/-. Total put together an increase of tax of Rs. 54.43 crores. Sir, on non-judicial stamps we are going to bring an

amendment. 1994-95లో అధ్యక్షా, 27-52 లక్షలు అయితే, రివైజ్డ్ ఎస్టిమేట్‌లో 26-85 వచ్చింది: Sir, in 1994-95 they are going to get about 230 crores. They have shown the figure. In 1994-95 revised estimates they have shown it as Rs. 247.00 crores. 26 కోట్లు ఆదాయం వస్తుంది 1994-95లో అనుకున్నారు.

Now, do you know what is the amount that you are going to get out of this. It is around Rs. 350 crores.

The additional tax that you are going to get out of this non-judicial stamps is around Rs. 192.56 crores. ఎంత ఆదాయం రాబోతుందనే విషయం కూడా ఒకసారిదృష్టిలో పెట్టుకోవాలి. 1974లో కోటి 30 లక్షలు వస్తే, యిప్పుడు 69 కోట్ల 50 లక్షలు రావడానికి అవకాశం వున్నది.

As I have already told, you are going to get an additinal tax of Rs. 192.54 crores by way of tax on non-judicial stamps. లెక్కవేస్తే, పంచాయితీలకు, మునిసిపాలిటీలకు 76 కోట్లు పోవడానికి అవకాశం వున్నది. అది కూడా లెక్క వేస్తే - total you are going to get Rs. 123.74 crores. రిజిస్ట్రేషన్‌కు ఎంతవస్తుంది రివైజ్డ్ ఎస్టిమేట్ లెక్కలు చూస్తే as per revised estimates of 1994-95 you are going to get Rs. 140.00 crores, on registration duties. ఎంత మీకు డిఫరెన్సు ఉన్నది. 100 కోట్లు రిజిస్ట్రేషన్ వల్ల వస్తుందంటున్నారు. బడ్జెట్‌లో 83 కోట్లు అని చెప్పారు. అది ఎలావస్తుందంటే, టాక్సు మూలంగా. 123 కోట్లు ప్లస్ 117 కోట్లు రావడానికి అవకాశం వున్నదన్న మాట. నేను ఎందుకు మనవి చేస్తున్నానంటే, ఏ టాక్సెస్ అయితే మీరు వేయము అన్నారో అవే వేస్తున్నారు. అందుకని మిత్రులందరూ అ విషయాన్ని గురించి చెప్పారు. ఈ విధంగా సింపుల్‌గా వున్నదనే మాట కాకుండా ఈ బిల్లును ఒకేసారి ఎజండాలో లేకుండాతీసుకురావడం జరిగింది. రూల్సుకు వ్యతిరేకంగా పెట్టడం జరిగింది. ఎమెండుమెంట్సు యివ్వడానికి అవకాశం లేదు. బ్రూట్ మెజారిటీ వున్నది. ప్రొసీజరు వున్నది. టాక్సు ఇంపోజ్ చేయడంలో ప్రభుత్వానికి ఒకటి మనవి చేస్తున్నాను. ఒకటి, రెండు, మూడు రోజులు పోయినంతమాత్రాన ఎంత పోతుంది? 10 లక్షలు పోవచ్చు, 4 లక్షలు పోవచ్చు. ఎన్నో సార్లు చెప్పాము. సెలెక్టు కమిటీకి రిఫర్ చేయాలని చెప్పడం జరిగింది. అందరి ఒపీనియన్ తీసుకోవడానికి అవకాశంవున్నది.

Sri P. Ashok Gajapathi Raju:- When you were in power, how many taxation Bills did you send to the Select Committee? Please let us know that. That is something we missed out when we were in oppostion.

Sri Gade Venkata Reddy:- You are going to bring amendments in the name of rationalisation and trying to get more money.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మేము ఎక్కడ కూడా మీరు చెప్పినట్లు పెంచలేదు. 6 పర్సెంట్, 7 పర్సెంట్, 8 పర్సెంటు పెంచామని చెప్పారు. ఇంకొకటి ఏమన్నారంటె, రివిజన్ వల్ల ఎక్కువ బడ్జెట్ వస్తుందని – అది కరెక్టు కాదన్నారు. మేము రేషనలైజ్ చేస్తున్నాము. ఎక్కడైనాసరె మార్కెట్ వాల్యూ కంటె చాలా తక్కువ వుంటుంది. మనకు తెలుసు. ఎక్కడైనా వుంటె చెప్పండి? మేము ఏక్షన్ తీసుకుంటాము ఇంతకు 3.50 ముందు హైదరాబాదులో సరిగా, సక్రమంగా ఎకౌంట్ ఫర్ కాలేదు. నేను ఇది ఉదాహరణగా మ మాత్రమే చెబుతున్నాను. ఇదంతా స్ట్రీమ్‌లైన్ చేయడం మొదలుపెడితే రు. 70 కోట్ల అదాయం వచ్చింది. ఇంకా ఎక్కువ అదాయం వస్తే సంతోషమే. మేము రేషనలైజ్ చేశాము. ట్యాక్స్ ఎక్కువ చేశాము.

Sri Gade Venkata Reddy:- Sir, General principle of taxation is one thing. Suppose, if we collect Rs. 100.00 crores per year, it is generally escalation of prices. ఎస్కలేషన్ 11 శాతం నుండి 15 శాతం వరకు వుంటుంది. But if you do not think more about rationalisation... రేషనలైజేషన్ పేరుతో వందల కోట్ల రూపాయలు పెంచడం వుండదు. సేల్స్ ట్యాక్స్ విషయంలో your goods value is Rs. 2800.00 crores. But you are now saying about Rs. 2600.00 crores towards the taxes. నేను ఏమి అంటున్నానంటే...

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, వారు పొరబాటు పడుతున్నారు. ఎవరయితే ట్యాక్స్ కలెక్టు చేస్తున్నారో వారి ద్వారా గవర్నమెంట్‌కు ట్రాన్స్‌ఫర్ కాకుండా లీకేజీ అవుతోంది. ఇలా చేయడం వల్ల గవర్నమెంట్‌కు ఆదాయం వస్తోంది. ఇందులో కూడా క్వశ్చన్ చేస్తే, మమ్మల్ని కూడా బలపరచమంటే, అందరమూ బలపరుద్దాము.

Sri Gade Venkata Reddy:- I am not opposing your move of getting more taxes or collecting taxes from the people who can afford to pay. We are for it. ట్యాక్స్ ఎవేజన్ చేసేవారు చాలా వరకు భాగ్యవంతులే. పేదవారు ప్రభుత్వానికి భయపడి ట్యాక్స్ కడతారు. భాగ్యవంతుడు డబ్బు కట్టడం లేదు. భాగ్యవంతులు దగ్గర వసూలు చేయండి. I am for it. We are supporting that move. లెక్కలు చూస్తే చాలా వున్నాయి. మిత్రులు బాపిరాజుగారు మాట్లాడుతూ చెప్పారు. ఒక మహానుభావుడు రు. 8 కోట్లు బాకీ వుండగా మరొక మహానుభావుడు రు. 5 కోట్లు ప్రభుత్వానికి బకాయిలు చెల్లించవలసి వున్నాడట సేల్స్ ట్యాక్స్. ఇలాంటివన్నీ కలెక్టు చేయండి. As far as Excise Department

is concerned nearly an amount of Rs. 52.00 crores arrears are pending. నేను మనవి చేస్తున్నాను. We have taken steps. మేము స్టెప్స్ తీసుకునే సమయంలోనే మీరు అధికారంలోకి వచ్చారు. మేము యాక్షన్ తీసుకోవాలని నిర్ణయించుకున్న సమయంలోనే ప్రజలు మమ్మల్ని యిక్కడకు (ప్రతిపక్షస్థానంలోకి)

పంపారు. That is a different issue. ఏది ఏమైనప్పటికి ట్యాక్సేషన పరుతో మీరు చేసేది ఒకటి చెప్పేది మరొకటి అని మనవి చేస్తున్నాను. సక్రమంగా చేయడం లేదు. సక్రమంగా చేస్తేనే ట్యాక్సుల ద్వారా యిన్కం పెరుగుతుందని మనవి చేస్తున్నాను.

బిల్డర్స్‌కు కన్సెషన్ ఎందుకు యిచ్చారనేది ఆలోచించవలసి వున్నది. మీరు రేషనలైజ్ చేశారు. బిల్డర్స్‌కు కన్సెషన్స్ యిస్తున్నారు. ఎవరైతే పవర్ ఆఫ్ అటార్నీ నోటరీ పేరుతో చేస్తున్నారో అటువంటివి లైమ్‌లైట్‌కు తీసుకువచ్చి ట్యాక్స్ కలెక్టు చేయడం ఒక స్టెప్. It is a good step. As far as that aspect is concerned, I am appreciating the move. I thank you for the opportunity given.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, మొత్తం మీద ఈ బిల్లు బాగానే వుందని మేము అభిప్రాయపడుతున్నాము. ఎందుకంటే దీనివల్ల ఆదాయం పెరిగే మాట వాస్తవం. గతంలో ఈ ఆదాయం ప్రభుత్వముకు రాకుండా పెద్దపెద్ద వారు దీన్ని మిస్‌యూజ్ చేసే వారు. ముఖ్యంగా అగ్రిమెంట్స్ పేరుతో మిస్‌యూజ్ చేసేవారు. ల్యాండ్ రిఫార్మ్స్ యాక్టు వచ్చినప్పుడు తెల్లకాగితం మీద అగ్రిమెంట్స్ వ్రాసుకొని లక్షల ఎకరాల భూమి యాక్టు క్రిందకు రాకుండా లిటిగేషన్స్ పెట్టి ప్రభుత్వానికి బడిదుడుకులు కల్పించేవారు. పట్టణాలలోని లక్షాధికార్లు, కోటీశ్వరులు అటువంటి పనులు చేయకుండా యీ యాక్టుకు చక్కటి ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చినందుకు సంతోషం. దీన్ని వెనుకటికి కూడా వర్తించే విధంగా అప్లయ్ చేయవలసిందిగా మేము మొట్టమొదటి నుండి కోరుతున్నాము. అన్ని డిపార్ట్‌మెంట్స్ కంటే ఈయొక్క రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కి లంచాలు తినడంలో ఎక్కువ పేరు వుంది. దీనివల్ల వారు అనుకున్న దానికంటే ఎక్కువ ఆదాయమే ప్రభుత్వానికి వస్తుంది. కానీ లూప్‌హోల్స్ లేకుండా చూడాలి. బిల్డర్స్‌కు వారు కన్సెషన్ యివ్వడం ధర్మం కాదు. వారు కోట్ల మీద బిజినెస్ చేస్తారు. భారం మాత్రం మిడిల్ క్లాస్ వారిపైన పడుతుంది. ఒకటి, రెండు గదులు తీసుకున్నా ధర పెరుగుతుంది. కన్సెషన్ మాత్రం బిల్డర్స్ అనుభవిస్తూ వుంటారు. దీన్ని మార్పు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా పట్టణాలలో, మునిసిపాలిటీలలో భూములకు రిజిస్ట్రేషన్ ఫీజుకు అల్‌రెడీ ఫిక్స్ చేశారు. ఆ రేటు వేయనట్లయితే రిజిస్టర్ చేయరు. అన్ని స్థలాల విషయంలో ప్రభుత్వం వేల్యూ నిర్ణయించాలి. కేవలం ఎగ్రిమెంట్ చేసుకుని ఇళ్లు కడుతున్న విధానాన్ని యాక్టు ద్వారా ప్లగ్ చేయడం బాగుంది. దీనివల్ల అనుకున్న దానికన్నా ఎక్కువ ఆదాయం వస్తుంది. నాదీ ఒక సజెషన్. డాక్యుమెంట్ రైటర్స్ వున్నారు. లంచగొండి విధానం ఎక్కడ వుందంటే సబ్‌రిజిస్ట్రార్ దగ్గర నుండి మొదలవుతోంది. ఆయన లైసెన్స్ యిస్తారు. తరువాత తక్కువ ధర చేసి లంచం పుచ్చుకొని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతోంది. లైసెన్స్ విధానం వారి చేతిలో లేకుండా వేరే డిపార్ట్‌మెంట్ చేతిలో పెడితే లంచగొండి విధానం కొంతవరకు తగ్గుతుంది. ఫారమ్స్ ప్రింట్ చేసినట్లుగా చెప్పారు. ఆ ఫారమ్స్ ఎక్కడ పెట్టారు?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- ఒక ప్రొఫార్మా ప్రింట్ వేసి అందరికీ ఎవ్వైలబుల్‌గా వుండే విధంగా పెట్టాము. ల్యాండ్ సర్వే నంబర్, గ్రామం వివరాలు, వ్యక్తి వివరాలు తప్ప మిగతా వివరాలన్నీ ప్రింట్ చేయబడి రెడీగా వుంటాయి. అవి ఫిలప్ చేస్తే సరిపోతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, డాక్యుమెంట్స్ రైటర్స్ అవసరం లేదా?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, అంతా కంప్యూటరైజ్ చేసి, రిజిస్ట్రేషన్‌కు వచ్చినప్పుడు సర్వే నంబర్, మొదలైన వివరాలను తీసుకొని కంప్యూటర్ షీట్ పూర్తి డిటైయిల్స్‌తో తీసుకుని సంతకం చేసే విధంగా లేటెస్ట్‌గా పెట్టబోతున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, దానివల్ల యింకా ఎక్కువ ఆదాయం వస్తుంది. లూప్ హోల్స్‌ను ప్లగ్ చేసిన వారం అవుతాము. ఇంకా ఎక్కువ ఆదాయం ఈ డిపార్ట్‌మెంట్‌కు తీసుకురావచ్చు. టౌన్స్‌లో బ్లాక్ మనీ వున్న వారే పెడుతున్నారు కాబట్టి ఎంత ట్యాక్స్ వేసినా ఫరవాలేదు. వారు భరించగలరు. ఇదంతా ట్యాక్స్ ఎవేజర్ వల్ల వచ్చిన డబ్బే అందువల్ల దానిమీద ఎక్కవ వడ్డించినా తప్పు లేదని చెబుతూ ఈ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తున్నాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, బిల్లు వరకు బాగానే వుంది. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో వున్నంత లంచగొండితనం వేరే డిపార్ట్‌మెంట్‌లోను లేదు. భూమి విలువ రు. 10 వేలు వుంటే రు. 2 రు. 3 వేలో వ్రాసి, వారు వేరు తినే పద్ధతి యిక్కడ వుంది. దీన్ని అరికడతాము అంటే చాలా ఆశ్చర్యకరంగా వుంది. లంచగొండి విధానాన్ని అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచవలసిన అవసరం వుంది. అదేవిధంగా మిడిల్ క్లాస్ విషయంలో పన్నుల భారం కొంత తగ్గిస్తే మంచిదని నా అభిప్రాయం. స్వంత ఇల్లు సిటీలో కట్టుకోవాలంటే కనీసం రు. 2 లక్షలో రు. 3 లక్షలో అవుతుంది. అందువల్ల రు. 3 లక్షల లోపు వున్న నిర్మాణాలు మీద ట్యాక్స్ తగ్గించ వలసిందిగా కోరుతున్నాను. అపార్ట్‌మెంట్స్ కట్టే వారి మీద ఎక్కువ భారం వేసినా ఫరవాలేదు. మధ్యతరగతి వారి మీద ఎక్కవ భారం పడకుండా తగ్గించే విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. లంచగొండి తనం తగ్గించే విషయంలో ఎవరు ఎంత చెప్పినా మనుషులు వారే. నిన్న మొన్న మనం చూసిన వారే. వారిని పట్టుకోవడం, అరికట్టడం అంత సులభం కాదు. సర్టిఫికేట్ యివ్వడానికి (లైసెన్స్) మరొకరు కావాలని మిత్రులు సూచించారు. అప్పుడు మరో రెండు భాగాలు లంచం యాడ్ అవుతుంది. అంతే తప్ప ఏదో కలిసి వస్తుందని నేను అనుకోను. వారికి తినడం (లంచం) బాగా అలవాటు అయింది. అవినీతిని పటిష్టంతంగా అరికట్ట గలిగితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ప్రజలకు సౌలభ్యం కలుగుతుంది. ఇందాక వెంకటరెడ్డిగారు చాలా బాగా చెప్పారు. వారు అధికారంలో ఉన్నప్పుడు కన్నా, అపోజిషన్‌లో ఉన్నపుడే బాగా రాణిస్తున్నారు. మంత్రిగా ఉన్నప్పుడు సమాధానం చెప్పడానికి ఇబ్బంది పడేవారు. ఇప్పుడు చాల చక్కగా వాదిస్తున్నారు.

4.00 సా.

మొత్తం మీద ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఒకటి మాత్రం మినహాయింపు ఏమిటంటే, మధ్య తరగతి వాళ్లకు 5 శాతం పన్ను నుండి ఏ మూడో, నాలుగో శాతానికి తగ్గిస్తే బాగుటుందని సూచిస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు ఎట్లా ఉందంటే "చిన్న పిట్ట, కూత పెద్దది" గా ఉంది. ఈ బిల్లు చూస్తుంటే ఏమి లేదు కాని, చంద్రబాబు నాయుడుగారు చెపుతున్నట్లు కొన్ని వందల కోట్ల రూపాయల రాబడి మాత్రం వస్తుంది. అయితే ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం పెరుగుతున్నదంటే పరోక్షంగా సామాన్య ప్రజలే దానిని భరించవలసి ఉంటుంది. అదే విధంగా జ్యుడిషియల్, నాన్-జ్యుడిషియల్ స్టాంప్‌లు రేట్లు బాగా పెంచుకోవడం జరిగింది. 5 వేల రూ.ల కంటే ఎక్కువ విలువ భూములకు అగ్రిమెంట్‌లు వ్రాసుకొనేటప్పుడు 10 రూ.లు, అదే విధంగా 5 వేల రూ.ల నుండి 20 వేల రూ.ల విలువ గల భూములకు సంబంధించి అగ్రిమెంట్ వ్రాసుకొనేటప్పుడు 20 రూ.లు ఈ విధంగా స్టాంప్‌ల ఫీజులు పెంచుకోవడం జరిగింది. అయితే ఈ మధ్య కాలంలో స్టాంప్ వెండర్స్‌ను మూసివేస్తామనే అనుమానం కల్గుతున్నది...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాల్‌రెడ్డిగారు మీరు అపార్థం చేసుకొంటున్నారు. ఇప్పుడు ఏది అయితే మీరు అన్నారో, 5000 వేల.రూ.ల. విలువ గల ఆస్తుల విషయమ్మై 10 రూ.లు అని చెప్పారో అవి అన్నీ "యాజ్ ఇట్ ఈజ్" గా ఉన్నదే. నేను పెంచలేదు. ఇందాక వెంకటరెడ్డిగారు చెప్పారు "ఎనీ అదర్ కేసు" లో 100 రూ.లు స్టాంప్ ఫీజు పెట్టడం వల్ల జి.పి.ఏ.లు వ్రాసుకొని, అగ్రిమెంట్సు వ్రాసుకొంటున్నారు. దాని వల్ల మనకు రావలసిన ఆదాయం పోతున్నది. 100 రూ.ల స్టాంప్ ఫీజుతో ఎన్నో ట్రాన్సాక్షన్స్ చేసుకోంటున్నారు. దానిని ప్లగ్ చేయడం కోసం అగ్రిమెంట్ మీద కూడ ఫైవ్ పర్సెంట్, టెన్ పర్సెంట్ అలా పెంచాం. దటీజ్ ది కేస్. మీరు దానిని అర్థం చేసుకోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నేను అర్థం చేసుకొన్నాను అధ్యక్షా, అందులో భేధాభిప్రాయం లేదు. ఒక విషయం మంత్రివర్యులను కోరేదేమిటంటే, స్టాంప్ వెండర్స్‌ను తీసేస్తారేమోనని వారంతా భయాందోళనలు చెందుతున్నారు. వాళ్లను రద్దు చేసే మాట వాస్తవమా? కాదా? దానికి సమాధానం చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. అంతే కాకుండా అపార్ట్‌మెంట్స్ విషయం చెప్పారు. బిల్డర్స్ అపార్ట్‌మెంట్స్ కట్టిన తరువాత ఒక్కొక్క ఫ్లాట్‌ను ఇండివిడ్యుయల్‌గా రిజిస్ట్రేషన్ చేసి, ఆ రకంగా స్టాంప్ డ్యూటీ పెంచి, రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి, ఆదాయాన్ని పెంచుకొంటామని మంత్రివర్యులు చెప్పారు. అయితే దీని వల్ల సామాన్య మానవుడి మీద, ఉద్యోగస్తుల మీద, రెడిమేడ్ ఇళ్లు కొనే వారి మీద భారం పడుతుంది. దీని వల్ల బిల్డర్సుకు మీరు పరోక్షంగా సహాయపడుతున్నారు. అపార్ట్‌మెంట్స్ విషయమ్మై గతంలో కొన్ని నియమ నిబంధనలుండేవి. మీకు తెలుసు హైదరాబాద్ సిటీ జనాభా ఏ విధంగా పెరిగిపోతున్నదో. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఫ్లోర్ స్పేస్ ఇండెక్సు (ఎఫ్.ఎస్.ఐ) ఉండాలి. దానిని మీరు ఇప్పుడు 1:2.5

ఉండేటట్లు వేసినట్లు తెలుస్తున్నది బిల్డర్సు కోరిక మీద· వారికి పరోక్షంగా లాభం చేస్తున్నారు· ఇది ఎంతవరకు సమంజసం? ఈనాడు హైదరాబాద్ సిటీ జనాభా, చుట్టుప్రక్కల ఉన్న 9 మున్సిపాల్టీలకు కలుపుకొంటే, 50 లక్షల వరకు ఉంది· వీరందరికీ డ్రైనేజ్, రోడ్లు, పార్కులను ఇచ్చే పరిస్థితుల్లో లేము· ఇప్పుడు ఈ ఎఫ్·ఎస్·ఐ·ను పెంచడం వల్ల ఈ సౌకర్యాలన్నీ మీరు ఏ విధంగా ఇవ్వగల్గుతారని మీ ద్వారా అడుగుతున్నాను· సిటీ అవుట్‌స్కర్ట్సులో ఎఫ్·ఎస్·ఐ·ను పెంచండి కాని, సిటీ లిమిట్స్‌లో పెంచకండి· లేకపోతే సిటీలో ఇంకా జనాభా పెరిగిపోతుంది· డబ్బు వస్తుందనే ఆలోచన మాత్రం మంచిది కాదు అని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసుకొంటున్నాను· గతంలో ఉన్న 25 కోట్ల రూ·ల ఆదాయం ఇప్పుడు మూడు నెలలకు ఒకసారి సుమారు 85 కోట్ల రూ·లకు పెరుగుతుందని, ఆ విధంగా సంవత్సరానికి సుమారు 400 కోట్ల రూ·ల వరకు పెరిగే పరిస్థితి ఉందని మంత్రిగారు చెప్పారు· అందుకే నేను చెప్పాను చిన్న పిట్ట, కూత పెద్దదని· సరే వారికి బలం ఉంది చట్టాన్ని తెచ్చుకొంటారు, పాస్ చేసుకొంటారు, కాని నేను కోరేదేమిటంటే, అపార్టుమెంట్స్ ఫ్లాట్స్ కొనే వారికి ఇండివిడ్యుయల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించాలని, మీకు తెలుసు హైదరాబాద్‌లో భూమి విలువ ఎలా పెరుగుతున్నదో· భూమి విలువ ఒక సైంటిఫిక్ పద్ధతిలో, ప్రణాళిక బద్ధంగా పెరగకుండా ఈ 15 సంవత్సరాల్లో ఎన్నో రెట్లు పెరిపోయింది· అధ్యక్షా, హైదరాబాద్‌లో చూస్తున్నాం· 10 సంవత్సరాల క్రితం గజం 10 రూ·లు ఉన్న స్థలం, ఈనాడు 100 రూ·లు, 100 రూ·లు ఉన్న గజం 1000 రూ·లు, 1000 రూ·లు ఉన్న గజం స్థలం ఈనాడు 10 వేల రూ·లకు పెరిగింది· గజం 10 వేల రూ·లకు హైదరాబాద్ సిటీలో అమ్ముడు పోతుంటే, స్టాంప్ డ్యూటీ రూపంలో ప్రభుత్వానికి కోట్ల రూ·లు ఆదాయం రావడానికి ఆస్కారం ఉంది· అయితే ఎఫ్·ఎస్·ఐ· పెంచడం వల్ల సిటీలో మరింత ట్రాఫిక్ పెరిగే ప్రమాదం ఉంది· మీరు ఎటూ మళ్లీ చుట్టుప్రక్కల ఉన్న 9 మున్సిపాల్టీలను కలిపి గ్రేటర్ హైదరాబాద్ చేస్తున్నారు కాబట్టి, ఎఫ్·ఎస్·ఐ· తగ్గించాలని, ఇండివిడ్యుయల్ ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించాలని మీ ద్వారా కోరుతున్నాను·

శ్రీ జె· చంద్రశేఖరరావు (కరీంనగర్):- భూములు మరియు స్థిరాస్థి రిజిస్ట్రేషన్ రంగంలో సరళీకృతమైన విధానాలను, హేతుబద్ధమైన పన్నుల విధానాన్ని తీసుకొని వస్తూ, ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును సమర్థిస్తూ, వారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియపరచుకొంటున్నాను· సభ్యులందరికీ తెలుసు రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో ఎంతో అవినీతి ఉందని· కాబట్టి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ నుండి 100 కోట్ల రూ·లు ఆదాయం వస్తున్నదీ అంటే, 100 కోట్ల రూ·ల అవినీతిని ఆ డిపార్టుమెంట్ నుండి తొలగిస్తున్నట్లు· ఆ రకంగా లూప్‌హోల్స్‌ను ప్లగ్ చేసి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం కోసం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ఈ బిల్లును తీసుకొని వచ్చినందుకు సంపూర్ణమైన మద్దతునిస్తున్నాను· ఏ ప్రభుత్వం అయినా రాష్ట్రానికి నష్టం జరగకుండా చూడడం కోసం రావలసిన ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చును· అది ప్రభుత్వ బాధ్యత కూడ· ఆ బాధ్యతను నెరవేరుస్తూ ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు పలుకుతూ సెలవు తీసుకొంటున్నాను·

4.10 సా. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— అధ్యక్షా, వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ — ఇది పబ్లిక్‌కు వర్క్స్ డిపార్టుమెంటు కాకుండా ప్రైవేటు వాల్యుయేషను అయితే బాగుంటుందని అన్నారు. నాకు అభ్యంతరం లేదు. అందరూ ఒప్పుకుంటే పెడతాను. ఈ రోజున ఆర్.సి.సి. చదరపు గజం ఒక్కింటికి పి.డబ్ల్యు.డి. అయితే రూ. 220 వుంది. ప్రైవేటు అయితే రూ.250 నుంచి రూ. 280 వరకూ వుంది. ఇది ప్రభుత్వానికి ఆదాయమే. మీరందరూ ఒప్పుకుంటే ఈ తక్కువగా వున్న రూ. 60తో యింట్రడ్యూస్ చేస్తాను. ఇటీజ్ లెఫ్ట్ టు యూ అర్. నాకు అబ్జక్షన్ లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— ఇది యింకా ప్రమాదం సార్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— అదే మాదిరిగా క్లాజు 2లో(సి) గురించి క్లారిఫై చేశారు. 'ఇన్ ఎనీ అదర్ కేస్' అనే దానిలో ప్రతి ఒక్కరూ వందరూపాయల స్టాంపు తీసుకుని దాని మీద అగ్రిమెంటు చేసుకుంటున్నారు. దానిని టైటెన్ చేశాం. ఈ రోజు 5 పర్సంట్ పెట్టాం. ఎవరికీ అభ్యంతరం లేదనుకుంటాను. అందరూ ఒప్పుకుంటారని నా అభిప్రాయం. అదే విధంగా ఫ్లాట్సు విషయంలో వెంకటరెడ్డిగారు చెప్పారు—ఈరోజు అపార్టుమెంట్సు వున్నాయి. ల్యాండు పైన అపార్టుమెంట్సు పేరుతో ఫ్లాట్సు రిజిస్టర్ చేసుకుంటున్నారు. మామూలు ల్యాండు ఉంది. దాని మీద మల్టీస్టోరీడ్ బిల్డింగ్సు కడుతున్నారు. ల్యాండు ఎంత ఉందో ఆ ల్యాండు పైన 20 — 30 ఎపార్టుమెంట్సు కట్టినపుడు ఆ ల్యాండు వాల్యూ మీద లూప్‌హోల్సు తీసుకుని, ల్యాండు వాల్యూ మీద రిజిస్ట్రేషను. కట్టి, ఫ్లాట్సు మీద కట్టడం లేదు. పేరుకి మాత్రం 8,7,6 పెట్టుకున్నాం కాని అది రావడం లేదు. అందుకని 8 నుంచి 5కి,7 నుంచి 5కి తగ్గించి, అన్నీ యూనీఫాం చేసి 5 పర్సంట్ పెట్టుకున్నాం. దీని వల్ల చాలా మంది రిజిస్ట్రేషను చేసుకునే అవకాశం వుంది. దాని వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఎవరైతే రిజిస్ట్రేషను చేసుకుంటారో వాళ్ళకి పెరమనెంటు డాక్యుమెంటు, లీగల్ ఎన్‌టిటీ వస్తుంది.

ఇంతవరకూ రిజిస్ట్రేషను డిపార్టుమెంటుపై కాన్‌సెంట్రేషను చేయలేదు. బాల్‌రెడ్డిగారు చెప్పింది వాస్తవమే. ఈ ఆఫీసులు ఎక్కడో మారుమూల ప్రాంతాలలో ఉండటం వల్ల కరప్షను జరుగుతోందో, ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితి వచ్చింది. దీనిని లైమ్‌లైట్ లోకి తీసుకువస్తున్నాం. ఇంతకు ముందు చెప్పాను. హైదరాబాదులో రిజిస్ట్రేషను ఆఫీసులు చాలా ఉన్నాయి. అవసరమైతే మారుమూల ప్రాంతాలలో వాటిని 5 6 ప్లేసులోకి తీసుకువచ్చి, పబ్లిక్‌కి కనపడే విధంగా చేస్తే సగం అవినీతి పోయే అవకాశం వుంది. ఆ విధంగా చేస్తామని మనవి చేస్తున్నాను. అవినీతి ఎక్కడ జరుగుతోందో మనం గుర్తించాలి. వాల్యుయేషన్ ఆఫ్ డాక్యుమెంట్ గురించి బాల్‌రెడ్డిగారు చెప్పారు. హైదరాబాదులోగాని, విశాఖపట్నంలో గానీ, విజయవాడలోగాని ప్రతి రెండు సంవత్సరాలకు అది రెట్టింపు అయిపోతోంది. ఈ వాల్యుయేషను ఎవరు చేస్తున్నారు అంటే రిజిస్ట్రేషను లోకల్ ఆఫీసర్సు అసలు ఎంత వాల్యుయేషను చేస్తున్నారో తెలియకుండా, అండర్ వాల్యుయేషను

వేసుకుని, ఒక డాక్యుమెంటు టేబిల్ మీద పెట్టుకుని ఎవరైనా వచ్చి అడిగితే అక్కడ వెయ్యి రూపాయలుంటే నువ్వు 300 చెబుతున్నావు అని చెప్పి, యిద్దరూ కోల్యూడ్ అయ్యి 700 రూపాయలు కట్టాలంటే ఎక్కువ అవుతుంది కాబట్టి 50 – 50 పర్సెంటు గాని, 60 – 40 పర్సెంటు గాని పంచుకుంటున్నారు. అందుకని చరిత్రలో ప్రథమంగా ఈ సంస్కరణ చేపట్టాము. వాల్యుయేషను అంతా కూడా రూరల్ ఏరియాస్‌లో అయితే ఎమ్మార్వో, ఎం.డి.ఓ. ఆర్.డి.ఓ.లు చెయిర్‌మెన్‌లుగా పెట్టి వీరిని అక్కడ ఫైనలైజు చేయించాము. మునిసిపల్ ఏరియాలైతే జాయింటు కలెక్టరు, డి.డి.ఓ., మునిసిపల్ కమీషనరు, డెప్యూటీ రిజిస్ట్రార్‌లుంటారు. అక్కడ సబ్ రిజిస్ట్రారును పెట్టాం. వీళ్ళు వాల్యూ చేస్తారు. అయితే నేను చెప్పేది, ఈ వాల్యుయేషను అనేది డెఫినెట్‌గా అండర్ వాల్యూగానే వుంటుంది. ఈ వాల్యూ ఒక సంవత్సరంలో రెట్టింపు అవుతుంది. ఆ విధంగా మనం వాల్యూ చేస్తే యింకా పెరిగిపోతుంది. అయినప్పటికీ వచ్చే డబ్బులు లీగల్‌గా గవర్నమెంటుకి రావాలనే చిత్తశుద్ధితో వాల్యుయేషను పూర్తయ్యేక బుక్సు ప్రింటు చేస్తాము. ఇవి అమ్మకానికి పెడుతున్నాం. ఎం.ఎల్.ఎ.లకు పంపిస్తాం. మీ దగ్గర పెట్టుకోవచ్చు, ఎం.ఆర్.ఓ. ఆఫీసులో నోటీసు బోర్డులో పెడతాం. లాయర్లు కూడా కొనుక్కోవచ్చు. వాల్యుయేషను మీద ఎవరూ ఒక్క పైసా కూడా పెట్టనక్కరలేదు. ఈ వాల్యుయేషను స్టాంపు డ్యూటీ తీసుకువెడితే కంపల్సరీగా ఆయన చేస్తాడు. వెండర్సు గురించి వెంకటరెడ్డిగారు చెప్పారు. మేము వెండర్సును తీసివేయడం లేదు. ఇంకా ఎక్కువ వెండర్సు వస్తారు. డాక్యుమెంటేషను రాస్తారు. మనకు అర్థం కాని భాషలో వుంటున్నాయని, దాని వల్ల కాంప్లికేషన్సు వస్తున్నాయని కొందరంటున్నారు. ఈ ఫార్మాట్సుని అన్నింటిని స్టాండర్డు చేశాం. ఈ స్టాండర్డు ఫార్మాట్స్‌ని స్టాంప్సు తెచ్చుకుని రాసుకుని తీసుకువెడితే కూడ రిజిస్ట్రేషను చేస్తారు. ఈ మార్పులు తీసుకురావడం జరిగింది. 83 కోట్ల రూపాయలు పెరుగుతాయని మేము బడ్జెటులో పెట్టాం. అయితే యివన్నీ కలిసి వస్తే ఫ్లాట్ ఓనర్సు రిజిస్ట్రేషను చేసుకుని, కరప్షను పోయి మంచి సర్వీసు చేస్తే, ప్రజలు ఎగగొట్టకుండా రిజిస్ట్రేషను చేసుకుంటే యింకా ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం వుంది. వెంకటరెడ్డిగారు చెప్పినట్లు ప్రజలకు లాభం. ప్రభుత్వానికి లాభం. ఈ లాభాలు ప్రజల శ్రేయస్సు కోసమే ఖర్చు పెడుతున్నామని తెలియజేసుకుంటున్నాను. ఇంతవరకూ కాన్‌సెంట్రేషను చేయనిది చేశామని చెబుతున్నాను.

తదుపరి వెంకటరెడ్డిగారు జి.పి.ఎ. గురించి చెప్పారు. జి.పి.ఎ.ను తిరిగి యివ్వడం కష్టం అవుతుంది. అగ్రిమెంటు అయితే యిమీడియెట్‌గా సేల్ వుంటుంది. కాని జి.పి.ఎ.ను యిన్ని రోజులు పెట్టుకున్నాక యివన్నీ ట్రాన్స్‌ఫర్ చేసుకుంటున్నారు కాబట్టి అది వీలు కాదు. దానిని కన్సిడర్ చేయలేము.

బిల్డర్సు, ఎపార్టుమెంట్సు పద్ధతి బొంబాయిలో వుంది. బాగా ఫంక్షను అవుతోంది. అందరూ హేపీగా వున్నారు. మనకి కూడా ఉపయోగకరంగా వుంటుంది.

అదే విధంగా రాఘవరెడ్డిగారు, వంకా సత్యనారాయణగారు మాట్లాడుతూ – రెండు లక్షలలోపు వారికి తగ్గించాలని అన్నారు. రెండు లక్షల లోపు మనం పెంచలేదు. ఎపార్టుమెంట్సు వరకే దీనిని చేశాం. మిగిలినది లేదు. ఎపార్టుమెంట్సులో బయట కన్నా

అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన వాటికి సమాధానం చెప్పాను. ఇదంతా మోర్ ట్రాన్స్‌పరెంట్. ఇంకా సజెషన్సు యిస్తే, టాక్సులు పెంచకుండా, రిజిస్ట్రేషను ఛార్జీలు పెంచకుండా ఎక్కడయితే లూప్‌హోల్సు వున్నాయో అక్కడ ట్రైటన్ చేయడానికి సిద్ధంగా వున్నాం. ఈ డిపార్టుమెంటును యింకా స్ట్రీమ్‌లైన్ చేసి, ప్రభుత్వానికి అదాయం యివ్వడానికి ప్రయత్నిస్తున్నాం. మీరింకా సజెషన్సు యిస్తే సంతోషం. చాలామంది సభ్యులు ఆనందంగా మాకు అప్రీసియేషను చెప్పారు. వారందరికీ ధన్యవాదాలు చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. శశిధరరెడ్డి:- మీరు వాల్యుయేషను ఏదయితే ఫిక్సు చేస్తున్నారో ఆర్టికల్ 47 కింద, ల్యాండు వాల్యూ సెపరేట్‌గా కన్సిడరేషనులోకి తీసుకోరని నాకు అర్థమయ్యింది. దయచేసి దానిని క్లారిఫై చేయండి. టోటల్ వాల్యూ ఆఫ్ ది అపార్టుమెంట్, దీనిని సెపరేట్‌గా ల్యాండు వాల్యుయేషను వేరుగా దాని కాంపోనెంటుగా ప్రపోర్షనేట్ షేర్‌గా తీసుకోరని నాకు అర్థం అవుతోంది.

4.20 సా. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీరు ఏదయితే ఈ అపార్ట్‌మెంట్స్ గురించి అడిగారో ఇది 47 (ఎ) క్రింద "Multistoried houses or part of such a structure to which the provisions of Andhra Pradesh Apartments". ఇంతకుముందు ఈ క్లాజ్‌ను మిస్‌యూజ్ చేసుకొని ఒక 20, 30 మంది ఆ అపార్ట్‌మెంట్‌లో వుంటే వారంత కూడా యూనిఫాంగా రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. దీనికి ఇప్పుడు ఒక అర్బికపరిమితిని విధించి అప్పుడు 8, 7, 6 శాతం ఉన్న దానిని రేషనలైజ్ చేసి 5 శాతానికి తెచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోమని చెప్పడం జరుగుతున్నది.

శ్రీ ఎం. శశిధర రెడ్డి:- అధ్యక్షా, ల్యాండ్ విలువతో కలిపి ఆర్టికల్ (6) లో 5 శాతం అని పెట్టడం జరిగింది. ఈ ఎగ్రిమెంట్ క్యాన్సిల్ అయ్యే పక్షంలో డబ్బు కోల్పోవలసిందేనా? కొంత జెన్యుయన్ రీజన్ ఉండి క్యాన్సిల్ అయినా డబ్బురాకపోతే ఎగ్రిమెంట్ రాసుకున్నవారికి నష్టం జరుగుతుంది. దీనికి సమాధానం చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మేము కూడా చాలావరకు ఆలోచించాము. ఎగ్రిమెంట్ ఎగ్రిమెంటే. ఎగ్రిమెంట్ క్యాన్సిల్ అయితే ఆటోమ్యాటిక్‌గా ఇచ్చిన డబ్బులు పోతాయి. దీనివలన వాళ్ళు ఎగ్రిమెంట్ ఫోర్‌ఫీట్ కావలసి వస్తుంది.

Sri M. Sashidhar Reddy:- Sir, this may bring some hardship to several people.. ఈ జి.పి.ఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ)ని కంటిన్యూ చేయలేము; అని అంటున్నారు. కంటిన్యూ చేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది వస్తుంది. దానికి టైమ్ లిమిట్‌పెట్టి ఎంకరేజ్ చేస్తే బాగుంటుంది. It will go a long way.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీ సూచనను తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఈ యాక్టును సవరించడం వలన ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. దీనితోపాటు ప్రభుత్వం వారు స్టాంప్‌ఫీజ్ లోకల్ బాడీస్‌కు ఇవ్వవలసిన అవసరం ఉంది. యాక్ట్‌లో ఆ ప్రొవిజన్ కూడా ఉంది. ఈ పెరిగిన దామాషాలో స్థానిక సంస్థలకు, కార్పొరేషన్లకు, మునిసిపాలిటీలకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ కోర్టుఫీజు స్టాంపులు ఎక్కడా దొరకడం లేదు. సీనియర్ వెండర్స్‌గా వున్నవారు కూడా ఓపెన్‌గా 5 రూపాయలది పది రూపాయలకు, 10 రూపాయలది 15 రూపాయలకు అమ్ముకుంటున్నారు. దీనిని అరికట్టాల్సిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజు 8 శాతం వస్తుంది. అందులో 5 శాతం లోకల్ బాడీస్‌కు పోతుంది. పెరిగిన ఆదాయం ప్రకారం వారికి వెళ్ళవలసిన వాటా వారికి చేరుతుంది. దీనిని సింప్లిఫై చేయడంకోసం, ఇంకా ఎక్కువమంది వెండర్స్‌కు లైసెన్సులు ఇస్తున్నాము. పే ఆర్డర్ ద్వారాగానీ, డబ్బు రూపంగా గానీ, డి.డి. ఇచ్చినా కూడా వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కలుగుతుంది. రాష్ట్రంలో స్టాంపులు లేవు అనే మాట రాకుండా తగినవిధంగా అన్నిచర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- అధ్యక్షా, వివిధ ప్రభుత్వ సంస్థల ద్వారానూ, హౌసింగ్ బోర్డు, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్, హుడా ద్వారానూ ఇదివరకు ఎప్పుడో ఇండ్లు కట్టించి అవి ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్‌లో డబ్బు కట్టుకునేవిధంగా ఎలాట్‌మెంట్ చేశారు. తీసుకున్నవారు డబ్బులు పూర్తిగా కట్టినా ఇంకా రిజిస్ట్రేషన్ కాలేదు. ఇటువంటి కేసులు రాష్ట్రం మొత్తంమీద చాలా పెండింగ్‌లో వున్నాయి. ఇదివరకు శాసనసభలో కూడా చాలాసార్లు చర్చకు వచ్చింది. ఇటువంటి కేసులలో, ఈ కొత్తగా సవరించిన రేట్లు ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తారా? లేకపోతే వారంతా కలిసి ఒక పిటీషన్ ఇచ్చారు. దానిని పరిశీలన చేస్తారా? ఎప్పుడయితే వారికి ఎలాట్ చేశారో ఆ రేటు ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తారా? సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మొత్తం ఎంత ఉంది. కమిట్‌మెంట్ డిమాండ్ ఎంత అనేది ఎగ్జామిన్ చేయవలసి ఉంది.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- అధ్యక్షా, వారంతా సంవత్సరాల తరబడి రిజిస్ట్రేషన్‌కు ఎదురు చూస్తున్న వాళ్ళు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో వుంది. వాళ్ళంతా కూడా పేదవాళ్ళు. మిడిల్‌క్లాసు వాళ్ళు. వాళ్ళు కోర్టుకు వెళ్ళారు. వారికి ఎగ్జంప్షన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఇది ప్రభుత్వం వద్ద చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది కాబట్టి స్పష్టమయిన సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- దీనికి టైమ్ లిమిట్ పెట్టుకొని ఓల్డ్ మార్కెట్ రేటు ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకుందాము.

Chairman:- Now the Question is:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1995, be taken into consideration."

(Pause)

Motion was adopted and the Bill was considered.

(Clause-2)

Sri B. Venkateshwar Rao:- Sir, I beg to move:

"That in Clause-2 in the proposed Article-6, under Para (B) (i) in the second column, add the following at the beginning of para:

"Four rupees per hundred in case properties whose value is upto Rs. 3.50 lakhs"

"That in Clause-2 in the proposed Article 47-A under Para (d) (i) in the second column the words:

"Rs. 4 per hundred rupees of the value", for "Rupees twelve thousand."

Chairman:- Amendments moved.

The Question is:

"that In Clause 2 in the proposed Article 6, under para (B) (i) in the second column, add the following at the beginning of para:-

"Four rupees per hundred in case properties whose value is upto Rs. 3.50 lakhs".

"that in Clause 2 in the proposed Article 47-A under para (d) (i) in the second column substitute the words:-

"Rs. 4 per hundred rupees of the value", for "Rupees twelve thousand".

(Pause)

Motion was negatived and the amendments were lost.

Chairman:- The Question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

Chairman:- Now the Question is:

"That Clause Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri N. Chandra Babu Naidu:- Sir, I beg to move:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1995, be passed".

Chairman:- Motion moved.

The question is:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1995 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Chairman:- Now the House is adjourned to meet again at 8-30 a.m., on Monday the 3rd April 1995.

(The House then adjourned at 4-28 p.m. to meet again at 8-30 a.m., on Monday the 3rd April 1995).